0276 2228 3923 5982 7888 9031
0315 2405 4043 6088 7914 9207
0338 2413 4132 6239 8019 9316
0474 2568 4197 6291 8031 9325
0705 2577 4231 6513 8262 9641
0816 2641 4285 6671 8371 9776
0980 2663 4449 6676 8400 9797
1006 2775 4489 6964 8436 9812
1195 2834 4566 7176 8446 9818
1341 3278 4657 7230 8507
1386 3288 4761 7231 8516

SWARNALAXMI SERIES Dr No:27
1st Prize Rs.100000/- 685828
2nd Prize Rs.7000/- 74766
3rd Prize Rs.3500/-
17313 28258 39254 41264 41778
52638 63533 74468 85298 96213
4th Prize Rs.200/-
1768 2009 2243 3305 3359
3972 4913 5585 8717 9426
5th Prize Rs.100/-
0522 2832 3622 4355 6261
7612 7850 9192 9354 9691
6th Prize Rs.50/-
0068 1266 2917 4446 6496 8999
0138 1318 3075 4803 6607 9031
0157 1401 3183 4903 6735 9090
0305 1427 3195 4963 6750 9148
0323 1747 3270 4992 6841 9162
0403 1758 3340 5162 6904 9164
0542 1761 3513 5179 7046 9177
0644 2012 3540 5243 7242 9342
0672 2196 3680 5484 7425 9381
0795 2242 3752 5853 7738 9419
0799 2253 3754 5936 7977 9497
0827 2414 3911 6098 8404 9705
0930 2436 3949 6111 8474 9766
0943 2491 4071 6138 8549 9824
1064 2518 4096 6270 8834 9907
1101 2559 4164 6274 8849
1221 2911 4421 6457 8985

LION SERIES Dr No:27
1st Prize Rs.100000/- 795832
2nd Prize Rs.7000/- 95239
3rd Prize Rs.3500/-
16154 16595 27489 38182 49376
49828 51692 62355 73499 84242
4th Prize Rs.200/-
0093 0352 3887 4152 5788
5988 6486 7577 8679 9894
5th Prize Rs.100/-
0578 1597 2911 3432 4595
5664 6337 6812 7696 9839
6th Prize Rs.50/-
0138 1959 3601 5191 6864 8405
0784 1995 3703 5374 6958 8466
0893 2037 3838 5445 7014 8468
0941 2145 3894 5534 7168 8667
1047 2170 4020 5693 7200 8757
1061 2404 4047 5840 7205 8882
1109 2421 4113 5885 7334 8949
1110 2437 4132 5930 7418 8968
1290 2708 4254 6360 7450 8997
1484 2914 4269 6381 7600 9081
1522 3113 4491 6481 7647 9398
1530 3141 4529 6586 7674 9466
1572 3237 4579 6609 8001 9496
1605 3266 4582 6649 8006 9627
1814 3306 4774 6787 8017 9903
1896 3458 4944 6813 8018
1909 3575 5000 6835 8147

# యువతకు ఉద్యోగ కల్పనే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి సవిత

## - యువత డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలి



యువ కెరటాలు కార్యక్రమంలో మంత్రి సవిత

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ భద్రత కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ పనిచేస్తున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దీనిలో భాగంగా ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేపడుతూన.. మరో వైపు భారీ ఎత్తున పెట్టుబడులు తీసుకొచ్చి పెద్ద పెద్ద పరిశ్రమలను ఏర్పాటు చేసి ప్రైవేటు రంగంలో యువతకు ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. మచిలీపట్నంలో శుక్రవారం కొల్లు ఫౌండేషన్ నిర్వహించిన యువ కెరటాలు కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ప్రపంచంలో ఎక్కడా లేనంత యువత మన దేశంలో ఉందని, ఆ యువశక్తిని సక్రమంగా వినియోగించుకుంటే ప్రపంచంలో మేటి దేశంగా ఆవిర్భవించడం ఖాయమన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకొస్తు న్నారని, ప్రతిష్ఠాత్మక బీపీసీ ఎల్, టీసీఎస్ వంటి దిగ్గజ కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు. యువతలో స్కిల్ డవలప్ చేసి...ఆయా పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్యం కలిగేలా శిక్షణ ఇస్తూ, ఉదోగ్యాల కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఇంటిలోనూ ఒకరిని పారిశ్రామిక వేత్తగా రూపొందించే ప్రణాళికలు సైతం రూపొందించామన్నారు. ఎస్ఎంఈలు, కార్పొరేషన్ల ద్వారా యూనిట్లు ఏర్పాటు చేసి యువత తమ కాళ్ల మీద తాము నిలబడేలా చంద్రబాబు ప్రభుత్వం పెద్ద ఎత్తున స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు శనివారం నుంచి మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామన్నారు. 201419 మధ్య కాలంలో అప్పటి తమ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన అమలు చేసినా, తరవాత వచ్చిన జగన్ నిలిపేశారని మంత్రి సవిత మండిపడ్డారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన సాగిస్తున్నామన్నారు. కొల్లు ఫౌండేషన్ సేవలు భేష్వివేకానందుడి స్ఫూర్తితో కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను మంత్రి సవిత కొనియాడారు. యువ కెరటాల పేరుతో 12 ఏళ్లుగా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. యువతను గ్లోబల్ లీడర్స్, గ్లోబర్ సిటిజన్స్ గా తీర్చిదిద్దుతున్న కొల్లు ఫౌండేషన్ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. కొల్లు ఫౌండేషన్...సీఎం చంద్రబాబు ఆశయాన్ని నిలబెట్టేలా పనిచేస్తోం దన్నారు. యువ కెరటాలు కార్యక్రమంలో పాల్గొ నడం ఆనందం కలిగిస్తోం దన్నారు.

# విశాఖ సెంట్రల్ జైల్లో సెల్ఫోన్ రాకెట్

## ముమ్మర తనిఖీలతో బయటపడుతున్న గంజాయి, సెల్ ఫోన్లు

**విశాఖపట్నం, జనవరి 3, ప్రభాతవార్త:** విశాఖ సెంట్రల్ జైల్ లో గంజాయి, సెల్ఫోన్ రాకెట్ కొనసాగుతూనే ఉంది. విశాఖ జైల్లో గంజాయి స్మగ్లింగ్తో పాటు పెద్ద ఎత్తున సెల్ఫోన్లను చాలా కాలంగా జైలు సిబ్బంది ఖైదీలకు అంద జేస్తూ వస్తున్నారు. ఇది ఒక పెద్ద రాకెట్ గానే చెప్పుకోవచ్చు. కొద్దిరోజుల కిందట 37 మంది జైలు సిబ్బందిని ఇక్కడి నుంచి అధికారులు బదిలీ చేయడంతో పెద్ద ఎత్తున నిరసనలకు దిగిన సంగతి తెలిసిందే. బదిలీ అయిన సిబ్బంది స్థానంలో 28 మంది వివిధ ప్రాంతాల నుంచి బదిలీలపై విశాఖ సెంట్రల్ జైలుకు వచ్చారు. ఈ బదిలీల ఘటన జరగక ముందు సెంట్రల్ జైల్లో ఉన్నతాధికారులు తనిఖీలు జరుపుతున్న సమయంలో అప్పుడున్న కొంతమంది సిబ్బంది సెల్ ఫోన్లు, గంజాయి అధికారుల కంటపడకుండా జాగ్రత్త పడేవారు. కొత్తగా వచ్చిన సిబ్బందితో ప్రస్తుత జైలు సూపరింటెండెంట్ తనిఖీలు చేసిన సంగతి తెలిసిందే. సిబ్బంది ఖైదీలకు అందించిన సెల్ ఫోన్లు గంజాయిని వెలికి తీస్తున్నారు.

# స్కేటింగ్ క్రీడాకారిణి జెస్సీరాజ్ను అభినందించిన మంత్రి

**మంగళగిరి,జనవరి 3,ప్రభాతవార్త :** రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ 2025అవార్డు అందుకున్న గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన స్కేటింగ్ క్రీడాకారిణి మాత్రపు జెస్సీ రాజ్ కుటుంబంతో కలసి విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లిలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. స్కేటింగ్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బాల పురస్కార్ అవార్డు అందుకున్న జెస్సీ రాజ్ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. భవిష్యత్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# సంఘ సంస్కర్త, రచయిత్రి సావిత్రిబాయి పూలేకు చంద్రబాబు, నారా లోకేష్ నివాళి

**విజయవాడ, జనవరి3, ప్రభాతవార్త ప్రతినిధి:** సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, రచయిత్రి సావిత్రిబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందిస్తూ.. స్త్రీ విద్యపై ప్రప్రథమంగా గళమెత్తిన ఉద్యమకారిణి, ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘననివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రిబాయి స్ఫూర్తి మనకు ఆదర్శమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆనాటి కట్టుబాట్లను కాదని 1848లోనే సావిత్రిబాయి పూలే పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించడం అనేది అసామాన్య విషయం. ఆనాటి ఆమె చొరవ తెలుగుదేశం పార్టీ మహిళా సాధికారత సిద్ధాంతానికి ఆలంబనగా మారి మహిళా రిజర్వేషన్లకు దారి తీసిన విషయం తెలిసిందే. కులమత భేదాలకు అతీతంగా సమాజం కోసం తపించిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మరొక్క మారు ఘననివాళి అర్పిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, రచయిత్రి అయిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఘనంగా నివాళులు అర్పించారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన వ్యక్తి సావిత్రిబాయి అని అన్నారు. మనకున్నది ఒకే ఒక శత్రువు, ఆ శత్రువే అజ్ఞానం. విద్యావంతులమై ఆ శత్రువుని తుదముట్టించడమే మన లక్ష్యం అని నినదించారని తెలిపారు. మహిళల జీవితాల్లో విప్లవాత్మకమైన చైతన్యం తీసుకువచ్చిన ధీశాలి సావిత్రిబాయి అని కొనియాడారు. తాను అనుకున్న లక్ష్య సాధన కోసం చివరి శ్వాస వరకు శ్రమించారని తెలిపారు. సామాజిక పోరాట యోధురాలు సావిత్రిబాయి స్ఫూర్తిని కొనసాగించడమే మనం అర్పించే ఘన నివాళి అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘన నివాళులు సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్త్రీ విద్యపై మొట్టమొదటిసారి గళమెత్తిన ఉద్యమకారిణి అని, మహిళల విద్య కోసం ఎంతోగానో శ్రమించిన దేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని జనసేనాని పేర్కొన్నారు. తన జీవితాన్ని మహిళలకు విద్య అందించడం కోసం, మహిళా సాధికారత కోసం అంకితం చేసిన ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు అని కొనియాడారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రిబాయి స్ఫూర్తి అందరికీ ఆదర్శం అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే దంపతులు ఎంతో కృషి చేశారని పవన్ గుర్తు చేశారు.

# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలుగురు అరెస్టు

## ప్రాణాలకు తెగించి ముఠాను పట్టుకున్న పోలీసులు

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ప్రభాతవార్త** జగ్గంపేట సర్కిల్ పరిధిలోని మా పోలీసు సిబ్బంది ప్రాణాలకు తెగించి గంజాయి ముఠాను పట్టుకున్నారని కాకినాడ ఎస్పి విక్రాంత్ పాటిల్ తెలిపారు. జగ్గంపేట సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్ గేట్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా రాజమహేంద్రవరం వైపుకు వెళుతున్న కారును అనుమానంతో ఆపేందుకు ప్రయత్నించా రన్నారు. ఐతే కారు ఆపకుండా కానిస్టేబుల్ ఢీ కొని వెళ్లడంతో అతనికి గాయాలయ్యా యన్నారు. అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడన్నారు. ప్రాణాలకు తెగించి ఆ కారును బూరుగుపూడి వద్ద పట్టుకోవడం జరిగిందన్నారు. కారులో ఉన్న 68.6 కేజీల గంజాయిని, నాలుగు సెల్ ఫోన్లను స్వాదినం చేసుకోవడం జరిగిందన్నారు.

ఉత్తరప్రదేశ్ కు చెందిన తరుణ్ కుమార్, జాహిద్, ముస్తాకిమ్,మొహమ్మద్ జకీర్ ఖా అనే నలుగురిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. గాయాలు పాలైన కానిస్టేబుల్ లోవరాజు మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నడన్నారు.

24 గంటలు తిరగ కుండా పట్టుకోవడములో ఎంతో ధైర్య సాహసము చేసిన జగ్గంపేట సిఐ వై అర్ కె శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్ ఐ సతీష్, వారి సిబ్బంది, క్రైమ్ హెచ్సి జె. నాగరాజు,కానిస్టేబుల్

అర్. లోవరాజు, కానిస్టేబుల్ టి. ఎస్ దుర్గా ప్రసాద్, అర్. జయరాం, హోం గార్డ్స్ ప్రసాద్,గిరి లను ఆయన అభినందించారు.ఈ సమావేశంలో పెద్దాపురం డిఎస్పీ శ్రీహరి రాజు తదితరులు ఉన్నారు.

# గన్నవరంలో భారీస్థాయిలో హైందవ శంఖారావం

## 7లక్షలమంది రాక అంచనా

**గన్నవరం, జనవరి 3 , ప్రభాతవార్త :** హిందువుల్లో ఐక్యతను పెంపొందించటంతోపాటు, హిందూ ఆలయాల స్వయం ప్రతిపత్తి సాధించేందుకు హైందవశంఖారావ బహిరంగసభకు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 5వతేదీ కృష్ణాజిల్లా గన్నవరం విమానాశ్రయానికి సమీపంలోని కేసరపల్లి గ్రామపరిధిలో హైందవమహాసభ నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లు దాదాపు పూర్తికావచ్చాయి. 65ఎకరాల విస్తీర్ణంలో బహిరంగసభ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసభకు రెండు తెలుగురాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి హిందువులు పెద్దసంఖ్యలో తరలి వస్తారని అంచనా వేస్తున్నారు. ఈసభకు 15వేల మోటారుసైకిళ్ళు, 10వేల కార్లు, 5వేల బస్సులు, 12 రైళ్ళలో సుమారు 7లక్షల మందికి పైగా హిందువులు తరలి వస్తారని ఒక అంచనా. విశ్వ హిందూపరిషత్ చరిత్రలో ఇది మరువురాని ఘట్టంగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం ఉదయం బహిరంగసభా వేదిక వద్ద విశ్వహిందూపరిషత్ నాయకులు బహిరంగసభ విశేషాలను మీడియాకు వివరించారు. విశ్వహిందూపరిషత్ నాయకులు రవికుమార్ మాట్లాడుతూ హైందవ శంఖారావం అనేది ఒక ప్రాంతానికి పరిమితమైంది కాదన్నారు. ఇది భారతదేశం మొత్తానికి సంబంధించిన అంశంగా పేర్కొన్నారు. హిందూ దేవాలయాలు జీర్ణమై శిధిలావస్థలో ఉంటే ఒక్క రూపాయి కూడా ఇచ్చేందుకు ప్రభుత్వాలు ముందుకు రావటంలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ముస్లింలు, క్రైస్తవుల యాత్రలకు ప్రజలు కట్టిన పన్నుల నుండి నిధులు ఇస్తున్నారని, ఆలయాల్లోని అర్చకులకు మాత్రం దేవాలయాల హుండీలలో వచ్చిన డబ్బులు ఇస్తున్నారని తెలిపారు. మన దేశంలో దేవాలయాల భూములు 60శాతంకు పైగా అన్యాక్రాంతం అయిపోయాయన్నారు.

# మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం :

## విప్ యార్లగడ్డ వెంకట్రావ్

**విజయవాడ, జనవరి 3 , ప్రభాతవార్త :** గత ప్రభుత్వం మాదిరిగా తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ స్పష్టం చేసారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ప్రాధాన్యతా క్రమంలో సూపర్సిక్స్ పథకాలను అమలు చేస్తున్నా, కళ్ళుండి చూడలేని దుస్థితిలో వైసిపి నాయకులు ఉన్నారని ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టిడిపి కేంద్రకార్యాలయంలో శుక్రవారం ప్రజావినతుల కార్యాక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల నుండి వినతులు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం వచ్చిన ఆరునెలల కాలంలో సూపర్సిక్స్లో ప్రకటించిన పించన్ పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, రైతుల ధాన్యానికి 48గంటల్లో నగదు జమ వంటి పథకాలను అమలు చేసామని, మిగిలినవి ప్రాధాన్యతా క్రమంలో అమలు చేసేందుకు కార్యాచరణ చేపట్టినట్లు చెప్పారు. గతంలో వైసిపి అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో నవరత్నాల్లో ఒక్క పథకం కూడా ప్రారంభించలేదని కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని ఉదాహారణలతో వెల్లడించారు. వైసిపి నాయకులు ఎదోకటి మాట్లాడి రోత పత్రికలో రాయించుకుంటూ మంచి చేస్తున్న ప్రభుత్వం పై అక్కసును వెళ్ళగక్కుతున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ ఐదేళ్ళ పాలనలో అభివృద్ధి పరంగా వెనకపడిపోగా,



పారిశ్రామికరంగం కుదేలయ్యిందని గుర్తు చేసారు. ఆర్థికంగా దివాళా తీసిన రాష్ట్రాన్ని గాడిన పెడుతూనే అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ రాష్ట్రాన్ని అగ్ర స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారన్నారు.

# తిరుమల సమాచారం

## తీర్థాల వద్ద మరింత మెరుగైన సౌకర్యాలు

### - టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగిరుల్లో పలుప్రాంతాల్లో వెలసిన పుణ్యతీర్థాల వద్ద భక్తులకు సౌకర్యంగా మెరుగైన ఏర్పాట్లుచేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలో తీర్థాలు, ఉప ఆలయాల నిర్వహణ ,మౌళిక సదుపాయాల అభివృద్ధిపై శుక్రవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరితో కలసి సమీక్షించారు.తిరుమలలో పవిత్రమైన అకాశగంగ, పాపవినాశనమ్, చక్రతీర్థాలలో పార్కింగ్, లైటింగ్, పచ్చదనం, క్యూలైన్లు, సూచిక బోర్డులు, ఉప ఆలయాలలో ప్రసాద దిట్టం, పలు నిర్మాణ పనులు, అభివృద్ధిపై చర్చించారు. టిటిడి సిఇ సత్యనారాయణ,కల్యాణకట్ట డిప్యూటీ ఇఒ వెంకటయ్య,విజిలెన్స్ అధికారులు పలు అంశాలు ఇఒ దృష్టికి తీసుకువచ్చారు.

## సామాన్యభక్తులకు సులభంగా వైకుంఠద్వార దర్శనం

### - పుష్పాలంకరణల కోసం మైసూరు నిపుణులు



**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పది రోజుల వైకుంఠద్వార దర్శనాలు సామాన్యభక్తులకు మరింత సులభ తరంగా కల్పించడమే ధ్యేయంగా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి ఆదేశించారు.జనవరి 10వ తేదీ వైకుంఠ ఏకాదశి, 11న ద్వాదశి పర్వదినాలతోబాటు మరో ఎనిమిదిరోజులు వైకుంఠద్వార దర్శనాలు సామాన్యభక్తులకు అసౌకర్యం లేకుండా చూడాలని తెలిపారు. వైకుంఠద్వార దర్శనాలు ఏర్పాట్లు, సౌకర్యాలపై శుక్రవారం సాయంత్రం అన్నమయ్యభవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి, సివిఎస్ఓ శ్రీధర్, సిఇ సత్యనారాయణ, ఐటి జిఎం శేషారెడ్డి,టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారిరవి, పిఆర్ఒ నీలిమతో కలసి ఇఒ శ్యామలరావు సమీక్షించారు. ఇప్పటికే ఆన్లైన్లో జారీచేసిన దర్శన టిక్కెట్లుగాక ఆఫ్లైన్లో తిరుపతిలో ఎస్ఎస్డి టైమ్స్లాట్ టోకెన్లు జారీ, పదిరోజులు వైకుంఠ ద్వార దర్శనాలు, భక్తులవాహనాలకోసం పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్కు ఇబ్బంది లేకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలన్నారు. వైకుంఠ ఏకాదశి ముఖ్యాంశాలతో డాక్యుమెంట్ రూపొందించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఇఒకు అదనపు ఇఒ చౌదరి వివరించారు. మైసూరు దసరా ఉత్సవాల్లో విద్యుత్ దీపాలంకరణలు అందించే మైసూర్ నిపుణులు ఈ సంవత్సరం వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో విద్యుత్ అలంకరణలు చేయనున్నారు. ప్రత్యేకమైన పౌరాణిక పాత్రలతో కూడిన పూల అలంకరణలు ఏర్పాటు చేయనున్నారు.

## నూతన సంవత్సరంలో అందరికీ శుభాలు కలగాలి

### - తిరుమలలో ప్రముఖులు



**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ నూతన సంవత్సరంలో శుభాలు కలగాలని వేడుకున్నట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హేమలేఖ, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కిరణ్మయి, తెలంగాణా రాష్ట్ర మహిళ కమిషన్ ఛైర్పర్సన్ శారద ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం కుటుంబసభ్యులు, అనుచరులతో కలసి వేర్వేరుగా తిరుమలకు వచ్చారు. ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,నూతన సంవత్సరం క్యాలండర్,డైరీలు అందజేశారు.

## ఆఫ్లైన్లో వైకుంఠద్వార టోకెన్లు - పటిష్టంగా జారీచేయాలి

### - భక్తులకు సులభంగా క్యూలైన్ల నిర్వహణ



**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సామాన్యభక్తులకు తిరుపతిలో జారీచేయనున్న ఆఫ్లైన్ టైమ్స్లాట్ టోకెన్లు పటిష్టంగా అమలుచేయాలని టిటిడి జెఇఒ గౌతమి అధికారులను ఆదేశించారు. టోకెన్లు జారీచేసే 9చోట్ల 90కౌంటర్ల వద్ద క్యూలైన్ల నిర్వహణ, 10,11,12మూడురోజులకు సంబంధించి 9వతేదీ ఉదయం టోకెన్లు జారీని ప్రశాంతంగా, సమర్థవంతంగా చేపట్టాలన్నారు. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవికాంప్లెక్స్,తిరుమలలో మరికొన్ని చోట్ల ఈ ఉచిత టోకెన్లు భక్తులు సాఫీగా అందుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, విఎస్ఒ సదాలక్ష్మి, అకౌంట్ అదికారి వెంటకరమణ, ముఖ్యవైద్యాధికారి డాక్టర్ నర్మద,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

# అధునాతన సాంకేతికతపై అవగాహన కోసం ఎపి మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్

## - స్కూళ్ల వద్దకే వెళ్లి అవగాహన కల్పించేలా వాహనాలకు రూపకల్పన - నమూనా వాహనాన్ని పరిశీలించిన మంత్రి నారా లోకేష్



**మంగళగిరి,జనవరి 3,ప్రభాతవార్త :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,రోబోటిక్స్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ప్రఖ్యాత సాఫ్ట్వేర్ సంస్థ ఇన్ఫోసిస్ సహకారంతో ఏపి మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ను ప్రభుత్వం మంగళగిరిలో ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తెచ్చింది.రాష్ట్రంలోని విద్యార్థులకు భవిష్యత్ సాంకేతికలను వివరించే లక్ష్యంతో ప్రారంభించనున్న ఈ నమూనా వాహానాన్ని రాష్ట్ర విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో పరిశీలించారు.పైలట్ ప్రాజెక్టుగా ఈ వావాహనం మంగళగిరిలోని స్కూళ్ళకువెళ్ళి పిల్లల్లో అవగాహన కల్పిస్తుంది.ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని స్కూళ్ళకు ఇలాంటి వాహనాలను పంపిస్తారు.పరివర్తనాత్మక నైపుణ్య అవకాశాలను విద్యార్థుల వద్దకే తీసుకెళ్ళేందుకు ఇన్ఫోసిస్ భాగస్వామ్యం కావడం అభినందనీయమని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

డిజిటల్ ఇండియా విజన్,ఈఎస్జి విజన్ 2030కి (ఎన్విరాన్మెంటల్, సోషల్ అండ్ గవర్నెన్స్) లక్ష్యాలకు అనుగుణంగా మారుమూల ప్రాంతాలకు ఉచిత డిజిటల్,స్టెమ్ లెర్నింగ్ అవకాశాలను అందించడం మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ లక్ష్యం. ఏపి స్కిల్ డెవలప్మెంట్ - ఇన్ఫోసిస్ సంయుక్త సహాకారంతో ఏపి మేకర్ల్యాబ్ ఆన్వీల్స్ కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభిస్తారు.ఎలక్ట్రానిక్స్,రోబోటిక్స్,మైక్రో కంట్రోలర్,ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలపై ల్యాబ్ ఆన్ వీల్స్ ద్వారా విద్యార్థులకు బెసిక్ స్కిల్ అందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం.ఏపి మేకర్ ల్యాబ్లో 90నిమిషాల వ్యవధిలో ఇంటరాక్టివ్ లెర్నింగ్ సెషన్ ఉంటుంది.తర్వాత విద్యార్థుల ఆసక్తిని బట్టి ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డు ఫ్లాట్ఫారమ్ ద్వారా ఉచితంగా వివిధ కోర్సులు నేర్చుకోవడానికి అవకాశం కల్పించి,వరల్డ్ క్లాస్టెక్నాలజీ సర్టిఫికేషన్ అందజేస్తారు.మొబైల్ ల్యాబ్లో ల్యాప్టాప్లు,ట్యాబ్లు వర్క్స్టేషన్లు,ప్రయోగాలకోసం కిట్లతో సహా అత్యాధునిక మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయి.ఇందుకోసంఇన్ఫోసిస్ సంస్థ రూ.5కోట్లతో ల్యాబ్ తోకూడిన బస్సు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతిఏడాది రూ.40లక్షల నిర్వహణ వ్యయాన్ని భరించడమే కాక విద్యార్థులకు కోర్సు కంటెంట్తో పాటు ట్రైనర్ సపోర్టు అందిస్తుంది.ఇందుకోసం ఇన్ఫోసిస్ సంస్థ ఒక్కొ విద్యార్థికి సగటున రూ.1500లుఖర్చు చేస్తుంది.ఈ కార్యక్రమం కింద ప్రతి మూడునెలలకు 4,800మంది విద్యార్థులను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.ప్రతిరోజు 20మంది విద్యార్థులతో కూడిన 4బ్యాచ్లకు అవగాహన కల్పించాలన్నది ప్రధాన లక్ష్యమని ఇన్ఫోసిస్ ప్రతినిధులు తెలిపారు.కార్యక్రమంలో ఏపిస్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి జి.గణేష్కుమార్,నరస

**స్కూటర్స్ ఇండియా లిమిటెడ్**
(ఒక భారత ప్రభుత్వ సంస్థ)
యొక్క రెసిడ్యుయల్ షేర్ హోల్డర్ల యొక్క గమనిక నిమిత్తం ఎగ్జిట్ ఆఫర్
కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్ : L25111UP1972GOI003599
నమోదిత కార్యాలయం : 3/481, 1వ అంతస్తు, వికల్పఖండ్
గోమ్తీ నగర్, లక్నో, ఉత్తర ప్రదేశ్, ఇండియా-226010; టెలిఫోన్ నం: 0522-3119593
వెబ్సైట్ : www.scootersindialimited.com, ఇ-మెయిల్ ID : csscootersindia@gmail.com

ఈ ఎగ్జిట్ ఆఫర్ బహిరంగ ప్రకటన ("ఎగ్జిట్ ఆఫర్ PA") జారీ చేయబడుతూ తెలియచేయునది ఏమనగా, స్కూటర్స్ ఇండియా లిమిటెడ్ ("కంపెనీ") BSE లిమిటెడ్ ("BSE") నుండి తనంటతానుగా డీలిస్టింగ్కు సంబంధించిన 2024, ఆగస్టు 17న మొదట్లో జారీచేసిన ప్రకటనకు కొనసాగింపుగా డీలిస్టింగ్ ఆఫర్ అనంతరం కూడా ఈక్విటీ షేర్లు కలిగి వుండి కొనసాగించే మరియు SEBI చే ("ఎగ్జిట్ విండో") చే జూన్ 20,2024 నుండి జూన్ 19, 2026కు లేదా అటువంటి మొదట్లోని తేదీ అనుమతి పొందిన, ఈక్విటీ షేర్ (ఎగ్జిట్ ధర) ఒక్కంటికి రూ.31.78/- యొక్క ఎగ్జిట్ధర వద్ద ఎక్వైరర్కు, వారి ఈక్విటీ షేర్లు ఇచ్చే కోర్కెగల మిగిలివున్న పబ్లిక్ షేర్ హోల్డర్లు ("రెసిడ్యుయల్ షేర్ హోల్డర్లు")కు ఇవ్వబడుతున్న ఎగ్జిట్ ఆఫర్ గురించి తెలియచేయుడానికి ఇందుమూలముగా ప్రకటించడమైనది. ఎగ్జిట్ దరఖాస్తు ఫారం ("ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్")తో సహా ది ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్, ఆగస్టు 17, 2024న రెసిడ్యుయల్ షేర్ హోల్డర్లకు పంపబడింది. మరియు రెసిడ్యుయల్ షేర్ హోల్డర్లకు నవంబర్ 16, 2024న రిమైండర్ నోటీస్ పంపబడింది. జనవరి 04, 2025న రెండవ రిమైండర్ నోటీస్ పంపబడుతోంది. ఎక్వైరర్ నుండి ఎగ్జిట్ దరఖాస్తు ఫారం స్వీకరించిన దానిలో సంబంధిత కేలండర్ నెల యొక్క ముగింపు నుండి పది పని రోజులలోపుగా ("నెలవారీ చెల్లింపు సైకిల్") నెలవారీ ప్రాతిపదికపై చెల్లింపు చేయవలసి వుంటుంది.
కంపెనీ యొక్క వెబ్సైట్ www.scootersindialimited.com వద్ద, రిజిస్ట్రార్ యొక్క వెబ్సైట్ www.skylinerta.com వద్ద మరియు ఆఫర్కు మేనేజర్ యొక్క వెబ్సైట్ www.corporateprofessionals.com కు లేదా క్రింద ఇవ్వబడిన లింక్ స్కాన్ వలన దయచేసి ఎగ్జిట్ దరఖాస్తు ఫారం ("ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్")తో సహా ది ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్, అందుబాటులో పొందవలసినదిగా ఇందుమూలముగా ప్రకటించడమైనది లేదా క్రింది లింక్ స్కాన్ చేయండి.

(ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్ చదవడానికి ఈ QR కోడ్ను దయచేసి స్కాన్ చేయండి)
(ఎగ్జిట్ దరఖాస్తు ఫారం చదవడానికి ఈ QR కోడ్ను దయచేసి స్కాన్ చేయండి)
(షేర్ ట్రాన్స్ఫర్ ఫారం చదవడానికి ఈ QR కోడ్ను దయచేసి స్కాన్ చేయండి)

ప్రదేశం : లక్నో
తేదీ : జనవరి 04, 2025

ఎక్వైరర్ తరపున మరియు కొరకు
సం/- నవీన్ కౌల్
(అధీకృత సంతకందారులు)

వార్త

సజ్జనులు ఏది న్యాయమో చూస్తారు, అల్పులు ఏది లాభమో అని ఆలోచిస్తారు.

-సర్ జె రొనాల్డ్స్

# అంతా వ్యర్థమేనా?

నాలుగు దశాబ్దాల నాటి ఒక విషాద సంఘటన మళ్లీ గుర్తుకొస్తోంది. భారతదేశ చరిత్రలో అత్యంత దారుణమైన విషాద దుర్ఘటన ఏదైనా ఉందంటే అది భోపాల్ గ్యాస్ లీకేజీ ఉదంతమే. ఆ తర్వాత రసాయనిక కర్మాగారాల్లో ప్రమాదం జరగకుండా ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారు. అలాని అలాంటి ప్రమాదాలు మళ్లీ చూడలేదని కాదు. ఎన్నో ఏళ్ల తర్వాత ఆనాటి వ్యర్థాలను దహించడానికి శ్రీకారం చుట్టారన్న మాట. పారిశ్రామిక వ్యర్థాలను, అవశేషాలను దహనం చేసే ముందు ఏ రకమైన విష పదార్థాలు అందులో లేవని నిర్ధారణ చేసుకున్నాకనే వాటిని నేలలోపల భాగంలో దహనం చేస్తారు. 1984 డిసెంబరు రెండో తేదీ రాత్రి 5,480 మంది భోపాల్ వాసులకు కాళరాత్రిగా మారింది. యూనియన్ కార్బైడ్ పురుగు మందుల కర్మాగారం నుంచి వెలువడిన అత్యంత విషపూరితమైన 40టన్నుల విషపూరిత మిథైల్ ఐసోసైనేట్ గ్యాస్, ఇతర ప్రాణాంతక వాయువులను గాలిలోకి విడుదల చేసింది. కాగా ఆ విష వాయువులు పీల్చి విగత జీవులయ్యారు. వికలాంగులైన వారు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారూ ఉన్నారు. మిగిలిన అత్యంత విషపూరిత వ్యర్థాలు తొలగింపు ప్రక్రియ అంతిమ ఘట్టానికి చేరుకుంది. ఈ సందర్భంగా భోపాల్ గ్యాస్ లీకేజీ దుర్ఘటన ప్రపంచానికి గుర్తుకొచ్చింది. గత నాలుగు దశాబ్దాల జడత్వాన్ని విమర్శిస్తూ ప్రభుత్వ కాలయాపన విషయంలో మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రశ్నించింది. గత నెలలో రసాయన వ్యర్థాలకు బాధ్యత వహించాలని అధికారులను ఆదేశించింది. ప్రపంచంలోనే అత్యంత ఘోరమైన పారిశ్రామిక విపత్తులు సంభవించిన నలభై ఏళ్ల తర్వాత ఆ ప్రదేశం నుండి వందల టన్నుల విష వ్యర్థాలను తొలగించడం మంచి పరిణామం. కానీ కొత్తగా ప్రజల భయాందోళనల మధ్య గ్రీన్ కారిడార్ ద్వారా వాటిని తరలిస్తున్నారు. ఏదేమైనా స్థానికులు మాత్రం భారత ప్రభుత్వం గ్రీన్ వాషింగ్ చేస్తోందని ఆరోపించారు. భోపాల్‌లోని ఇంటర్నేషనల్ క్యాంపెయిన్ ఫర్ జస్టిస్ కోఆర్డినేటర్ రచనా ధింగ్రా ఈ చర్యను "తక్కువ హానికరమైన వ్యర్థాలలో కొద్ది భాగాన్ని తొలగించడానికి ప్రహసనం, గ్రీన్ వాషింగ్ పబ్లిసిటీ స్టంట్" అని అభివర్ణిస్తున్నారు. ఇప్పటికీ ఆనాటి దుర్ఘటనలు స్మరించుకోవడం దురదృష్టకరం. యూనియన్ కార్బైడ్, డౌ కెమికల్స్‌ను ఎందుకు బాధ్యులను చేయడం లేదని ప్రశ్నించారు. (గ్రీన్‌వాషింగ్ అనేది కంపెనీలు లేదా సంస్థలు తమ పర్యావరణ ప్రభావం గురించి తప్పుడు లేదా తప్పుదారి పట్టించే క్లెయిమ్‌లను చేసే మోసపూరిత పద్ధతి.) ఈసారి తొలగించిన 337 టన్నుల వ్యర్థాలు విపత్తు తర్వాత మిగిలిపోయిన 1 మిలియన్ టన్నుల కంటే ఎక్కువ ప్రమాదకర పదార్థాలలో 1శాతం కంటే తక్కువ ప్రాతినిధ్యం వహిస్తున్నాయని ఈ ప్రాంతం రసాయన కాలుష్యాన్ని నివారించడానికి ఈ ప్రక్షాళన ఏమీ చేయలేదని వారి వాదన. తొలగించిన వ్యర్థాలను పితంపూర్‌లోని 150 మైళ్ల దూరంలోని ఒక కర్మాగారంలో దహనం చేయడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ధింగ్రా తీవ్రంగా విమర్శించారు. ఇది గతంలో ఇటువంటి కార్యకలాపాలను సురక్షితంగా నిర్వహించడంలో విఫలమైందని వారి నమ్మకం. స్థానిక ప్రజలను అధిక స్థాయిలో విషానికి గురి చేసింది. సుమారు ఆరు నెలల సమయం పట్టే అవకాశం ఉన్న ఈ దహనం వల్ల 900 టన్నుల విష అవశేషాలు ఏర్పడి వాటిని భూగర్భ జలాల్లో పూడ్చిపెడతారు. ఈ చర్య పితంపూర్ ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలను రేకెత్తించింది. వారు మరింత విషపూరిత బహిర్గతం, వ్యర్థాల నుండి తమ భూగర్భ జలాలలోకి లీకేజీలకు భయపడుతున్నారు. వ్యర్థాలను దహనం చేయడం వల్ల ఇతర ప్రాంతాల్లో మరింత కలుషితమై జల, వాయువులు మరింత విష పూరితమోతాయని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. 2015లో ప్రయోగాత్మకంగా యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ నుంచి వచ్చిన కొద్దిపాటి వ్యర్థాలను ప్లాంట్‌లో ధ్వంసం చేశారు. వ్యర్థాలను శుభ్రపరచడానికి, సురక్షితంగా తొలగించడానికి అయ్యే ఖర్చుకు యూనియన్ కార్బైడ్, డౌకెమికల్స్ బాధ్యత వహించాలని ఉద్యమకారులు చాలా సంవత్సరాలుగా పోరాడుతున్నారు. ఈ ప్రక్రియకు వందల మిలియన్ డాలర్లకు పైగాఖర్చవుతుందని భావిస్తున్నారు. కానియుఎస్ కార్పొరేషన్ ఎల్లప్పుడూ బాధ్యతనునిరాకరించింది. భోపాల్‌లోని ఇంటర్నేషనల్ క్యాంపెయిన్ ఫర్ జస్టిస్ నుండి రచనాధింగ్రా, వ్యర్థాలను బదిలీ చేయడంవల్ల కొత్త ప్రదేశంలో 'స్లోమోషన్ భోపాల్‌ను సృష్టిస్తుంది'అని అన్నారు. ఇలాంటి సందర్భాల్లో తీసుకోదగిన అన్ని భద్రతలపై ఏర్పాట్లు చేసుకున్నా భోపాల్ వాసుల్లో భయాందోళనలు అలాగే ఉన్నాయి. అంబులెన్సులు, పోలీసు దళాలు, అగ్నిమాపక దళాలు వెంటరాగా 12కంటైనర్ ట్రక్కులు అత్యున్నత భద్రతా ప్రమాణాల మధ్య భోపాల్‌కు 250 కిలోమీటర్ల దూరంలోని 'ధర్' జిల్లా పీతంపూర్ పారిశ్రామిక వాడకు చేరుకున్నాయి. ఇదిలా ఉండగా అవన్నీ నిజంగా వ్యర్థాలేనని, వాటివలన తమకు ఎలాంటి ప్రమాదం లేదని నమ్మే పరిస్థితులు లేవన్నది పితంపూర్ ప్రజల భావన. ఈ వ్యర్థాల దహన కర్మాగారం కేంద్ర కాలుష్య నియంత్రణబోర్డు మార్గదర్శకత్వంలో జరుగుతోంది. కానీ ఎందుకో వాళ్లంతా భయపడుతున్నారు. ఈవ్యర్థాల దహన కార్యక్రమంపూర్తయినా అక్కడి ప్రజల్లో స్థైర్య ధైర్యాలనుకల్పించలేకపోతే ఈ సుదీర్ఘకాలం నాటి ప్రక్రియ అంతా వ్యర్థమేనని భావించాల్సి వస్తుంది. ఈ ప్రక్రియలో వ్యర్థాల దహన కార్యక్రమం 153 రోజులు పట్టే అవకాశం ఉంది. ఆలోగానైనా పితంపూర్ ప్రజలకు అవగాహనతో భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.



నేర్చుకున్న దాంట్లో ఒక గ్రాము ఆచరణలో పెట్టేందుకు పది గ్రాముల ఇంగిత జ్ఞానం అవసరం.

ఆల్బర్ట్‌కామూ



మేధావి అంటే మరెవరో కాదు. ప్రతి చిన్న పెద్ద విషయాన్ని స్పష్టంగా చూడగలవాడే మేధావి.

బైరన్

# విష సంస్కృతి విషమిస్తే విలయమే!

**క్లబ్‌లకు, పబ్‌లకు వెళ్లడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. ఇప్పటికైనా పాలక పెద్దలు ఆలోచించాలి. మన సంస్కృతి, సంప్రదాయం తెలిపే పురాణ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లాలి. ముఖ్యంగా నిరుపేద, మధ్యతరగతి గ్రామీణులకు అందాల్సిన అవసరం ఉంది. సమాజంలో విపరీత ధోరణులు చూపుతున్న ఈ విషసంస్కృతిని రూపుమాపేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం చేపట్టాలి. మమ్మీ డాడీ చదువులు ఉంటే ఉండనివ్వండి. కానీ వాటితోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే పాఠ్యాంశాలను ప్రాథమిక స్థాయి నుంచి పిల్లలు తెలుసుకునేలా విద్యావిధానాన్ని రూపొందించాలి.**

దామెర్ల సాయిబాబ

చదువుకోకముందు పెసలు అనేవారు, చదివిన తర్వాత పిసలు అన్నారంటా వెనుకటికి ఎవరో. చదువుసంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. ఏది మంచో ఏది చెడో గ్రహించే విచక్షణ ఈ చదువులతో పెంపొందాలి. సంస్కారం, సభ్యత అలవర్చుకోవాలి. అందుకు విద్యాబోధనే కాదు, ఆ పరిసరాలు కూడా దోహదపడాలి. అందుకే గతంలో రాజులు తమ కుమారులను విద్యాభ్యాసం కోసం ఆశ్రమాలకు పంపేవారు. ఇతర విద్యార్థులతోపాటు కలిసిమెలిసి చదువుకునేవారు. సాధ్యమైనంతవరకు తాము రాజబిడ్డలమని రాజరిక ప్రభావం వారి మీద పడకుండా జాగ్రత్తపడేవారు. ప్రస్తుతం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందాం. విద్యావిధానంలో సమగ్రమైన మార్పులు వచ్చాయి, వస్తున్నాయి. అత్యంత ప్రతిభావంతులైనయువతీయువకులు అహర్నిశలు శక్తివంచన లేకుండా కృషి చేసి దేశవిదేశాల్లో గుర్తింపు తెస్తున్నారు. కానీ మరికొందరుపాశ్చాత్య మోజులో పడి మన సంస్కృతి, సంప్రదాయాలకు మంగళం పాడుతున్నారు. పరిస్థితి గమనిస్తే రానురాను భారతీయ సంస్కృతి అదృశ్యమైపోతుందేమోననే కలవరం కలగక తప్పదు. మొన్న బుధవారం రోజు నూతన సంవత్సరం ఆరంభం పేరుతో వెర్రిగంతులు వేయడం, కొన్ని హోటళ్ల, క్లబ్బుల్లో నృత్యాల పేరుతో వేసిన వెకిలిచేష్టలు, వెర్రితలలు వేస్తున్న విషసంస్కృతికి పరాకాష్ఠ. యువతీ యువకులు కేరింతలు కొడితే నూతన సంవత్సరానికి స్వాగతం పేరుతో నానా హంగామా చేశారు. 'హ్యాపీ న్యూ యిర్' అంటూ నినాదాలు చేశారు. అసలు వారు ఎవరికి చెప్తున్నారో వారికే తెలియదు. ఈసారి పోలీసులు తీసుకున్న జాగ్రత్తలు, పటిష్టమైన పకడ్బందీ చర్యల కారణంగా ప్రమాదాలు కానీ, హింసాత్మక సంఘటనలు చోటుచేసుకోలేదనే చెప్పొచ్చు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా కూడా విస్తరిస్తున్నది. ముఖ్యంగా గ్రామాల్లో కూడా ఇది వ్యాపించడం ఆందోళన కలిగిస్తున్నది. కొన్ని హోటళ్లలో తెల్లవార్లూ పాశ్చాత్య సంగీత హోరు, అశ్లీల నృత్యాల జోరు కొనసాగుతూనే ఉన్నది. కొన్ని టీవీల్లో జుగుప్సాకరమైన నృత్యాల ప్రదర్శనలు జరిగాయి. తల్లిముందు కూతురు, తండ్రి ముందు కొడుకు ఇలా కుటుంబ సభ్యులంతా కలిసి కూర్చొని టీవీ చూడలేని విధంగా కొన్ని కార్యక్రమాలు సాగాయి. ఇటువంటి కార్యక్రమాలు యువతీయువకులకు కొంత ఆనందం కలిగించినప్పటికీ అవి ఆ క్షణానికే పరిమితమవుతాయి. పాశ్చాత్య సంస్కృతి ప్రభావం క్రమేణ నగరాలు, పట్టణాలు దాటి కుగ్రామాలకు సైతం విస్తరించిపోతున్నది. గ్రామీణ జీవన స్రవంతిలో విలీనమై భాసిల్లుతున్న మన సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే నాట్యం జానపదకళలు, పాశ్చాత్య నాగరికత వెల్లువ ఆధునిక ముసుగులో కనుమరుగైపోతున్నాయి. అనేక మతాలు, కులాలు, అంతరాల దొంతరాలపై నిర్మితమైన మన కళాసంస్కృతిని ఇక కాపాడుకోలేమోననిపిస్తున్నది. గతంలో జాతరలు, తిరునాళ్లు జరిగిన ఆయా ప్రాంతాలకు అద్దంపట్టే జానపదకళలు, పురాణాలకు చెందిన హరికథలు, బుర్రకథలు, ఒగ్గుకథలు, పగటివేషాలనుఎంతో ఆహ్లాదకరంగా ప్రదర్శించేవారు. ప్రతి కళారూపం మన సంస్కృతికి అద్దంపట్టడమేకాక ప్రజలకు ధర్మాధర్మావివేచనను, ఆలోచనలలో ఉజ్జీవనం పెంపొందించేందుకు ఉపయుక్తంగా ఉండేవి. మనం వేసే ప్రతి అడుగులోనూ మన సంస్కృతి, నాగరికతల విశిష్టత పరిమళాలు గుబాళిస్తున్నాయి.

## ఒక్క మాట

మన ప్రతిమాటలో సభ్యతా సంస్కారం తొణికిసలాడుతుండేవి. ఇప్పుడు వాటి స్థానంలో డిస్కో, రికార్డు డ్యాన్సులు ప్రత్యక్షమయ్యాయి. వేలాది ప్రజల ముందు అంగాంగ ప్రదర్శనలు చేస్తున్న ఈ విషసంస్కృతితో గ్రామాలు సైతం మత్తు సెక్స్ సీమలుగా మారిపోతున్నాయి. మద్యం, మత్తుమందులు మరింతగా పెంచుతున్నాయి. డ్రగ్స్ నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా మద్యాన్ని మాత్రంపెంచి పోషిస్తున్నది. ఏ సందర్భమైనా పండగలు, పబ్బాలకే కాదు చావులాంటి విషాద సందర్భాల్లో కూడా మద్యం వాడకాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. డిసెంబరు నెలలో తెలంగాణాలో మూడువేల ఆరు వందల పదిహేనుకోట్ల రూపాయల మద్యం అమ్మకాలు జరిగాయి. 30వ తేదీన ఒక్క రోజే నాలుగువందల రెండు కోట్లకుపైగా మద్యం తాగారు. ఇక దేశవ్యాప్తంగా చూస్తే ఎన్ని వేలకోట్ల రూపాయల విలువైన మద్యం సేవించారో చెప్పలేం. ఇక గుడుంబా, అక్రమ సారా గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ మన సంస్కృతిని దెబ్బతీసి పెడమార్గం పట్టించేందుకు తమవంతు కృషి చేస్తూనే ఉన్నాయి. మద్యంతో జరుగుతున్న అనర్థాలు అన్నీ ఇన్నీకావు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, తదితర నేరాల్లో నిందితుల్లో తొంభైశాతం మందిమద్యం మత్తులో ఉన్నవారేననే విషయం దర్యాప్తుల్లోబయటపడింది. ఇక ప్రమాదాల గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తెలుగు రాష్ట్రాల్లోనే పదిహేను వేల మందికిపైగా అసువులు బాస్తున్నారు. ఇన్ని అనర్థాలకు కారణమైన మద్యాన్ని పారద్రోలడానికి పాలకులు ఇష్టపడడం లేదు. మద్యం ఆదాయమే మహాప్రసాదంగా మారింది. ఆ ఆదాయాన్ని వదులుకునే పరిస్థితుల్లో పాలకులు లేరు. గతంలో ఒకసారి కరీంనగర్ జిల్లాలో ఆనాటి జిల్లా కలెక్టర్‌తోసహా పార్లమెంటు సభ్యుడు జువ్వాడి చొక్కారావు జిల్లా పరిషత్ ఛైర్మన్ కేతిరి సాయిరెడ్డి తోపాటు అధికార, అనధికారులు ఒక కార్యక్రమంలో పాల్గొని తిరిగి సాయంత్రం వస్తుండగా వ్యవసాయ కూలికివెళ్లి తిరిగి వస్తున్న మహిళలు ఎదురయ్యారు. వారి వద్ద ఆగి ప్రభుత్వం పనితీరు ఎలా ఉందని చొక్కారావు ప్రశ్నించారు. ఏదోముక్తసరిగా జవాబు చెప్తున్న మహిళల నుంచి ఒక ఇరవైఐదేళ్ల యువతి ముందుకు వచ్చి సారాను ఎందుకు బంద్ చేయరు అంటూ ప్రశ్నించింది. మీకు రెండు రూపాయలకు కిలో బియ్యం, విద్యుత్ సబ్సిడీ, జనతా చీరలు లాంటి వాటితోపాటు రోడ్లు, మంచినీరు తదితర సౌకర్యాలు ఏర్పాటుచేయాలంటే నిధులు కావాలి కదా! నిధులు ఎక్కడి నుంచివస్తాయి అంటూ చొక్కారావు ఆ యువతిని ఎదురు ప్రశ్నవేశారు. వెంటనే ఆ యువతి తీవ్రంగా స్పందిస్తూ గ్రామగ్రామంలో వ్యభిచార గృహాలకు లైసెన్సులు ఇచ్చి నిర్వహించే ఏర్పాటు చేయండి అప్పుడు ఇంకా డబ్బు వస్తుంది. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేయొచ్చు అంటూ ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఒక్కసారిగా కలెక్టర్‌తోసహా అందరూ నిశ్రేష్టులయ్యారు. మాట్లాడడానికి మాటలు లేకుండాపోయాయి. ఈ విషయాన్ని ఆ తర్వాత ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు లేఖ రాయడమే కాక చొక్కారావు స్వయంగా కలిసి వివరించారు. ఏదిఏమైనా ఈ విషసంస్కృతి పెరగడానికి మద్యం కూడా ఒక కారణం. గతంలో ఇది మగవారికే పరిమితమై ఉండేది. కానీ అది క్రమేణ యువతులు కూడా అందులో భాగస్వాములు కావడం ఆందోళన కలిగించే అంశం. క్లబ్‌లకు, పబ్‌లకు వెళ్లడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. ఇప్పటికైనా పాలక పెద్దలు ఆలోచించాలి. మన సంస్కృతి, సంప్రదాయం తెలిపే పురాణ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లాలి. ముఖ్యంగా నిరుపేద, మధ్యతరగతి గ్రామీణులకు అందాల్సిన అవసరం ఉంది. సమాజంలో విపరీత ధోరణులు చూపుతున్న ఈ విషసంస్కృతిని రూపుమాపేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం చేపట్టాలి. మమ్మీ, డాడీ చదువులు ఉంటే ఉండనివ్వండి. కానీ వాటితోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే పాఠ్యాంశాలను ప్రాథమిక స్థాయి నుంచి పిల్లలు తెలుసుకునేలా విద్యావిధానం రూపొందించాలి. జీవిత సారాన్ని వడబోసి రాసిన సుమతి, వేమన శతకాలను దూరం చెయొద్దు. అలాగే క్లబ్బులు, పబ్‌లు, సైబర్ కేఫ్‌ల్లో నీలిచిత్రాలు, అంగాంగా ప్రదర్శనలపై ఉక్కుపాదం మోపాలి. శుభాకాంక్షలన్నీ శుభప్రదంగా ఉండాలి. ఈ విషయంలో ప్రభుత్వంతో పాటు ప్రజలు స్వచ్ఛంద సంస్థలు, మేధావులు కల్పించుకోవాలి. ప్రజల భాగస్వామ్యమే మన సంస్కృతి పరిరక్షణకు ఏకైక మార్గం. •

# తైవాన్‌కు అమెరికా ఆయుధ సహాయం

కనుమ ఎల్లారెడ్డి

చైనా మళ్లీ తైవాన్ మాదేనంటూ దూకుడు పెంచింది. అది మా అంతర్భాగం అని చైనా వాదిస్తోంది. గతంలో భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం కూడా మావే అని భారత్‌తో కూడా కయ్యానికి కాలు దువ్వింది. భారత్ దీటుగా సమాధానం ఇచ్చే సరికి వెనుకంజ వేసింది. కాని తైవాన్ విషయం వేరు. తైవాన్ మాది ప్రజాస్వామ్య దేశమని, మా పౌరులు చైనాలో కలసిపోమని, తైవాన్‌ను కాపాడుకుంటామని చెబుతున్నారు. ప్రజల అండ తైవాన్‌కు పుష్కలంగా ఉంది. దీనికి తోడు అగ్రరాజ్యం సహాయం, సహకారం తైవాన్‌కు ఉంది. అమెరికా బలం తైవాన్‌కు ఉండటంతో చైనా జాప్యం చేస్తోంది. కేవలం మాటల ధోరణితో తైవాన్‌ను దెబ్బ తీయాలనీ చూస్తోంది. ఒకవేళ చైనా, తైవాన్‌ను ఆక్రమించాలి అనిఅనుకుంటే పెద్ద మూల్యమే చెల్లించాల్సివస్తుంది. చైనాకు మద్దతుగా ఉత్తర కొరియా రావొచ్చు. రష్యా వస్తుంది కాని ఇటీవల ఐరోపా దేశాలకు రష్యా సరఫరా చేసే గ్యాస్ ఉక్రెన్ మార్గం గుండాపోతుండడంతో ఉక్రెయిన్ గ్యాస్ మార్గాన్ని ధ్వంసం చేసింది. దీనితో భారీ నష్టం రష్యాకు సంభవించింది ఇప్పుడు దాని పునర్ నిర్మాణం పనులలో, యుద్ధ ఆలోచనలతో రష్యా ఉంది. ఇది ఆర్థికంగా రష్యాకు తీరని నష్టం. రష్యా ఊహించని పరిణామం ఇది. ఈ దిశలోచైనాకు రష్యా అండగా నిలబడుతుందా అనేది ప్రశ్నగా ఉంది. మాత్రం తైవాన్‌ను మా భూభాగంలో కలుపుతాం అని బీరాలు పలుకుతూ ఉంది. దీనికి తైవాన్ అధ్యక్షుడు లాయి చింగ్ స్పందిస్తూ పునరేకీకరణ చైనా అనుకున్నట్లు అంత సాధ్యం కాదు అని చెప్పడం గమనార్హం. తైవాన్ అంత



ధీమాగా చెప్పడం చుస్తే అమెరికా మద్దతు ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా ఇప్పటికే రక్షణ ఆయుధాలు తైవాన్‌కు సహాయం చేసింది. తైవాన్ అమెరికాల మధ్య లోపాయికారి ఒప్పందం జరిగినట్లు అనుమానాలు పొడచూపుతున్నాయి. అందుకే చైనా మా అంతర్గత వ్యవహారాలలో అమెరికా జోక్యం చేసుకోకుంటే మంచింది అని అమెరికాను హెచ్చరించింది. ఇవి చైనా తాటాకు చప్పుడులని అమెరికాకుతెలుసు. చైనా, తైవాన్ చుట్టూ సైనిక, వైమానిక విన్యాసాలు చేపట్టిన దరిమిలా వాషింగ్టన్, బీజింగ్‌ల మధ్య దూరం పెరిగింది. తైవాన్‌ను కాపాడి ప్రజాస్వామ్యన్ని నిలబెడతాం అనే దృక్పథంతో అమెరికా ఉంది. ఇదే అమెరికా, చైనాల మధ్యఉద్రిక్తతలు పెంచుతా వుంది. చైనా, తైవాన్ మధ్య ఆరోగ్యకర చర్చలు జరగాలని తైవాన్ వాదిస్తోంది. కాని చైనా స్పందించలేదు. తైవాన్‌కు ఆర్థిక నష్టం కలిగించాలనే తలంపుతో తైవాన్‌కు వచ్చే పర్యాటకులను, విద్యార్థులను చైనా నిషేధించిందని ఇది సబబు కాదని తైవాన్ వాదన. పునరేకీకరణ మా లక్ష్యం అని చైనా చెబుతున్నా, తైవాన్ బెదరడంలేదు. అమెరికా పూర్తి భరోసా తైవాన్‌కు ఇచ్చినట్లు తెలుస్తోంది. చైనా వైమానిక విన్యాసాలతో మమ్ములను భయ కంపితులను చేయాలని చూసినా మా తైవాన్ ప్రజలు తమ మాతృదేశాన్ని చైనా పరం కానివ్వమని, అది మాకెంతో ధైర్యాన్ని ఇస్తుందని లాయిచింగ్ వ్యాఖ్యానించాడు. ఏది ఏమైనా చైనా చేసే బెదరింపులు, విన్యాసాలు మాలో ఇంకా దేశభక్తిని కలిగిస్తాయని చెప్పడం చూస్తే తైవాన్ అక్రమణ చైనాకు అంత సులభం కాదని స్పష్టమవుతోంది. చైనా, తైవాన్‌నుఆక్రమిస్తే అమెరికా తప్పకుండా తైవాన్ పక్షం నిలుస్తుంది. మొత్తానికి చైనా, తైవాన్ తో స్నేహ పూర్వక సంబంధాలను మెరుగు పరచుకుని యుద్ధ భయాన్ని ఆపుతుందని ఆశిద్దాం. •

## ప్రజావాక్కు



### అన్నింటికీ కక్షసాధింపు అన్వయించడం సరికాదు!

గత వైకాపా ప్రభుత్వం సోలార్ విద్యుత్ కొనుగోలు కోసం సెకి సంస్థతో చేసుకున్న ఒప్పందంలో అవినీతి చోటు చేసుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి గారు కక్షసాధింపు నా నైజం కాదంటున్నారు. ఇది కచ్చితంగా పలాయన వాదం అనిచెప్పాలి. ఇదే ఒప్పందం పై తెలుగు దేశం పార్టీ ప్రతి పక్షంలో ఉండగా అవినీతి చోటు చేసుకుందనికోర్టులో కేసువేశారు? అవినీతి చోటు చేసుకుందని ఆధారాలతోసహా అమెరికా న్యాయ స్థానంలో కూడా కేసునమోదైంది! ముఖ్యమంత్రిగారు ప్రజలే నాహైకమాండ్ అంటారు, ఇంకా చెప్పాలం టే ముఖ్యమంత్రి గారు ప్రజలకుజవాబుదారీ, ఆయన ఇష్టాలు, నైజాలతో పని లేదు. ఏతావాతా ముఖ్యమంత్రి వాదనలో పసలేదు!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

### కోటి ఆశలతో నిరుద్యోగులు

2024లో దాదాపు 52వేల మంది నిరుద్యోగులు ప్రభుత్వ కొలువుల నియామకపత్రాలు అందుకున్నారు. వివిధ రకాల ఉద్యోగ నియామక ప్రక్రియలో రాష్ట్రముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన సభల్లో టీచర్, పోలీసు, గురుకుల, గ్రూప్ 4 తదితర రంగాల్లో నిరుద్యోగులు ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్నారు. ఇక కోటిఆశలతో కొత్తసంవత్సరంలోకి నిరుద్యోగులు అడుగుపెట్టారు. త్రుటిలో ఉద్యోగాలు కోల్పోయిన అభ్యర్థులుకొత్తగా ఉద్యోగవేటలోఉన్న అభ్యర్థులు జాబ్ క్యాలండర్‌పై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇచ్చిన తేదీల ప్రకారం కొత్తనోటిఫికేషన్స్ జారీచేసి ఉద్యోగాలు కల్పించాలి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

### ఈ 'సారీ' జీవితకాలం లేటు

మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఆ రాష్ట్ర ప్రజల్ని క్షమాపణ కోరారు. అల్లర్లను అదుపుచేయడంలో తన వైఫల్యాన్ని క్షమించి, మర్చిపోండి అని కోరారు. ఇది ఎప్పుడో చెయ్యాల్సిన పని. 2023 మేలో మొదలైన అల్లర్లు పెరిగి పెరిగిచాలానష్టాన్ని కలుగజేశాయి. రెండు వందలకు పైనే మానవ ప్రాణాలుపోవడం, అరవై వేల మంది ఇళ్లు వదిలి శిబిరాల్లో తలదాచుకోవడం జరిగింది. పైగా ఇదంతా కేవలం శాంతిభద్రతల సమస్యగా భావించి అదుపు చెయ్యడానికి బలగాల్ని దింపాడు గానీ, అంతకు మించిన జాతుల సమస్యగా గుర్తించిసయోధ్య ప్రయత్నాలు చెయ్యలేదు.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### రక్తదానంపై అవగాహన అవసరం

సకాలంలోరక్తం అందక చనిపోతున్నవారు ఎందరో వున్నారు.. అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసరమవుతుంది. దేశంలో ప్రతి రెండు సెకండ్లకు ఒకరికి రక్తం అవసరమవుతుంది. రోడ్డు ప్రమాద బాధితులు, కాలిన గాయాలు, రక్తహీనత, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి, రక్త క్యాన్సర్లు వివిధరకాల శస్త్రచికిత్స, వైద్య ప్రసూతి అత్యవసర పరిస్థితులకు చికిత్స చేయడానికి రక్తంఅవసరం. అయినప్పటికీ, రక్తం అందుబాటులో లేకపోవడం వల్ల లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు నేడు దేశంలో నెలకొన్నాయి. సరైన అవగాహన లేనందున రక్తదానం చేసేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. రక్తదాతలు ముందుకు రావాలి.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

### కండువాల కప్పుడు సంస్కృతి ఆపండి!

రాష్ట్రంలోఅధికారంలో ఉన్నకూటమి పక్షాలు కార్యకర్తల అభిప్రాయం, మనోభావాలను పరిగణనలోకి తీసుకోకుండా కళంకితులు, అవినీతి, అక్రమాలకు పాల్పడిన వైకాపా నేతలను యథేచ్ఛగా కండువాలు కప్పి ఆయాపార్టీల్లో చేర్చుకుంటున్నారు. వీరిలో చాలా మంది వైకాపా అధికారంలో ఉండగా తెలుగు దేశం పార్టీ కార్యకర్తలను వేధింపులకు గురిచేశారు. ఇప్పుడు వారికే కండువాలుకప్పి పదవులు కట్టబెడుతున్నారు. ఈ పరిణామాలు కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇదే విషయం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ గారి దృష్టికి మంత్రులు తీసుకుని వెళితే సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకు రమ్మన్నారు. అసలు అలా చేర్చుకునే అవసరం ఉందా? ఉంటే ముందుగా కార్యకర్తలను ఒప్పించడం సబబుగా ఉంటుంది కదా?

-జి. కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఇద్దరూ ఇద్దరే

ఉక్కు మనిషి, ఉక్కు మహిళగా పేరు తెచ్చుకున్న వల్లభాయ్ పటేల్ ఇందిరాగాంధీలు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారు. ఎన్నోసార్లు జైలుకి వెళ్లి శిక్ష అనుభవించారు. లాఠీ దెబ్బలు తిన్నారు. ఆతరువాత ప్రధానిగా ఒకరుఉపప్రధానిగా మరొకరు పనిచేశారు. దేశానికి ఎనలేని సేవలు అందించారు. చివరికి దేశం కోసంతమ ప్రాణాలను సమర్పించుకున్నారు. వీరి ఆశయాలను సాధించడంకోసం ప్రతిఒక్కరు పాటుపడాలి. రాజకీయ కారణాలతో ఒకరిని ఎక్కువగాను, మరొకరినితక్కువగాను చూడకూడదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భారత రత్నం... మన్మోహన్ సింగ్!



మన్నారం నాగరాజు

డాక్టర్ మన్మోహన్ సింగ్ భారత దేశ చరిత్రలో అత్యంత గౌరవనీయమైన రాజకీయ నాయకులలో ఒకరు. ఆయన ఒక ప్రతిభావంతమైన ఆర్థికవేత్త, జ్ఞాని. భారతదేశానికి రెండు సార్లు ప్రధానమంత్రిగా పనిచేసిననేత. భారత ఆర్థిక రంగంలో చేసిన సంస్కరణలు, నాయకత్వం అతని సమర్ధతకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపులభించింది. డాక్టర్ మన్మోహన్ సింగ్ జీవితం సాధారణ, ప్రతిభ, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం. ఆయన భారతదేశ ఆర్థిక రంగంలో గణనీయమైన మార్పులను తీసుకువచ్చారు. రాజకీయాల్లో ఉన్నప్పటికీ, ఆయన ప్రాధాన్యం సాధారణ జీవితానికి, నిజాయితీ ఉండడం చాలా గొప్పవిషయం. డాక్టర్ మన్మోహన్‌సింగ్ 1932 సెప్టెంబర్26న అప్పటి బ్రిటిష్ ఇండియా (ప్రస్తుతం పాకిస్తాన్‌లోని) గాహ్ గ్రామంలో జన్మించారు. ఆయన కుటుంబం సాధారణ మధ్యతరగతి రైతు కుటుంబం. విద్య ప్రతిఅభిరుచి చిన్నతనంలోనే కనిపించేది. కుటుంబం భారత విభజన సమయంలో భారతదేశానికి వచ్చి పంజాబ్‌లో స్థిరపడింది. మన్మోహన్ సింగ్ విద్యలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. 1952లో పంజాబ్ విశ్వవిద్యాలయం నుండి ఎకనామిక్స్‌లో పట్టభద్రుడయ్యారు. ఆ తర్వాత కెంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం (సెయింట్‌జాన్స్ కాలేజ్) నుండి డిగ్రీని, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం (నఫీల్డ్ కాలేజ్) నుండి డాక్టరేట్ పొందారు. దేశంలో నయా ఉదారవాద(నియోలిబరల్ పాలసీలు) ఆర్థిక విధానాలను తీసుకొచ్చి భారత ఆర్థిక వ్యవస్థను సంక్షోభం నుంచి సమస్యల నుంచి బయటకి తీసుకొచ్చిన ప్రఖ్యాత ఆర్థికవేత్త. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతినిజంగా ఈ దేశానికి తీరనిలోటు. మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ జీవితం నిజాయితీకి, నిబద్ధతకు నిలువుటద్దం. ఎందరో ఆర్థిక వేత్తలు, రాజకీయ నాయకులకు ఆదర్శం. దేశం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు దేశ ఆర్థికపరిస్థితిని గాడిలో పెట్టేందుకు తన మేధస్సును ధారపోసి దేశ ఆర్థిక అభ్యున్నతికిదారులు వేసిన మహోన్నత దార్శనికుడు మన్మోహన్ సింగ్. ఆర్థిక వేత్తగా, రాజకీయ నాయకుడిగా ఆయన ఎంత ఎదిగినా, ఎలా ఒదిగి ఉండాలో యావత్ భారతానికి నేర్పిన మహనీయుడు. నేడు ఇండియా ఇంతస్థాయిలో ఆర్థిక పరిపుష్టంగా ఉందంటే దానికి ఆయనే కారణం. దేశ రాజకీయాల్లో అజాత శత్రువుగా తనకంటూ ఒక స్థాయిని నిలుపుకున్న నాయకుడు మన్మోహన్ సింగ్. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం మన్మోహన్ కృషి చాలా ముఖ్యమైంది. ప్రధానిగా ఉన్న ఆ సమయంలో తెలంగాణ ఏర్పాటుకి ఎంతగానో సహకరించారు. అటువంటి నేత మరణం తర్వాత తెలంగాణ అసెంబ్లీలో సంతాప తీర్మానాన్ని పెట్టి ఆయన గొప్పదనాన్ని చర్చించుకోవడం నేటితరానికి శాసనసభ్యులు, నాయకులకు అవశ్యం. ఆయన చేసిన గ్లోబలైజేషన్, ఆర్థిక సంస్కరణలు భవిష్యత్ తరాలకు తెలిసేలా అధికారికంగా చర్చ చేయడం స్వాగతించాల్సిన అంశం. ఆర్థిక మార్గదర్శిగా, భవిష్యత్ భారత్ కోసం తన మేధ సంపత్తిని ఉపయోగించి పటిష్టమైన ఆర్థిక పునాదులు వేసిన మన్మోహన్ సింగ్‌ను గుర్తు చేసుకోవడం చట్టసభ సభ్యులుగా మన అందరి బాధ్యత. ఆహార భద్రత చట్టం, పనిహక్కు, విద్యాహక్కు చట్టం, సమాచార హక్కు లాంటి అనేక విప్లవాత్మక చట్టాలు తెచ్చిన మన్మోహన్ సింగ్ నేటి తరానికి ఆదర్శనీయులు. మన్మోహన్ సింగ్ మరణంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం వారం రోజులు సంతాప దినాలు ప్రకటించడం, అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయడం స్వాగతనీయం. తెలంగాణ ప్రదాత సోనియా గాంధీకి రెండు సార్లు ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా ఆ స్థానంలో ఒక ఆర్థికవేత్త కూర్చుంటే ఈ దేశానికి ఎక్కువ న్యాయం జరుగుతుందని భావించి ఆమెమన్మోహన్ సింగ్‌ను ప్రధాని చేసిన విషయం విదితమే. ఓబీసీలకు ఐఐటీ, ఐఐఎంలలో రిజర్వేషన్ కల్పించిన నేత మన్మోహన్ సింగు. అందుకు యావత్ బీసీ సమాజం ఆయన్ను ఎప్పుడూ గుండెల్లో పెట్టుకుంటుంది. మాజీ ఆర్థికశాఖ మంత్రిగా, మాజీ ప్రధాన మంత్రిగా మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు దేశం ఏ నాటికి మరిచిపోదు. క్రమశిక్షణకు మారు పేరు, నమ్మిన సిద్ధాంతం జీవితకాలం ఆచరించిన గొప్ప మనిషి మన్మోహన్ సింగ్. సంకీర్ణ ప్రభుత్వాన్ని ఎటువంటి సమస్య లేకుండా నడిపిన సమర్థ నాయకుడు మన్మోహన్ సింగ్. మన్మోహన్‌సింగ్ తన వృత్తిని 1966లో అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థలో ప్రారంభించారు. ఆర్థిక రంగంలో ఆయన ప్రతిభను భారత ప్రభుత్వ ఆర్థిక శాఖ గుర్తించింది. 1971లో ఆయన భారత వాణిజ్య మంత్రిత్వ శాఖలో ఆర్థిక సలహాదారుగా నియమితులయ్యారు. 1980లలో ఆయన భారత రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా సేవలందించారు. ఆర్థిక రంగంలో ఆలోచనా శక్తి, శాస్త్రీయ దృక్పథం, సంక్లిష్ట సమస్యలను పరిష్కరించే నైపుణ్యాన్ని అందించిన వ్యక్తిగా ప్రసిద్ధి పొందారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అవకాశం కల్పించడం, లైసెన్స్ రాజ్‌ను తగ్గించడం, ఆర్థిక నయాఉదార విధానాలను ప్రవేశపెట్టడం, ఈసంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త దశను తెచ్చాయి. 2004లో, కాంగ్రెస్ పార్టీ విజయవంతమైనప్పుడు, సోనియాగాంధీ మన్మోహన్‌సింగ్‌ను ప్రధానమంత్రిగా ఎంపిక చేశారు. మన్మోహన్ సింగ్ 2004 నుంచి 2014వరకు రెండు పదవీకాలాల్లో భారతదేశ ప్రధానమంత్రిగా పనిచేశారు. ఆయన హయాంలో దేశం అనేక ముఖ్యమైన విధానాలను చేపట్టింది. గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామీణప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించింది. భారతదేశం రెండంకెల వృద్ధిరేటును సాధించడం జరిగింది. అణుఒప్పందం, భారతదేశానికి అంతర్జాతీయ అణురంగంలో కొత్త అవకాశాలు తెచ్చింది. పన్నుల సరళీకరణ, విద్యుత్ రంగం ప్రైవేటీకరణ, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ, వ్యక్తిత్వం, నాయకత్వం, మన్మోహన్ సింగ్ స్వభావంలో సౌమ్యత, నిష్పక్షపాతం నిజాయితీతో నిలిచిన నాయకుడు. ఆయన రాజకీయ ప్రత్యర్థుల నుంచి కూడా గౌరవాన్ని పొందారు. ఆయన పొందిన అత్యున్నత అవార్డు పద్మవిభూషణ్. ఇది భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం. అనేక అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల నుండి గౌరవ డాక్టరేట్. ప్రపంచ ఆర్థిక వేదికలో ప్రసిద్ధ ఆర్థికవేత్తగా గుర్తింపు. డాక్టర్ మన్మోహన్ సింగ్ జీవితచరిత్ర నేటి యువతకు, ప్రొఫెషనల్స్‌కు ప్రేరణగా నిలుస్తుంది. డాక్టర్ మన్మోహన్ సింగ్2004 నుండి 2014 వరకు భారత ప్రధాన మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయనఅనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసు కున్నారు, వాటిలో కొన్ని దేశ ఆర్థికవ్యవస్థను పటిష్టం చేయ డానికి, విదేశాంగ విధానాలను మెరుగుపరచడానికి, సామాజిక సంక్షేమానికి సంబంధించి ఉండాయి. అయితే, ఇంతటి మహనీయుడికి మనం అత్యున్నతపురస్కారం ఇచ్చి గౌరవించుకోవాల్సిన అవసరం, అనివార్యత ఎంతగానో ఉన్నది. •

4-1Pg5.qxd:4-1Pg5.qxd 1/1/02 6:49 AM Page 1



# ఢిల్లీని కప్పేసిన దట్టమైన మంచు

## 202 విమాన సర్వీసులు విపరీత జాప్యం, 24రైళ్ల రాకపోకలపైనా ప్రభావం



**న్యూఢిల్లీ, జనవరి 3:** దట్టమైన మంచుప్రభావంతో ఢిల్లీ విమానాశ్రయానికి రావాల్సిన విమానాలు కొన్ని దారిమళ్లాయి. మరికొన్ని సర్వీసులను రద్దు చేయాల్సి వచ్చింది. ఉత్తరభారతం మొత్తం దట్టమైన మంచుదుప్పటితో సతమతం అవుతోంది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి రావాల్సిన సుమారు 202 విమానాలు విపరీత జాప్యంతో వచ్చాయి. మంచు ప్రభావంతో దశ్యవీక్షణ(విజిబిలిటీ) జీరోస్థాయికి పడిపోయింది. 24 గంటల డేటానుపరిశీలిస్తే ఢిల్లీ గరిష్ట ఉష్ణోగ్రతలు కేవలం 16 డిగ్రీల సెల్సియస్‌గా మాత్రమే ఉన్నాయి. సాధారణ సగటుకంటే కనిష్టంగా మూడు డిగ్రీలు తగ్గింది. కనిష్ట ఉష్ణోగ్రతలు 7.6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. ఇదే మంచు ప్రభావం ఈనెల 8వ తేదీవరకూ ఉంటుందని వాతావరణ అధికారులు పేర్కొంటున్నారు. ఈనెల 6వ తేదీ స్వల్పమోతాదులో వర్షం కూడా కురిసే అవకాశం ఉంది. శుక్రవారం ఉదయం ఢిల్లీనగరంలో ఉష్ణోగ్రతలు 09.6డిగ్రీల సెల్సియస్‌గా ఉంది. వరుసగా ఐదోరోజు కూడా దట్టమైన మంచుతో ఢిల్లీ నగరం మునిగి ఉందని వాతావరణశాఖ నివేదికలు విడుదల చేసింది. ఉదయం ఎనిమిది గంటలకు ఢిల్లీలోని పాలమ్ విమానాశ్రయంలో దృశ్యవీక్షణ జీరోస్థాయికి పడిపోయింది. సఫ్దర్‌జంగ్ ఎయిర్‌పోర్టులో 50మీటర్ల మేర విజిబిలిటీ కనిపించింది. ఈ రెండు విమానాశ్రయాలు కూడా వాణిజ్య సర్వీసులు నడిపేందుకు వీలులేని విధంగా దట్టమైన మంచుతో కప్పబడినట్లు ఐఎండి వెల్లడించింది కేంద్ర కాలుష్య నియంత్రణశాఖ అంచనాల ప్రకారం వాయునాణ్యత సూచీ 309గా నమోదయింది. లోధీరోడ్డు స్టేషన్‌లో వాయునాణ్యత వెరీపూర్ కేటగిరీకి చేర్చారు. అనేక విమానసంస్థల సర్వీసులు స్పైస్‌జెట్, ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థల విమానాలు సర్వీసులకు తీవ్ర అంతరాయం కలిగింది. ఢిల్లీ విమానాశ్రయంలో సగటున విమానాల లాండింగ్ ఆరునిమిషాలు ఆలస్యం అవుతుంటే అనేక విమానసర్వీసులకు 47 నిమిషాలు కూడా ఆలస్యం అవుతోంది. స్పైస్‌జెట్ అమృత్‌సర్; గువాహతికి వెళ్లే అన్ని సర్వీసులు దెబ్బతిన్నాయి. ఇండిగో ఇప్పటికే ట్రావెల్ సూచన కూడా జారీచేసింది. ఢిల్లీ, అమృత్‌సర్, లక్నో,బెంగళూరు, గువాహతి రూట్లపై ప్రయాణీకులను అప్రమత్తంచేసింది. ఎయిర్‌లైన్స్ ఇప్పటికే అందరుప్రయాణీకులకు బయలుదేరేముందు విమాన షెడ్యూళ్లు చూసుకుని రావాలని సూచించింది. దశ్యవీక్షణ ఇలాగే ఉంటే విమాన సర్వీసులు రద్దుచేసే అవకాశం ఉందని, కేవలం విజిబిలిటీ వల్లనే ఈ సమస్య ఉత్పన్నం అవుతున్నదని అన్నారు. అలాగే ఢిల్లీకి వచ్చేపోయే రైళ్లు కూడా విపరీత జాప్యంతోనే నడుస్తున్నాయి. కొన్ని రూట్లలో వేళలను మార్చి నడుపుతున్నారు.

ఢిల్లీనుంచి వెళ్లే 24 రైళ్లు వాతావరణ ప్రభావంతోనే విపరీత జాప్యంతో నడుస్తున్నాయి. అయోధ్య ఎక్స్‌ప్రెస్, గోరఖ్ ధామ్ ఎక్స్‌ప్రెస్, బీహార్‌క్రాంతి ఎక్స్‌ప్రెస్,శ్రమ్‌శక్తి ఎక్స్‌ప్రెస్‌లు కనీసం మూడు గంటల జాప్యంతో నడుస్తున్నాయి. ఢిల్లీ, లక్నో బెంగళూరు, అమృత్‌సర్, గువాహతిల్లో దట్టమైన మంచు ప్రభావంతోనే ఈసమస్యలు తలెత్తుతున్నట్లు ఐఎండి వెల్లడించింది. ఢిల్లీ, రాజస్థాన్‌లోని కోట, బుండి, సికర్, ఝుంఝును, చురు, శ్రీగంగా నగర్, టాంక్, పంజాబ్‌లోని అమృత్‌సర్, గురుదాస్‌పూర్, తరన్‌తరన్,కపుర్తలా, హర్యా నాలోని కురుక్షేత్ర, అంబాలా, పంచ్‌కుల, యమునా నగర్‌లలో దట్టమైన మంచు నగరాలను కప్పేసింది. కనిష్ట ఉష్ణోగ్రతలు పదిడిగ్రీ లకంటే తక్కువకు పడిపోయాయి. కనిష్టంగా 4.5 డిగ్రీలు ఉష్ణోగ్రతలు కూడా నమోద య్యాయి. ఇక గౌతమ్ బుధ్‌నగర్ యంత్రాంగం మంచు కారణంగానే ఎనిమిదో తేదీవరకూ అన్ని స్కూళ్లను బంద్ చేస్తున్నట్లు ప్రకటించింది.



# మెడికల్ సీట్లు ఖాళీగా ఉంచొద్దు
## కేంద్రానికి 'సుప్రీం' ఆదేశం

**న్యూఢిల్లీ, జనవరి 3:** మెడికల్ సీట్లకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. వైద్యకళాశాలల్లో మెడికల్ సీట్లు ఖాళీగా ఉండటానికి వీల్లేదని పేర్కొంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలతో సహా ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీనిపై ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. వైద్య విద్యకు సంబంధించి సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో దాదాపు వెయ్యికి పైగా సీట్లు ఖాళీగా ఉండటంపై ఏప్రిల్ 2023 లో సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఓ వైపు సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో వైద్యుల కొరత ఉండటం, మరోవైపు ఇలా సీట్లు మిగిలిపోవడంపై తీవ్రఆందోళన వ్యక్తం చేసింది. దీంతో చర్యలు చేపట్టిన కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై అధ్యయనం చేసేందుకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు, ప్రైవేట్ మెడికల్ కాలేజీల ప్రతినిధులతో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తాజాగా కొన్ని సిఫార్సులు చేయడంతో ఇదే విషయాన్ని సుప్రీం కోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఈ అంశానికి సంబంధించిన పిటిషన్‌ను శుక్రవారం విచారించిన జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీంధర్మాసనం మెడికల్ సీట్లు ఖాళీగా ఉండ కూడదని స్పష్టం చేసింది.

వివిధ భాగస్వామ్య పక్షాలతో సమా వేశం ఏర్పాటుచేసి ఆ తర్వాత ఓ ఖచ్చి తమైన ప్రతిపాదనతో వస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. ఈ మేరకు కేంద్రాన్ని ఆదేశించిన న్యాయస్థానం మూడు నెలల్లో పూర్తి చేయాలని పేర్కొంటూ తదుపరి విచారణ ఏప్రిల్‌లో చేపడతామని తెలిపింది.

# ప్రపంచం ముందు అభాసుపాలైన అమెరికా

## వరుస ఘటనలపై డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్య



**వాషింగ్టన్, జనవరి 3:** న్యూ ఇయర్ వేళ అగ్రరాజ్యం యుఎస్‌ఎలో వరుస ఘటనలు చోటు చేసుకున్న విషయం విదితమే. ఈ క్రమంలో అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచం ముందు అమెరికాను నవ్వులపాలు చేశారంటూ డెమోక్రట్లపై విరుచుకుపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. 'అమెరికా విఫలమైంది. ప్రపంచమంతా మనల్ని చూసి నవ్వుతోంది. సరిహద్దులు తెరిచిపెట్టడం వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. బలహీనమైన, అసమర్థమైన, మనుగడలేని నాయకత్వమే వీటికి కారణం. డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ (డిఓజె), ఎఫ్‌బిఐ, డెమోక్రట్ల ప్రభుత్వం, స్థానిక న్యాయవాదులు తమ విధిని సరిగా నిర్వహించడంలేదు. రాజకీయ ప్రత్యర్థులపై చట్టవిరుద్ధమైన దాడి చేయడానికే ఎక్కువ సమయాన్ని వెచ్చించారు. దేశం లోపల, బయట జరుగుతున్న హింసాత్మక ఘటనల గురించి, వాటి నుంచి అమెరికన్లను రక్షించడం వంటి వాటిపై దృష్టి సారించలేదు ఫలితంగా చొరబాటుదారులు మన దేశం, ప్రభుత్వం వంటి అన్ని అంశాల్లోకి ప్రవేశించారు. దేశంలో ఇలాంటివి జరిగినందుకు డెమోక్రట్లు సిగ్గుపడాలి. మరింత ఆలస్యం కాకముందే సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సిఐఎ) రంగంలోకి దిగాలి. అమెరికాలో జాతీయ భద్రతా, ప్రజాస్వామ్యం క్షీణిస్తోంది. బలమైన, శక్తివంతమైన నాయకత్వం ఉన్నప్పుడే దానిని ఆపగలదు. జనవరి 20న కలుద్దాం' అని రాసుకొచ్చారు.

బుధవారం న్యూ ఆర్లీన్స్‌లో కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా ఓ దుండగుడు తన వాహనంతో బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 15 మంది మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. ఇంతలోనే లాస్‌వెగాస్‌లో మరో పేలుడు చోటుచేసుకుంది. అది కూడా అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చెందిన ఇంటర్నేషనల్ హోటల్ వెలుపల ఉన్న టెస్లా కారులో ఈ పేలుడు జరిగింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా ఏడుగురు గాయపడ్డారు. కారులో ఉన్న పేలుడు పదార్థాల కారణంగా ఈ ఘటన చోటుచేసుకుందని అధికారులు తెలిపారు. మరోవైపు న్యూయార్క్‌లోని క్వీన్స్ కౌంటీకి చెందిన అమజురా నైట్‌క్లబ్‌లో జరిగిన కాల్పుల్లో 11 మంది గాయపడ్డారు. ఈ వరుస ఘటనలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.



# చైనాలోని ఓ గ్రామంలో అమ్మాయిలకు పొడవాటి జుట్టు ప్రత్యేక ఆకర్షణ

**బీజింగ్, జనవరి 3:** వాలుజడ అమ్మాయిలకు ఎంత ఇష్టమో. పొడవాటి జుట్టు ఆడవారికి ప్రత్యేక ఆకర్షణ. దీనిపై కవుల కలం నుంచి జాలువారిన పాటలెన్నో. ఆ గీతాల్లో వర్ణనకు అచ్చంగా సరిపోతారు. రెడ్ యావో మహిళలు. వారి లాంగ్ హెయిర్ దృశ్యాలు మరోసారి నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. చైనాలోని గాంగ్జీ జువాంగ్‌కు చెందిన హాంగ్లూ గ్రామంలో రెడ్ యావో జాతికి చెందిన మహిళల గురించి మాట్లాడాల్సి వస్తే వారి పొడవైన కురులే గుర్తొస్తాయి. ఆ ప్రత్యేకత వల్లే లాంగ్ హెయిర్ విలేజ్‌గా పాపులర్ అయిన ఆ గ్రామానికి ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు వస్తుంటారు. ఆ పొడవాటి జడలే వారికి దీర్ఘాయుష్షు, శ్రేయస్సును అందిస్తాయని వారు విశ్వసిస్తుంటారు. వయసు మీదపడినా నెరవని పొడవైన జుట్టుకోసం వారు వాడేది పులియబెట్టిన రైస్ వాటర్ కీలకం. బియ్యం కడిగిన నీరు తీసుకుని, గది ఉష్ణోగ్రత వద్ద ఒకరోజు ఉంచుతారు. దానిలో కొన్ని మూలికలు జతచేసి ఉడికించి చల్లారబెడతారు. తర్వాత ఆ మిశ్రమాన్ని కుదుళ్ల వద్ద ఉంచి చివరి వరకు చేరేలా ఒక చెక్క దువ్వెనతో దువ్వుతారు. ఇలా పొడవాటి జుట్టు కోసం ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. వీరు జుట్టును ఎంతో పవిత్రమైన అంశంగా చూస్తారు. బ్లాక్ స్కార్ఫ్ ధరించని, కొప్పుపెట్టని జుట్టును బయటి మగవారు చూడటంపై ఆంక్షలున్నాయి. ఎప్పుడు ఎరుపు రంగు దుస్తుల్లో కనిపించే ఈ మహిళలకు 80 యేళ్ల వరకు తెల్లజుట్టు రావడం అరుదట. ఈ పొడవాటి వెంట్రుకల విషయంలో వీరిపై గిన్నిస్ రికార్డు కూడా ఉంది. 250 మంది మహిళలు కలిసి ఒక గొలుసులా ఏర్పడి ఒకరి జుట్టును మరొకరు దువ్వుతూ దీనిని సాధించుకున్నారు.

# ఆస్తులను ప్రకటించిన థాయ్ ప్రధాని షినవత్ర



**బ్యాంకాక్, జనవరి 3:** థాయిలాండ్ చరిత్రలోనే అతిపిన్న వయసు ప్రధానిగా వచ్చిన పేటోంగ్టాన్ షినవత్ర తన ఆస్తులను వెల్లడించారు. శుక్రవారం ఆమె తన ప్రకటనలో 400 మిలియన్ డాలర్ల ఆస్తులను ప్రకటించినట్లు ఆమె పార్టీ ప్రకటించింది. 200కిపైగా డిజైనర్ హ్యాండ్‌బ్యాగ్‌లున్నాయి. 75 లగ్జరీ వాచ్‌లు ఐదు మిలియన్ డాలర్ల విలువైనవి కూడా ఉన్నాయి. టెలికాం బిలియనీర్ మాజీ ప్రధాని థక్సిన్ షినవత్ర చిన్న కుమార్తె అయిన పేటోంగ్టర్న్ కుటుంబ వారసురాలిగా నాలుగో వ్యక్తిగా గత ఏడాది సెప్టెంబరులో ప్రధానిగా ప్రమాణం చేసారు. గడచిన 20యేళ్లపాలనలో నాలుగో వ్యక్తిగా షినవత్ర కుటుంబ ప్రతినిధిగా ఆమె పగ్గాలుచేపట్టారు. నేషనల్ యాంటి కరప్షన్ కమిషన్ కమిషన్ ఆదేశాలమేరకు ఆమె తనకున్న ఆస్తులు ఆదాయాలను ప్రకటించారు. 400 మిలియన్ డాలర్ల విలువైన ఆస్తులు ఉన్నట్లు మీడియా వెబ్‌సైట్లలో డాక్యుమెంట్‌ను పోస్టు చేసారు. 11 బిలియన్ థాయ్‌బాత్‌ల విలువైన పెట్టుబడులు కూడా ఉన్నాయి. ఆమెకున్న ఇతర ఆస్తులపరంగా 162 మిలియన్ థాయ్‌బాత్‌ల విలువైన 75 వాచ్‌లున్నాయి. 76 మిలియన్ బాత్‌ల విలువైన హ్యాండ్‌బ్యాగ్‌లు కూడా ఉన్నట్లు ఆ వెబ్‌సైట్‌లో ఉంది.

అలాగే లండన్, జపాన్ ప్రాంతాల్లోకూడా ఆస్తులున్నట్లుప్రకటించారు. అలాగే ఆమకు ఐదు బిలియన్ బాత్‌ల అప్పులున్నట్లు వెల్లడించారు. దీనితో ఆమె నికర ఆస్తుల విలువ థాయ్ కరెన్సీలో 8.9 బిలియన్ బాత్‌లుగా ఉన్నాయి. అదే డాలర్లలో అయితే 258 మిలియన్ డాలర్లని స్థానిక మీడియాలు కథనాలుప్రచురించాయి. థక్సిన్ తన ఆస్తుల నుంచి వచ్చే ఆదాయాలు ప్రధానంగా షిన్‌కార్ప్ టెలికమ్యూనికేషన్స్ నుంచే వచ్చాయి. అక్కడి నుంచే తాను రాజకీయాల్లోకి వచ్చానని, తన కుటుంబం కూడా రాజకీయాల్లో ఇదేవిధంగా వచ్చినట్లు ప్రకటించారు. తిరుగుబాటు సమ యంలో ఆయన విదేశాల్లో ఆశ్రయం పొందిన సమయంలో కూడా థక్సిన్ కుటుంబపరపతి థాయ్‌లో ఎక్కడా తగ్గలేదు. ఆమెకు ముందు పనిచేసిన ప్రీమియర్ శ్రెట్టా థావిసిన్ 985 మిలియన్ బాత్‌ల విలువైన ఆస్తులున్నట్లు ప్రకటించారు.

అయితే థాయిలాండ్ రాజ్యాంగ కోర్టు ఆమెను డిస్మిస్ చేసింది.

# దక్షిణ కొరియాలో కుప్పకూలిన ప్రజాస్వామ్యం
## ఉత్తరకొరియా ఎద్దేవా



**ప్యాంగ్యాంగ్, జనవరి 3:** దక్షిణ కొరియాలో నెలకొన్న రాజకీయ సంక్షోభాన్ని ఉత్తరకొరియా న్యూస్ ఏజెన్సీ ఎద్దేవా చేసింది. ఈ మేరకు పాంగ్యాంగ్‌లోని కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ(కెసిఎన్‌ఎ) కథనం వెలువరించింది. చాలా అరుదుగా మాత్రమే దక్షిణ కొరియా విషయాలపై ఈ పత్రిక స్పందిస్తుంది. 'డిసెంబరు 3వ తేదీన మార్షల్ లా తర్వాత కీలుబొమ్మ దేశమైన దక్షిణ కొరియాలో అసాధారణంగా అభిశంసనలు చోటుచేసుకొంటున్నాయి. ఇప్పటికే అధ్యక్షుడిపై అరెస్టు వారెంట్ జారీ అయ్యింది. అక్కడ సామాజిక, రాజకీయ గందరగోళం నెలకొంది' అని పేర్కొంది.

దక్షిణ కొరియాలో ప్రభుత్వ రంగ సంస్థలు, వ్యవస్థలను ఉత్తర కొరియా తరచూ అమెరికా చేతిలో కీలుబొమ్మలుగా అభివర్ణిస్తుంది. అయితే డిసెంబరు 3న మార్షల్ లా ప్రకటనపై మాత్రం ఆ దేశ పత్రికలు ఏమీ స్పందించలేదు. కిమ్ పాలనలో రాజకీయ సుస్థిరతను హైలైట్ చేసేందుకు ఈ కథనాలు, వ్యాఖ్యానాలు ప్రచురిస్తున్నట్లు దక్షిణ కొరియా సంస్థ యోన్ హాప్ పేర్కొంది. ప్రస్తుతం ఇరు కొరియా దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గతేడాది వరుసగా ప్యాంగ్యాంగ్ క్షిపణి పరీక్షలు చేయడంతో పరిస్థితి దిగజారింది. దీంతోపాటు సియోల్‌పై వేల సంఖ్యలో చెత్త బెలూన్లను ప్రయోగించడంతో అక్కడి విమానయాన సంస్థలు తీవ్రంగా ఇబ్బందిపడ్డాయి. కొన్ని సందర్భాల్లో విమాన సర్వీసులను గంటలకొద్ది నిలిపివేయాల్సిన పరిస్థితి నెలకొంది.

# డిఎంకె మంత్రి, కుమారుని ఇళ్లు, ఆఫీసుల్లో ఇడి సోదాలు



**వెల్లూరు, జనవరి 3:** తమిళనాడు డిఎంకె మంత్రి దురైమురుగన్ ఆయన కుటుంబసభ్యులు, బంధువుల ఇళ్లల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. 2019 నుంచి కూడా దురైమురుగన్ ఆయన బంధువులు కుటుంబసభ్యుల ఇళ్లపై అటు ఆదాయపు పన్ను అధికారులు ఇటు ఈడీ అధికారులు సోదాలు కొనసాగిస్తూనే ఉన్నారు. వెల్లూరులోని ఆరు చోట్ల శుక్రవారం ఆకస్మిక సోదాలునిర్వహించారు. జలవనరుల మంత్రి దురైమురుగన్ గాంధీనగర్ నివాసం, కాట్పాడి నివాసాల్లో ఈ దాడులు జరిగాయి. వెల్లూరు ఎంపి, దురైమురుగన్ కుమారుడు కథిర్ ఆనంద్ ఆయన ఆస్తులు నగదు వంటి వాటిపైనా సోదాలునిర్వహించారు. అలాగే పల్లికొండన్ ప్రాంతంలోని వ్యాపారి పూంచోలై శ్రీనివాసన్, ఆయన బంధువుల ఇళ్లల్లో కూడా ఈడీ సోదాలు నిర్వహించింది. శుక్రవారం ఉదయంనుంచి ప్రారంభించిన ఈ సోదాలు సాయంత్రంవరకూ కొనసాగుతూనే ఉన్నాయి.

మంత్రి దురై మురుగన్; ఎంపి కథిర్ ఆనంద్‌లు సోదాలు జరిగే సమయంలో వెల్లూరులో లేరని తేలింది. వీరిద్దరిపైనా దాడులుచేయడం ఇదేమీ కొత్తకాదు. 2019 పార్లమెంటరీ ఎన్నికల సందర్భంగా కథిర్ ఆనంద్‌వెల్లూరు లోక్‌సభ నియోజకవర్గంనుంచి పోటీచేసి గెలిచారు. 2019 మార్చి 29న ఆదాయపు పన్నుశాఖ అధికారులు దురైమురుగన్ నివాసం, కథిర్ ఆనంద్ ఆధ్వర్యంలో నడుస్తున్న కళాశాలపైనా దాడులుచేసారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసారని, వారికి సొమ్ములు పంపిణీ చేసారన్న ఆరోపణలతో ఈ దాడులు చేసారు. ఆనాడు 10.57 లక్షల నగదును కూడా స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత 2019 ఏప్రిల్ ఒకటవ తేదీ మరోసారి దాడులుచేసారు. ఈసారి ఆదాయపు పన్ను అధికారులు చెన్నై నుంచి కేంద్ర బలగాలతో వచ్చి దాడులుచేసారు. ఆరు చోట్ల జరిగిన ఈ దాడులు అప్పట్లో సంచలనం కలిగించాయి. పూంచోలై శ్రీనివాసన్‌కు చెందిన సిమెంట్ గోదాము, ఆయన బంధువుల ఆస్తుల్లో దాడులు జరిగాయి.

యొత్తం 11.51 కోట్లనగదు స్వాధీనం చేసుకున్నారు. బాక్సుల్లో కట్టలుకట్టి భద్రం చేసిన నగదు ఐటి అధికారులు పట్టుకెళ్లారు. ఈడీఅధికారులు ఇపుడు ఇసుక అక్రమ క్వారీయింగ్‌పైనా దాడులు జరుపుతున్నారు. ఇప్పటికే ఐదుగురుజిల్లా కలెక్టర్లు వెల్లూరు, అరియాలూర్, కరూర్, ట్రిచి, తంజావూర్ ప్రాంతాల వారు ఇడి ముందు హాజరయి ఇసుక తవ్వకాలపై తమ తమ నివేదికలు ఇచ్చారు.

## పట్టాలపై కూర్చొని పబ్జి ఆట
# రైలు ఢీకొని ముగ్గురు మృతి

**పాట్నా, జనవరి 3:** రైలు పట్టాలపై కూర్చొని పబ్జి ఆడుతుండగా రైలు ఢీకొనడంతో ముగ్గురు యువకులు మృతిచెందిన ఘటన బీహార్‌లో చోటుచేసుకుంది. పాట్నాలోని పశ్చిమ చంపారన్ జిల్లాకు చెందిన ముగ్గురు యువకులు నార్కటియాగంజ్, ముజఫర్‌పూర్ రైల్వే మార్గంలో పట్టాలపై కూర్చొని పబ్జీ ఆడుతుండగా అదే మార్గంలో వచ్చిన రైలు వారిపై నుంచి దూసుకెళ్లింది. దీంతో వారు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. యువకులు ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని ఉండటం వల్ల తమ వైపు వస్తున్న రైలును గమనించకపోవడంతో ఈ ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. మృతులను ఫార్కన్ ఆలం, సమీర్ ఆలం, హాబీబుల్లా అన్సారీగా గుర్తించామన్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టంకు తరలించామని తదుపరి విచారణ కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇటీవల పలువురు యువకులు ఈ విధంగా సురక్షితం కాని ప్రదేశాల్లో పరధ్యానంగా ప్రవర్తించడం వల్ల వారి ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్నారని పోలీసులు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ఉండేందుకు బహిరంగ ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత గురించి తల్లిదండ్రులు, అధికారులు పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు.

# కర్ణాటకలో బస్‌ఛార్జీలు 15% పెంపు
## ప్రభుత్వంపై వెల్లువెత్తిన నిరసన

**బెంగళూరు, జనవరి 3:** కర్ణాటక ప్రజలపై అక్కడి సిద్ధరామయ్య కాంగ్రెస్‌ప్రభుత్వం భారం మోపింది. ఆర్టీసీ బస్సు ఛార్జీలను 15శాతం పెంచుతూ సిద్ధరామయ్య సర్కారు నిర్ణయాన్ని ప్రకటించింది. శక్తిపథకం పేరుతో అమలు చేస్తున్న ఉచిత బస్సు భారం తగ్గించుకునేందుకు ఈనిర్ణయం అమలుచేస్తున్నదన్న విమర్శలు పెరిగిపోయాయి.

ప్రభుత్వానికి చెందిన కర్ణాటక రాష్ట్ర రోడ్‌ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ కెఎస్‌ఆర్టీసీ నార్త్‌వెస్ట్ కర్ణాటక రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, కల్యాణ కర్ణాటక రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ బిఎంటిసిల్లో బస్సు టికెట్ల ఛార్జిలను పెంచుతున్నట్లు మంత్రి హెచ్‌కెపాటిల్ ప్రకటించారు. నిర్వహణ ఖర్చులు, డీజిల్‌ధరలు పెరగడం వల్లనే ఛార్జీలు పెంచినట్లు ఆయన తెలిపారు.

2023లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మహిళలను ఆకర్షించడానికి కాంగ్రెస్ పార్టీ శక్తిపేరుతో గ్యారంటీని ప్రకటించింది. మహిళలకు ఉచితబస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చింది. 2023 జూన్‌నుంచి ఈ పథకం అమలు కువచ్చింది. ఈ పథకం రాష్ట్ర ఖజానాకు భారంగా మారింది.



నవంబరు నాటికి నాలుగు ఆర్టీసీలకు ప్రభుత్వం 1694 కోట్లు బకాయి పడింది. జీతాలు కూడా ఇవ్వలేనిస్థితికి ఆర్టీసీ కార్పొరేషన్‌లు చేరాయి. ఉచితబస్సు భారం తగ్గించేందుకు ప్రభుత్వ బకాయిలతో దివాలా తీస్తున్న ఆర్టీసీని గాడిన పెట్టేందుకు ప్రభుత్వం టికెట్ ధరలు పెంచుతున్నదని ప్రతిపక్షాలు విమర్శి స్తున్నాయి.

ఈ పథకం ప్రభుత్వానికి గుదిబండగా మారడంతో ఎత్తివేసే ప్రయత్నాలు కూడా జరిగాయి. ఈ క్రమంలోనే మహిళలు టికెట్లు కొంటామని చెపుతున్నారని, పథకంపై సమీక్ష చేస్తామని అక్టోబరులో డిప్యూటి సిఎం డికెశివకుమార్ తెలిపారు. ఈ పథకం నిలిపే స్తారా అనే విమర్శలు రావడంతో ప్రభుత్వ ప్రయత్నాలు వికటించాయి. దీనికి ప్రత్యామ్నాయంగా ఇపుడు టికెట్ల రేట్ల పెంపుతో భారం కొంత తగ్గించుకోవాలని నిర్ణయించింది.



# మణిపూర్ గవర్నర్‌గా అజయ్‌కుమార్ భల్లా ప్రమాణ స్వీకారం

**గువాహతి, జనవరి 3:** మణిపూర్ రాష్ట్రానికి 19వ గవర్నర్‌గా కేంద్ర మాజీ హోంశాఖ కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇంఫాల్‌లోని రాజ్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్‌గా అజయ్‌కుమార్ భల్లాతో మణిపూర్ హైకోర్టు చీఫ్‌జస్టిస్ డి. కృష్ణకుమార్ పదవీప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మణిపూర్ రైఫిల్స్ సిబ్బంది నిర్వహించిన గౌరవవందనం స్వీకరించారు. 1984 బ్యాచ్‌కు చెందిన అసోం–మేఘాలయా కేడర్‌కు చెందిన ఐఎఎస్ అధికారి అజయ్‌కుమార్ భల్లా గత యేడాది ఆగస్టులో కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా పదవీవిరమణ చేశారు. ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ భల్లాకు తన పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎక్స్‌లో పోస్టు చేశారు. అజయ్‌కుమార్ భల్లా తెలివైన, సమర్థవంతుడైన వ్యక్తి అని, మణిపూర్‌లో నెలకొన్న సవాళ్లను అధిగమించడానికి భల్లాను గవర్నర్‌గా నియమించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుందని ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ అన్నారు.

కేంద్రంలోని ఎన్నో కీలకమైన పదవుల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన అజయ్‌కుమార్ భల్లా గురించి తనకు స్వయంగా తెలుసునని, ఈ సం దర్భంగా ప్రధాని మోడీని, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ప్రశంసిస్తున్నామని అన్నారు.

-01pg6exHMNWJQE.qxd:4-01pg6exHMNWJQE.qxd 1/1/02 7:09 AM Page 1



# ఎక్కడున్నా తెలుగువారంతా ఒక్కటే

**ఎఐ, డీప్ టెక్నాలజీని తెలుగువారు అందిపుచ్చుకోవాలి**

**ప్రవాసాంధ్రులు తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెంచాలి**

**ఎన్టీఆర్ ఆత్మాభిమానం, పివి చాణక్య నీతి తెలుగువారి సొంతం**

**ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలను ప్రారంభించిన సిఎం చంద్రబాబు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి3:** నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారు మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఎపి సిఎం నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఎఐ,డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకో వాలని కోరారు. శుక్రవారం సాయంత్రం హెచ్ఐసిసి వేదికగా ఏర్పాటు చేసిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలను చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ చేతుల మీదుగా తొలిసారి ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు ప్రారంభమ య్యాయని గుర్తు చేశారు. అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకు శ్రీకాకుళం నుంచి పాలమూరు వరకు ఎక్కడ ఉన్నా తెలుగువారంతా ఒక్కటేనన్నారు. తెలంగాణ, ఎపి,ఆస్ట్రేలియా,ఆమెరికా... ప్రపంచ నలుమూలల నుంచి తెలుగు అభిమానులు, వివిధ దేశాల సమాఖ్యల అధ్యక్షులు ఇక్కడకు రావడం ఎంతో సంతోషకరమన్నారు. తెలుగురాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాలన్నారు.జీరో పావర్టీ మన లక్ష్యంకావాలని, ప్రతిఇంట్లో ఒకపారిశ్రామికవేత్త ఉండాలని పిలుపు నిచ్చారు. ప్రతిరెండేళ్లకు ఒకసారి ఈఉత్సవాలు నిర్వహించుకుంటామన్నారు.



శుక్రవారం హెచ్ఐసిసిలో ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఎపి సిఎం చంద్రబాబు నాయుడు

## విద్యార్థులు ప్రయోగాల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

**సైన్స్ ఫేర్‌లో కలెక్టర్ వెంకటేశ్వరన్**



విద్యార్థి, ఉపాధ్యాయులకు మెమొంటో అందిస్తున్న కలెక్టర్

**శ్రీకాళహస్తి,జనవరి 3 ప్రభాతవార్త** విద్యార్థులు వినూత్న ప్రయోగాల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వరన్ పిలుపు నిచ్చారు. తిరుపతిజిల్లా సైన్స్ ఎగ్జిబీషన్ ముగింపు సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఆయన విద్యార్థుల నుద్దేశించి మట్లాడుతూ నేడు యువత ఆలోచనలు,విజ్ఞానం పుంతలు తొక్కుతూ కొత్త ఆవిష్కరణల వైపు పరుగులు తతీస్తుందన్నారు.ప్రతి ఒక విద్యార్థి తనలోని ఆలోచనా శక్తిని సద్వినియోగం చేయాలన్నారు.శ్రీకాళహస్తిలోని రాజాపానుగంటి నయనం గారి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబీషన్‌ను నిర్వహించారు.ఈ సభకు ముఖ్యఅతిధిగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ హాజరయ్యారు. పాఠశాలలో విద్యార్థులు చదువులతో పాటు సంప్రదాయాలు, సంస్కారం సాంకేతికతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థిలోని ప్రతిభను గురువులు గుర్తించాలన్నారు.వారిని తల్లిదండ్రులు బలవంతంగా చదువులను రుద్ద కూడదన్నారు. విద్యార్థులకు శ్రద్ద ఉన్న చదువులకే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఇలాంటి వేదికలు విద్యార్థుల్లోని పరిశోధనాత్మక ఆలోచనలకు వేదికలు కాగలవన్నారు. న సమాజం అభివృద్ధికి సైన్స్ మూలస్థంభాలుగా ఉందన్నారు. నేడు మనకు సమీపంలోని శ్రీహరికోట వినూత్న ప్రయోగాలకు వేదికగా ఉందన్నారు. ఆ స్ఫూర్తితో విద్యార్థి దశ నుంచే ఆసక్తి ఎపెంచుకోవాలని విద్యార్థులకు హితవు చెప్పారు. సాధారణ సాధనాల నుంచి ఆధునిక సాంకేతికతల వరకు మన ప్రయాణం ఎందరో శాస్త్రవేత్తల కృషి ద్వారా సాధ్యమైందని కలెక్టర్ వివరించారు. విశ్వం గురించి మన అవగాహనను విస్తరించి మన జీవితాలను మెరుగుపరచిన శాస్త్రవేత్తల కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.ఇప్పటికే విద్యాశాఖ మండలాల్లో జరిగేలా చర్యలు తీసుకోవటం అభినందనీయం అన్నారు.ఇక్కడ ఎన్నికైన వారు రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పాల్గొంటారన్నారు.నేటివిద్యార్థుల విద్య యాంత్రీకంగా మారిందని మార్పు తీసుకురావటానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

## మహిళల విద్యకు సావిత్రిబాయి ఫూలే కృషి : మంత్రి సవిత



**సచివాలయం,జనవరి 3,ప్రభాతవార్త :** బాల్య వివాహాలు,సతీ సహగమనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సావిత్రిబాయి ఫూలే...అట్టడుగు వర్గాలు,మహిళల విద్యకోసం చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర బిసి,ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు.శుక్రవారం సావిత్రిభాయి పూలే జయంతోత్సవం సందర్భంగా తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిభాయి పూలే మహిళా,బాలికల విద్యకోసం ఎంతో కృషి చేశారన్నారు.దేశంలోనే మొట్టమొదటి బాలికా పాఠశాలను ఆమె నెలకొల్పారన్నారు.విద్యతోనే మహిళలకు గౌరవం లభిస్తుందని నమ్మిన వ్యక్తిఅని అన్నారు.మహిళల విద్యకోసం సావిత్రిభాయి చేసిన సేవలను గుర్తిస్తూ.. ఆమె జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు.వితంతు వివాహాలు జరిపిన మహోన్నతురాలు సావిత్రభాయిఫూలే అని,తన భర్త జ్యోతిరావు ఫూలే అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక సేవలో కొనసాగారని మంత్రి సవిత తెలిపారు.కార్యక్రమంలో ఏపి గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంటక గురుమూర్తి,డైరెక్టర్లు శొంఠి శివరామప్రసాద్,శింగం వెంకన్న ,వల్లూరి మధుసూదనరావు,టిడిపి నాయకులు వేములకొండ శ్రీనివాసరావు,మరకా శ్రీనివాస్ యాదవ్,పేరేపి ఈశ్వరరావు,కత్తుల మణికంఠ,బడుగు తిరుపతిరావు,పిరియా సోమేశ్వరరావు,కార ్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అశాశ్వత శరీరంపై వాంఛతో బంధాలను విస్మరిస్తున్నారు!

**9న ఒంగోలు ఇజితిమాకు తరలండి - హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్**

**శ్రీకాళహస్తి,జనవరి 3 ప్రభాతవార్త** మానవుని సృష్టించిన అతీతమైన శక్తి తనను ఆరాధించమని ఆదేశించిందని అయితే అన్ని సుఖాలను అనుభవిస్తూ అశాశ్వతమైన శరీరంపై వాంఛతో మానవుడు తన జీవిత రహస్యాన్ని తెలుసుకోలేక సతమతమౌతున్నాడని హాఫీజే ఖుర్ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియామస్‌జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా ఆయన ఆలోచనాత్మక ప్రసంగాన్ని అందించారు.మనిషి జీవితాన్ని గురించి తెలుసుకోవాలంటే దైవ మార్గంలో నడవాలని ఈ నెల 9 నుంచి 11 వరకు ఒంగోలు జరిగే ఇజితిమాను విజయవంతం చేయాలని మహోమహులు, మత పెద్దల ప్రవచనాలను విని జీవన గమనాన్ని మార్చుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. సమాజంలో నేడు నైతిక విలువలు సన్నగిల్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. అశాశ్వతమైన శరీరంపై వాంఛతో పొరుగువారికి సహాయం పడాలనే అల్లాహ్ ఆజ్ఞలను విస్మరిస్తున్నామన్నారు. మహమ్మద్ ప్రవక్త కాలంలో కూడా కరువు కాటకాలు రాజ్యమేలాయని అయితే నాడు మానవీయ విలువలు ఉండేవన్నారు. పేద వారిని ఆదరించుటకు దత్తత తీసుకునే వారని వివరించారు. నేడు మన సమాజంలో పొరుగు వారికి కాదు కదా బంధువులను కూడా ఆదరించటం లేదన్నారు. మన విలాసాలకు లక్షలు వెచ్చిస్తాము కానీ మన తండ్రికి మందులకు కాణీ ఇవ్వము. సొదరుడు కష్టాల్లో ఉంటే ఆదుకోవాలనే దాన గుణం రాదన్నారు. అల్లాహ్ కు మన మీద కోసం వస్తే మొదట మన నుంచి ఆధ్యాత్మిక చింతనను దూరం చేస్తారనే సత్యాన్ని తెలుసుకోవాలన్నారు.'

## సంస్కరణలు సత్ఫలితాలనిచ్చాయి

**- హుండీ రాబడి రూ.1.76కోట్లు : ఇఒ బాపిరెడ్డి**



**శ్రీకాళహస్తి,జనవరి 3 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత కొంత కాలంగా చేపట్టిన సంస్కరణలతో ఓ వైపు ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు, మరో వైపు ప్రతి ఒక్కరు టిక్కెట్టు కొనుగోలు చేయాలనే నిబంధనతో రోజుకు రూ.70వేలకు పైగా ఆదాయం వస్తుందని గతంలో ఈ ఆదాయాలు కొందరు దళారుల జేబుల్లో వెళ్ళేదని ఇఓ టి.బాపిరెడ్డి అభిప్రాయపడ్డారు. తాను బాధ్యతలు చేపట్టిన తరువాత ఆలయంలో సమగ్ర మార్పులు, సంస్కరణలు అమలు చేసినట్లు వివరించారు.ఈ నేపథ్యంలో హుండీల ఆదాయాలు కూడా పెరిగాయని ఆయన వివరించారు. శుక్రవారం స్వామి అమ్మవార్ల ఆలయాల్లోనూ, పరివార దేవతల ఆలయాల్లో ఏర్పాటు చేసిన హుండీల్లో భక్తులు నెల రోజుల పాటు సమర్పించిన కానుకలను లెక్కించామని రూ.1,76కోట్లు వచ్చిందని వివరించారు. కార్తీక మాసంలో అయితే రూ.2కోట్లుకు పైగా ఆదాయాలు వచ్చాయని వివరించారు. ఓవైపు ఆలయ ఆదాయాలను పరిరక్షించుకుంటూ అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ భక్తుల సదుపాయాలకు పెద్ద పీట వేస్తున్నామని వివరించారు. ఇప్పటికే 'మహాశివరాత్రికి సంబంధించిన' పనులను చేపట్టుటకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తి అయ్యిందన్నారు. వచ్చేనెల 21 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభ మౌతాయని ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినం అన్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయాధికారి బాపిరెడ్డి వివరించారు.

## దేశ ఆర్థికవ్యవస్థ పటిష్టతకు మన్మోహాన్ పునాదులువేశారు - సంతాపసభలో కాంగ్రెస్ నేతలు

తిరుపతి,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:
బారతదేశ ఆర్థిక వ్యవస్థ నేడు బలంగా ఉండటానికి, అభివృద్ధి వైపుపరుగులు తీయడానికి ప్రధానిగా ఆరోజు మన్మోహన్‌సింగ్ గట్టి పునాదులు వేశారని తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు గుర్తుచేశారు. బ్యాంకింగ్ రంగాన్ని, ఆర్థక రంగాన్ని సంస్కరించడంలో ఆయన చూపిన చొరవ,తీసుకున్న చర్యలు మరువలేనివన్నారు. అమ్మకం పన్నుస్థానంలో వ్యాట్ పన్నును ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇది దేశప్రగతికి మూల కారణమైందన్నారు. 2005లో గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రవేశంపెట్టి గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు జీవనోపాది, ఉపాధి ,సామాజిక భద్రత కల్పించడం జరిగిందన్నారు. సామాన్య కుటుంబంలో పుట్టి దేశప్రధానిగా ఆయన ఎదగడం, ఆర్థిక బలోపేతానికి సేవలు అందించడం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. శుక్రవారం తిరుపతిలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు నగర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు, జిల్లా అధ్యక్షుడు బాలగురవంబాబు, జిల్లా నేతలు మాంగాటి గోపాల్‌రెడ్డి, దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి, వెంకట నరసింహులు, వెంకటాచలపతి, దామోదర్‌రెడ్డి, చిత్తూరు శివశంకర్, తలారి గోపీ, గోడుగుచింత గోపీ, కబీర్, పార్థసారధి, చిరంజీవి, మల్లికార్జున,శివబాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లులో రైల్వే విద్యుదీకరణ - వందేళ్ల వసంతోత్సవం




**గుంతకల్లు రైల్వే,జనవరి 3,ప్రభాతవార్త** రైల్వేలో విద్యుదీకరణ వందశాతానికి సమీపంలో ఉందని వక్తలు తెలిపారు. భారతీయ రైల్వేలో విద్యుదీకరణ ప్రారంభమై వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో రైల్వే విద్యుదీకరణ వందేళ్ల వసంతోత్సవం వేడుకలు జరిగాయి. అదనపు డిఆర్ఎం సుధాకర్,సీనియర్ డిఇఇలు యల్లయ్య,వీరయ్య,సీనియర్ డిఓఎం శ్రావణ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ భారతదేశంలో ప్రప్రథమంగా తొలివిద్యుత్ రైలు 1924జనవరి 3న బొంబాయి వీటి-కుర్లాస్టేషన్ల మధ్య ప్రారంభమైందన్నారు. నాడు 4కి.మీతో ప్రారంభమైన రైల్వే విద్యుదీకరణ ప్రయాణం నేడు దేశవ్యాప్తంగా విస్తరించి సమీప భవిష్యత్తులో వందశాతం మైలురాయికి దగ్గరలో ఉందన్నారు. గుంతకల్లు రైల్వే డివిజన్‌లో సింగల్ లైన్ రైలుమార్గంలో సైతం వందశాతం విద్యుదీకరణ పూర్తి చేసి రైలు సర్వీసులను నడుపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే కార్యాలయాలు,కాలనీలలో ర్యాలీలు సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు,రైల్వే విద్యుత్ టిఆర్‌డి,నిర్వహణ,టిఆర్ఎస్ఓ,విద్యుత్ లోకో షెడ్‌లకు చెందిన అధికారులు,సీనియర్ సబార్డినేట్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పురస్కారాలు బాధ్యతలను మరింత పెంచుతాయి!

**- రైల్వేజోనల్ వారోత్సవ వేడుకల్లో జిఎం జైన్**




రైల్వే పాఠశాల ఉత్తమ ప్రతిభ పురస్కారాన్ని జీఎం జైన్ నుంచి అందుకుంటున్న యాజమాన్యం

**గుంతకల్లు రైల్వే,జనవరి 3,ప్రభాతవార్త** అవార్డులు, పురస్కారాలు బాధ్యతలను మరింత పెంచుతాయని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ ఉద్ఘాటిం చారు. భారతీయ రైల్వే 69వ వారోత్సవ జోనల్ స్థాయి వేడుకలు శుక్రవారం రైల్ కళారంగ్‌లో ఆడంబరంగా జరిగిన కార్యక్రమం అదనపు జీఎం నీరజ్ అగర్వాల్,ఎస్‌డిజీఎం జీ.విన యన్, డిజీఎం కోట్ల ఉదయ్‌నాథ్‌లు ప్రసంగిస్తూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సైతం రైల్వే బోర్డు నిర్ధేశిత లక్ష్యాలను సాధించేందుకు ప్రతిఒక్కరు అంకితభావంతో కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలలోని రైల్వే జోన్ పరిధిలో అత్యుత్తమ ప్రతిభ సామర్థ్యాలను కనబరిచిన వివిధ రైల్వే విభాగాలకు డివిజన్‌లకు/రైల్వే వర్క్‌షాపులకు ఉత్తమ ప్రతిభ పురస్కారాలను షీల్డులను జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అతివిశిష్ట్ రైల్ సేవ పురస్కారాలను ప్రధానం చేశారు. 2023-24ఆర్థిక సంవత్సరంలో విశిష్ట ప్రతిభా సామర్థ్యాలను కనబరిచిన 76మంది సిబ్బందికి వ్యక్తిగత అవార్డులను సైతం ఆయన ప్రధానం చేశారు. విద్యుత్ ట్రాక్షన్ (టిఆర్‌డి)షీల్డ్‌ను గుంతకల్లు డివిజన్ కైవసం చేసుకోగా ఉత్తమ ట్రాక్ మిషన్ల వినియోగానికి సంబంధించిన షీల్డ్‌ను గుంటూరు,గుంతకల్లు డివిజన్లు సంయుక్తంగా,ఉత్తమ రైల్వే ట్రాక్ షీల్డ్‌ను సికింద్రాబాద్,గుంతకల్లు డివిజన్లు సంయుక్తంగా దక్కించుకున్నాయి.

### ఆలయ మాఢవీధుల్లో విష్ణుసహస్రనామ పారాయణగోష్టి

**తిరుమల,జనవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో వ్రతం ఆచరించిన సందర్భంగా శుక్రవారం సాయంత్రం ధర్మగిరి వేదపాఠశాల విద్యార్థులు ఆలయ మాఢవీధుల్లో విష్ణుసహస్రనామ పారాయణం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వేదవిద్యార్థులకు శ్రీవారి దర్శనం కల్పించారు.లోకక్షేమం, సకల జీవరాశులు ఆయురారోగ్యం కాంక్షిస్తూ ఈ గోష్టి నిర్వహించారు.

## సావిత్రిబాయి పూలే మహిళల విద్య కోసం ఎంతగానో కృషి చేశారు : సినీ నటి రేణుదేశాయ్

**- ఉపాధ్యాయుల గౌరవించాలి: ప్రముఖ కమెడినియన్ బ్రహ్మనందం**

**- విజయవాడలో ఘనంగా సావిత్రబాబు పూలే జయంతి ఉత్సవం**



జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో రేణుదేశాయ్, బ్రహ్మానందం

**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళల విద్య కోసం సావిత్రిబాయిపూలే ఎంతో కృషి చేశారని చలన చిత్ర నటి,సామాజిక సేవకురాలు రేణుదేశాయ్ అన్నారు విజయవాడలోని లెమన్ ట్రీ హోటల్‌లో సావిత్రిబాయి ఫులే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీనటుడు, కామెడియన్ బ్రహ్మానందం, సినీ నటి, సామాజిక కార్యకర్త రేణుదేశాయ్ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో ఈకార్యక్రమం ప్రారంభమైంది. రేణుదేశాయ్‌ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళల విద్య కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. అయితే తనకు నచ్చని రెండే రెండు విషయాలు ఒకటి రాజకీయాలకు దూరంగా ఉండడం. రెండోది అవార్డు ఫంక్షన్స్ కు అని ఆన్నారామె. ‘రాజకీయాలకు ఎందుకు దూరంగా ఉంటానో అందరికీ తెలుసు. మరి ఈ కార్యక్రమానికి ఎందుకు హాజరయ్యాను అంటే.. సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం, ఉపాధ్యాయుల కోసం ఈవెంట్ అని చెప్పడంతో వెంటనే ఒకే చెప్పాను. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందం, రేణు దేశాయ్‌తో పాటు బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరజ్ మండల్ తదితరులు పాల్గొన్నారు. ఈవెంట్ చివర్లో రేణు దేశాయ్ ఉపాధ్యాయులకు అవార్డులు ఇచ్చారు. ఉపాధ్యాయులను గౌరవించాలని సినీనటుడు బ్రహ్మానందం అన్నారు. ఏపీలోని వివిధ ప్రాంతాల నుంచి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి అవార్డులు ఇస్తున్నారని చెప్పారు. బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి దురాచారాలు గతంలో ఉండేవని.. అనేక మూఢనమ్మకాలు కొన్నేళ్ల క్రితం ఎక్కువగా ఉండేవని చెప్పారు. ఇప్పటికీ స్త్రీ తక్కువ అనే భావన ఉందని అన్నారు ఉపాధ్యాయుడులు భవిష్యత్తు మార్గదర్శి అన్నారు.. సావిత్రిబాయిపూలే గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. మహిళల కోసం జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి సావిత్రిబాయిపూలే అని చెప్పారు. మంచి కార్యక్రమాల్లో పాల్గొంటే వయస్సు పెరుగుతుందన్నారు.

## తల్లిదండ్రులు పిల్లలకు పుస్తక పఠనం అలవాటు చేయండి

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిఆర్పీ సిసోడియా**



**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:**పుస్తక పఠనం అలవాటు చేసే బాధ్యతను తల్లి తండ్రులు తీసుకోవాలని రెవిన్యూ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా అన్నారు. పుస్తకాలు మంచి నేస్తాల వంటివని, వాటి సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. విజయవాడ పుస్తక మహోత్సవంలో శుక్రవారం నిర్వహించిన దక్షిణ పశ్చిమ కవి సమ్మేళనంకు కవి, రచయిత, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిసోడియా విభిన్న కవితల సారాంశాన్ని వివరిస్తూ మనుషులందరూ ఒకేలా ఉన్నప్పుడు భిన్న మతాలకు వేర్వేరుగా దేవుడు ఎందుకు ఉన్నాడన్నారు. ఆచార వ్యవహారాల్లో మతం పేరుతో ఉన్న అంతరాలు, భేధాలు ఎందుకున్నాయని ప్రశ్నించారు. హిందూ,ముస్లిం వ్యక్తులు ఆరాధనకు వేరు వేరు మందిరాలకు వెళ్తారు కాని మధుశాలకు మాత్రం కలిసే వెళతారని ఒకే విధమైన గ్లాసులో ఒకే బార్ మధ్యం సేవిస్తారంటూ హరి వంశరాయ్ బచ్చన్ చెప్పిన కవితను ఉదహరించారు. మనిషిని మనిషిగా చూడకుండా, ఒకరాయిని దేవుడు అని చెప్పటం, ఆరాయిని చూసి భయపడటం ఏమిటి? అని ఒక కవిగా ప్రశ్నించారు. మత గ్రంధాలను దేవుడు రాయలేదని, అందుకే అవి సత్య దూరంగా ఉన్నాయని వాటిని మనలాంటి మనుషులే రాసి శాసనాలుగా చెబుతున్నారని రచయితగా తన తన భావజాలాన్ని వెల్లడించారు. దీనివల్ల కొందరి మనోభావాలు దెబ్బతింటున్నాయని సిసోదియా వివరించారు.

## మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

**మత్స్య శాఖ మంత్రి అచ్చన్నాయుడు**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో జనవరి 3 ప్రభాతవార్త** మత్స్యవృత్తి చేస్తూ జీవనోపాధి కోల్పోయిన వారికి ఓఎన్జిసి ద్వారా నష్టపోయిన రైతులకు ఈరోజు 23,450 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 63,250 రూపాయల చొప్పున మొత్తం 148 కోట్ల 37 లక్షల 18,500 రూపాయల నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పసు సమర్థత, మత్స్య శాఖ మంత్రివర్యులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్చార్జ్ మంత్రి వర్యులు కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు. శుక్రవారం తాళ్లరేవు మండలం కోరంగి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా , కాకినాడ జిల్లాలోని మత్స్యకారులు ఓఎన్జిసి పైప్ లైన్ వల్ల నష్టపోయిన వారికి నష్టపరిహారం ఓఎన్జిసి సంస్థ నుండి చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు . మత్స్యకారులను అన్ని విధాల ఆదుకునేందుకు ఈ ప్రభుత్వం ముందుం టుందని ఆయన తెలిపారు. మన రాష్ట్రంలో సుమారు 950 కిలోమీటర్ల కోస్టల్ ప్రాంతం ఉందని ఆ ప్రాంతంలో అనువైనచోట్ల ఆర్బర్లు, జెట్టీలు, ల్యాండింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే సహాయాన్ని పదివేలనుండి 20 వేల రూపాయలకు పెంచింది.అది ఏప్రిల్ ఒకటిన 20 వేల జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## నగదు రహిత చికిత్సల్లో హైబ్రిడ్ విధానం1.43కోట్ల కుటుంబాలకు లబ్ధి

**- వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్**



**సచివాలయం,జనవరి 3,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ ఎక్కడికి పోలేదని ఎన్టీఆర్ వైద్యసేవ పేరుతో మరింత మెరుగైన వైద్యసేవలు అందించేలా రూపాంతరం చెందినట్లు ఆరోగ్య శాఖమంత్రి సత ్యకుమార్ యాదవ్ స ్పష్టం చేశారు.ఏప్రిల్1 నుంచి నగదు రహిత చికిత్సల్లో హైబ్రిడ్ విధానం అమలువుతుందన్నారు.దీంతో 1.43కోట్ల కుటుంబాల్లో 4.30కోట్ల మంది పేదలకు ఉచితంగా రూ.25లక్షలవరకు వైద్యసాయం అందుతుందదన్నారు.వెలగపూడి లోని ఏపి సచివాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడినమంత్రి,హైబ్రిడ్ విధానంలో బీమా,కేంద్రప్రభుత్వం ఆయుష్మాన్ భారత్,రాష్ట్రంలోని ఎన్టీఆర్ వైద్య సేవ అనుసంధానం అవుతాయని తెలిపారు.హైబ్రిడ్ మెడల్ వల్ల రూ.2.5లక్షలోపు ఉచిత వైద్యసేవలు ఉండవని,పేదలకు అందించే వైద్యసేవను ట్రస్ట్ మోడల్ నుంచి ఇన్సూరెన్స మోడల్‌లోకి మారుస్తున్నట్లు జరుగుతున్న ప్రచారంలో నిజంల లేదని మంత్రి సత్యకుమార్ చెపా ్రరు.రూ.2.5లక్షల్లోపు క్లెయిమ్స్ కోసం బీమా పద్దతిలో కి మారాలని నిర్ణయించినట్లు తెలిపారు.రాష్ట్రంలోని 61లక్షల కుటుంబాలకు ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ.5లక్షల వరకు వైద్యసేవ అందుతుంది కాబట్టి దాన్ని అనుసంధానం చేసుకుంటూ రూ.2.5లక్షల నుంచి రూ.25లక్షల వైద్యసేవల ఖర్చును ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ భరించేలా నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

## దుర్గమ్మ సేవలో ఎంపి డికె అరుణ



డికె అరుణ దంపతులకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జనవరి 3, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారిని శుక్రవారం మెహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణదర్శించుకున్నారు. ఎంపి దుర్గమ్మ దర్శనం చేసుకున్న తరువాత దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను డిప్యూటి ఇఒ ఎం రత్నరాజు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,01,116 లను విరాళంగా మచిలీపట్నంకు చెందిన కృష్ణా డిటెక్టివ్, భారతిదేవి దంపతులు శుక్రవారం ఇఒ కె రామచంద్రమోహన్ కు అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - అద్భుతంగా నృత్యనీరాజనం : దుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం జరిగిన నృత్యనీరాజనం భక్తులను అలరించింది. విజయవాడకు చెందిన శ్రీ నాట్యవేద ఆర్ట్స్ అకాడమి ఆచార్యులు మసనం లలితాదేవి నేతృత్వంలో 25 మంది శిష్యబృందం పాల్గొని తాండవ నృత్యకరి, పలుకే బంగారుమాయెనా, శృంగార లహరి, వందే వాణి భవానీ, స్వరజతి, లింగాష్టకం, అదివో అల్లదివో, థిల్లానా లకు తమ కూచిపూడి నృత్యశైలితో అద్భుత ప్రదర్శనలిచ్చారు.

## సావిత్రిబాయి పూలేకు జగన్ నివాళి



**విజయవాడ,జనవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమెకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నివాళులర్పించారు.విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి, బాలికా విద్య ఉద్యమానికి పునాది వేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలేగారు.అని ఆయన తన “ఎక్స్” ఖాతాలో పోస్టు చేసారు.ఆమె పోరాటాలను, సేవలను స్మరించుకుంటూ సావిత్రిబాయిగారి జయంతి సందర్భంగా నివాళుల అర్పిస్తున్నానన్నారు.తమ ప్రభుత్వం బాలికా విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడమే కాకుండా,వారిలో ఆత్మస్థయిర్యం నిలిపిందన్నారు.



## 7 నుంచి ఏపీఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ

**ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్**

వివరాలు 8లో..

# ప్రధాని మోడీకి ఘన స్వాగతం పలకాలి

## పార్లమెంటు సభ్యులు సి.ఎం. రమేష్ విజ్ఞప్తి



**అనకాపల్లి, జనవరి, 03, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లాలో అనేక భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడానికి ఈనెల 8వ తేదీన వ తేదీన విశాఖపట్నం నరేంద్ర మోడీ కి ఘన స్వాగతం పలకాలని ఆయన పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేయాలని అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు సీఎం రమేష్ విజ్ఞప్తి శుక్రవారం కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన శాసనసభ్యులతో కలిసి పాల్గొన్నారు. విలేఖరుల సమావేశంలో పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అనుకూలమని, పెట్టుబడుదారులు జిల్లాలో పెట్టుబడులు పెట్టుటకు ఆశక్తిచూపుతున్నారని తెలిపారు. జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. పధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో డబుల్ ఇంజను సర్కారు నడుస్తున్నదని, పరిశ్రమలు, విద్యాసంస్థలు స్థాపన, రైల్వే ప్రోజెక్టులు, రోడ్లు నిర్మాణాలతో జిల్లా స్వరూపం మారనున్నదని తెలిపారు. జిల్లాలో సుమారు రెండు లక్షల కోట్ల రూపాయలతో నిర్మించునున్న పరిశ్రమలకు ప్రదానమంత్రి శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనకాపల్లి, యలమంచిలి, పాయకరావుపేట నియోజకవర్గాలలో పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని, మాడుగుల, చోడవరం, నర్సీపట్నం నియోజకవర్గాలలో కూడా పరిశ్రమలు స్థాపనకు ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట సంవత్సరకాలంలో గోదావరి ఎడమ కాలువద్వారా గోదావరి జలాలు వస్తాయని తెలిపారు. జిల్లాలో అదనంగా యలమంచిలి, మాడుగులలో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు, మాడుగులలో ఇంజనీరింగు యూనివర్శిటీకి స్థాపనకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాను జాతీయ రహదారుల నిర్మాణం ద్వారా అనుసందానం చేయనున్నట్లు

- మిగిలింది 8లో..



# డ్వాక్రా రుణాలపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమీక్ష



**నర్సీపట్నం జనవరి, 03, ప్రభాతవార్త**

వెలుగు విభాగం అధికారులు బ్యాంకర్లతో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డ్వాక్రా గ్రూపులు సభ్యులు తీసుకుంటున్న రుణాలు వారికి ఎంతవరకు ఉపయోగకరంగా ఉంటున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. మహిళలను ఆర్థికవేత్తలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. నియోజవర్గంలోని మండలాల్లో ఎన్ని గ్రూపులు ఉన్నాయి, వారు తీసుకున్న రుణాలు సక్రమంగా

మిగిలింది 8లో..

# 'పది'లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

**వెనుకబడిన సబ్జెక్టుపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి**

**ప్రతి సోమవారం విద్యా ప్రగతి పై సమీక్ష - జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



**అనకాపల్లి, జనవరి, 03, ప్రభాతవార్త**

జిల్లాలో పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్య%శీ%గా ఇప్పటి నుంచే కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో విద్యాశాఖ కు సంబందించి జిల్లా స్థాయి, డివిజన్, మండలం స్థాయి అధికారులతో పదవ తరగతి పరీక్షల్లో శతశాతం లక్ష్యం పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగు పరచడం, నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యాలను సాధించడం పై చక్కటి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకి బోధన విషయములో నిరక్ష్యం వహించే ఉపాధ్యాయులు, అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి రోజు ఆయా మండలం విద్యా శాఖ అధికారులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పర్యవేక్షణ, హాజరు పక్కాగా నిర్వహించాలన్నారు. ప్రతి రోజు ఉపాధ్యాయులు సమయానికి 5 నామిషాలు ముందుగానే వుండాలన్నారు. స్టూడెంట్స్ ఆధార్ అప్డేషన్, పాఠశాలల పర్యవేక్షణ, టీచర్స్, స్టూడెంట్స్ హాజరు, ఎఫ్ 1, ఎఫ్ 2, మార్క్ అప్డేషన్, మధ్యాహ్నం భోజనం పథకం వంటి అంశాల పై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి సోమవారం విద్యా ప్రగతి పై సమీక్షలు నిర్వహిస్తామని చెప్పారు, లక్ష్య

మిగిలింది 8లో..

## ప్రధాని పర్యటన విజయవంతానికి

# పటిష్ట ఏర్పాట్లు

- ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో ఇన్‌ఛార్జి మంత్రి వీరాంజనేయ స్వామి సమీక్ష




**విశాఖపట్నం, జనవరి, 03, ప్రభాతవార్త**

భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 8వ విశాఖకు వస్తున్న నేపథ్యంలో ఆయన పర్యటనకు పటిష్ట ఏర్పాటు చేయాలని, ఇందుకు అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని జిల్లా ఇన్ ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సూచించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేసే నిమిత్తం ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయ కర్త పెందుర్తి వెంకటేశ్ తో కలిసి శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ మీటింగు హాలులో అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చాక దేశ ప్రధాని మొట్టమొదటి సారిగా రాష్ట్రానికి విచ్చేస్తున్నారని, మనందరికీ ఇదొక మంచి అవకాశమని పేర్కొన్నారు. అందరూ సమన్వయంతో వ్యవహరించి ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి సుమారు రెండు లక్షల మంది ప్రజలు కార్యక్రమంలో పాల్గొనున్నారని ఆ మేరకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు ఎక్కడ పార్క్ చేయాలి, ఏ జిల్లా నుంచి వచ్చిన వాహనాలు ఏ పార్కింగ్ ప్రాంతానికి చేరుకోవాలో ముందుగానే సమాచారం తెలపాలని, ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. పార్కింగ్ ఏరియాల్లో సీసీటీవీ కెమెరాలు, విద్యుత్ సదుపాయం కల్పించాలన్నారు. రియల్ టైం లొకేషన్ సమాచారం ఉండేలా సీసీటీవీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రధాన వేదిక వద్ద, రోడ్ షో జరిగే ప్రాంతాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, తాగునీటి సదుపాయం కల్పించాలని చెప్పారు. అధికారులకు ప్రజా ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. సమావేశంలో భాగంగా ప్రధాని కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఇప్పటి వరకు చేపట్టిన చర్యల గురించి, ప్రధాని పర్యటన షెడ్యూల్ గురించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వివరించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు, భద్రతాపరమైన చర్యల గురించి సీపీ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. జిల్లా ప్రతినిధులు పర్యటన విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.

**రాష్ట్రాభివృద్ధికి కేంద్రం ఎనలేని సహకారం**

రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అందిస్తున్న సహకారం

మిగిలింది 8లో..

# తాగునీటి సమస్య తలెత్తకుండా చూడండి

## అధికారులకు సూచించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం జనవరి, 03, ప్రభాతవార్త**

రాబోయే వేసవిలో త్రాగునీరు ఎద్దడి సమస్యలు ఎదురుకాకుండా చర్యలు చేపట్టాలని శాసనసభ స్పీకర్ అయన్నా పాత్రుడు రూరల్ వాటర్ సప్లై డి.ఈ ఈ.ఈలతో శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలలో పైప్‌లైన్లు, బోరు మోటార్లు సజావుగా పని చేయాలని, ఎక్కడైనా మరమ్మత్తుల అవసరం ఉంటే వాటిని వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా, నీటి ఎద్దడి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి, తగిన ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. రాబోయే వేసవిలో ప్రతి గ్రామానికి త్రాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ డి ఈ ఈ శ్రీ ఎమ్. జై రామ్, మండల ఏఈ లు పాల్గొన్నారు.

# ఎవాంటెల్‌తో గీతం అవగాహన ఒప్పందం



**విశాఖపట్నం, జనవరి, 03, ప్రభాతవార్త**

అంతరిక్షం, దేశ రక్షణ, కమ్యూనికేషన్ రంగాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేస్తున్న ప్రముఖ సంస్థ ఎవాంటెల్ తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శుక్రవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు సమక్షంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ ఎవాంటెల్ సంస్థ ఉపాధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్ అవగాహన ఒప్పందాలను మార్చుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఎమ్‌టెక్‌లో సిగ్నల్ ప్రాసెసింగ్ మరియు కమ్యూనికేషన్ పై ప్రత్యేక కోర్సును 2025 విద్యా సంవత్సరం నుంచి నిర్వహించనున్నది. ఈ కోర్సులో చేరి ప్రతిభ కనబరిచె విద్యార్థులకు ప్రతి నెల 25 వేల రూపాయల స్టైఫండ్ తోపాటు కోర్సు పూర్తి చేసిన అనంతరం ఎవాంటెల్ సంస్థలో రూ. 9 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు.

ఈ సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో యుజిసి, ఎఐసిటిఇ అనుమతులతో వివిధ ఇంజనీరింగ్ కోర్సులను తాము నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మానవ వనరులకు శిక్షణ ఇవ్వడానికి ఏటా సిలబస్‌లో కొత్త అంశాలను చేర్చుతున్నామని వెల్లడిరచారు. పరిశ్రమలు విద్యా సంస్థల మధ్య పరస్పర సహకారం అవసరమని పేర్కొన్నారు. ఎవాంటెల్ సంస్థ ఉపాధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ సిగ్నల్ ప్రాసెసింగ్, కమ్యూనికేషన్ రంగంలో బోధన, పరిశోధనలకు గీతం విశ్వవిద్యాలయానికి తమ సహకారం అందిస్తామన్నారు.

కార్యక్రమంలో గీతం అకడమిక్ ఎఫైర్స్ డీన్ ప్రొఫెసర్ రాధిక, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజి డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్ర ప్రసాద్ , అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ కామేశ్వరరావు, డాక్టర్ జి.వి.కె.శర్మ, ఇఇసిఇ విభాగం సీనియర్ ప్రొఫెసర్‌లు పాల్గొన్నారు.

## 7 నుంచి ఏపీఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ

### ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్

విశాఖపట్నం, జనవరి, 03, ప్రభాతవార్త

2025-26 ఆర్థిక సంవత్సరానికి అమలు చేయనున్న విద్యుత్ చార్జీల ప్రతిపాదనలపై జనవరి ఏడు, ఎనిమిది, పది తేదీల్లో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు విద్యుత్ పంపిణీ సంస్థలు ఏపీఈఆర్సీకి సమర్పించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదిక(ఎఆర్ఆర్)పై ఏడు, ఎనిమిది తేదీల్లో విజయవాడ బృందావన్ కాలనీ లోని 'ఏ' కన్వెన్షన్ సెంటర్ నుంచి, పదవ తేదీన కర్నూలు ఏపీఈఆర్సీ కార్యాలయంలో ప్రతీ రోజు ఉదయం 10.30 గంటల నుంచి ఒంటిగంట వరకు నేరుగానూ, రెండు గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణలో వినియోగదారులు, అభ్యంతరదారులు తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఈఆర్సీ అధికారులతో పాటు ఆంధ్రప్రదేశ్ ఇంధనశాఖ, ఏపీట్రాన్స్కో, ఏపీజెన్కో, ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఏపీఈఆర్సీ చైర్మన్ (ఇన్ ఛార్జ్ ) ఠాకూర్ రామసింగ్ ఆధ్వర్యంలో జరిగే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అభిప్రాయాలు చెప్పదలుచుకున్నవారు తమ సమీప విద్యుత్ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయం(ఎస్ఈ ఆఫీస్) లేదా డివిజన్ కార్యాలయం(ఈఈ ఆఫీస్) ద్వారా పాల్గొని అభిప్రాయాలు తెలియజేయవచ్చున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏపీఈఆర్సీ రాష్ట్రవ్యాప్తంగా మూడు విద్యుత్ పంపిణీ సంస్థల కార్పొరేట్, సర్కిల్, డివిజన్ కార్యాలయాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాక్ పబ్లిక్ హియరింగ్ నిర్వహించారని తెలిపారు.

## కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిసిన ఏపీ హోంమంత్రి అనిత



నక్కపల్లి, జనవరి, 03, ప్రభాతవార్త

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దిరామయ్యను తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మన రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తామని చంద్రబాబు ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే . ఇప్పటికే కర్ణాటకలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకం అమల్లో ఉంది. ఆ రాష్ట్రంలో ఈ పథకం అమలు జరుగుతున్న తీరుతురులను తెలుసుకునేందుకు చంద్రబాబు నాయుడు ఒక సబ్ కమిటీని కూడా నిర్మించిన సంగతి తెలిసిందే అందులో భాగంగా హోం మంత్రి అనిత కర్ణాటకలో పర్యటించారు. ఆ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులను ఈ సబ్ కమిటీ కలిసి వివరాలు తెలుసుకున్నారు.

## చందకలో యువకుడి అదృశ్యం

ఆనందపురం, జనవరి, 03, ప్రభాతవార్త



మండలంలోని చందక పంచాయితి యడ్లవారి కళ్ళాలులో యువకుడు అదృశ్యమైనట్టు శుక్రవారం ఆనందపురం పోలీసులకు ఫిర్యాదు అందింది. వివరాలు ఇలా ఉన్నాయి. యడ్ల వారి కళ్ళాలకు చెందిన తడ్డి వెంకట రావు లారీ డ్రైవర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మద్యానికి బానిసైన ఆయన గత కొంత కాలంగా మానసికంగా ఇబ్బంది పడుతున్నాడు. ఇదిలా ఉండగా శుక్రవారం తెల్లవారు జామున నిద్రనుంచి లేచి బహిర్భూమికి వెళ్ళాడు. కానీ ఎంతకూ తిరిగి ఇంటికి రాక పోవడంతో భార్య కుమారి ఆ విషయాన్ని బంధువులకు తెలిపింది. దీంతో అన్ని ప్రాంతాలలో వెదికినా వెంకట రావు ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో కుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ చింతా వాసునాయుడు లేదు మూడు చేశారు. హెచ్ సి గాంధీ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## గీతంలో షోర్ ఫెస్ట్ 25 ప్రారంభం

### గీతం డీమ్డ్



విశాఖపట్నం, జనవరి, 03, ప్రభాతవార్త

విశ్వవిద్యాలయం వేదికగా శుక్రవారం యువజనోత్సవాన్ని జి వి ఎమ్ సి కమిషనర్ డి వి రమణమూర్తి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. షోర్ ఫెస్ట్ 25 పేరుతో జరుగుతున్న ఈ యువజనోత్సవంలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఐఐటి, ఎన్ఐటిల నుంచి పరిశోధకలు యువ ఇంజనీర్లు పెద్దఎత్తున హాజరయ్యారు. విద్యార్థులు వివిధ రాష్ట్రాల సంస్కృతులను ప్రతిబింబించే వస్త్ర ధారణతో ఈ ఉత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే వివిధ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విదేశి విద్యార్థులు సహితం ఉత్సహంగా తరలి వచ్చారు. గీతంలోని బాలయోగి కళాప్రాంగణంలో ఈ ఉత్సవాలను గీతం ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు ప్రారంబించి మాట్లాడుతూ యువతలో నైపుణ్యాలను వెలికితీయడానికి నిర్వహిస్తున్న ఈ యువ సమ్మేళనం విజయవంతం కావలన్న ఆకాంక్షను వ్యక్తం చేసారు. ఈ యముజనోత్సవంలో పరిశ్రమలలు విద్యాలయాల మధ్య మెరుగైన సంబంధాల ద్వారా నూతన ఆవిష్కరణలు సాధ్యపడతాయన్నారు. ఈకార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ విద్యార్థి విభాగం డీన్ ప్రొఫెసర్ కె బాలాకుమార్ విద్యార్థి విభాగం డైరెక్టర్ రీమా చౌదరి స్పోర్ట్స్ డైరెక్టర్ విజయకుమార్ గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ రీమా చౌదరి స్పోర్ట్స్ డైరక్టర్ రాధిక గీతం మానవ వనరుల విభాగం అధిపతి జి వి సత్యనారాయణ గీతం ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన సంగీత నృత్య కార్యక్రమాలతో గీతం పండుగ వాతావరణంతో సంతరించుకుంది.

## బిగ్ టీవీ డేస్ ప్రకటించిన సామ్‌సంగ్ ఇండియా

విశాఖపట్నం, జనవరి, 03, ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్ నూతన సంవత్సరం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తమ బిగ్ టీవీ డేస్ ఆఫర్ ను తీసుకువచ్చింది. ఎన్ఈడీ క్యూఎల్ఈడి , 4కే యుహెచ్డి టీవీ మోడల్‌లతో సహా దాని ప్రీమియం బిగ్ స్క్రీన్ టీవీలపై ఆకర్షణీయమబ్కెన డీల్‌లను అందిస్తోంది. ఈ ఆఫర్ జనవరి 3నుంచి జనవరి 31 వరకు అందుబాటులో ఉంటుంది. తమ హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనుభవాన్ని మెరుగుపరచుకోవాలని చూస్తున్న వినియోగదారుల రూ. 204,990 విలువైన ఉచిత సామ్‌సంగ్ టివిలు ఎంపిక చేసిన కొనుగోళ్లతో గరిష్టంగా రూ. 99,990విలువైన సౌండ్‌బార్‌లతో సహా అద్భుతమైన ఆఫర్ ల నుంచి ప్రయోజనం పొందవచ్చు కస్టమర్‌లు గరిష్టంగా 20శాతం క్యాష్‌బ్యాక్ జీరో డౌన్‌పేమెంట్ గరిష్టంగా 30 నెలల కాలవ్యవధితో ఈఎంఐ అవకాశాలను కూడా పొందవచ్చు

## సామాన్య భక్తులకు పెద్ద పేట

### ఉత్తర ద్వార, ప్రత్యేక దర్శనం టికెట్ 500

### తెల్లవారుజామున 5:00 నుండి 10:30 గంటల వరకు

### వి ఐ పి లకు మాత్రమే సింహాద్రినాధుని అంతరాలయ దర్శనాలు

సింహాచలం, ప్రభాతవార్త



దేశంలోనే ప్రముఖ దేవాలయాల్లో ఒకటేనా శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి ద్వారా దర్శనం పదవ తేదీ న భక్తులందరికీ దర్శన భాగ్యం కల్పించడానికి సన్న హాలు చేస్తున్నామని ఈవో త్రినాథరావు తెలిపారు. వేలాది మంది భక్తులు భక్తులు తరలివచ్చే వైకుంఠ దర్శనానికి సంబంధించి ఇప్పటికే అన్ని ప్రభుత్వ శాఖలతో మాసం ఏర్పాటు చేసి చర్చించడం జరిగిందన్నారు. 9వ తేదీ అర్ధరాత్రి నుండి పూజాధి కార్యక్రమాలు జరుగుతాయని, తెల్లవారుజామున సుమారు నాలుగున్నర గంటల సమయంలో ఆలయంలో ఉత్తర ఉత్తర ద్వారంలో అనువంశిక ధర్మకర్త ల కుటుంబానికి తొలి దర్శనం కల్పించడం జరుగుతుందని ఈ ఓ త్రినాధరావు తెలియజేశారు. ఉదయం 5 గంటల నుండి 10.30 గంటల వరకు ఉత్తర దూరంలో సోమవారం భక్తులకు దర్శించుకుని ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా 500 రూపాయల టికెట్లు, 300 రూపాయలు, వంద రూపాయలు తీసుకొని స్వామి వారి దర్శనం చేసుకోవచ్చని అని అన్నారు. ప్రోటో కాల్ పరిధిలోకి వచ్చే వారికి ప్రత్యేకంగా గ్యాలరీ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆరోజు అంతరాలయ దర్శనం లు విఐపి లకు మాత్రమే అని అన్నారు. ఆరోజు భక్తులకు ఉచితంగా పొంగలి ప్రసాదాన్ని అందజేస్తామని, రాత్రి 7:00 తర్వాత భక్తులు దర్శనాల లభించమని అన్నారు. 6 గంటల నుండి కొండపైకి వచ్చే వాహనములను నిలిపివేస్తాము అని అన్నారు. సమావేశంలో ఏఈవోలు రమణమూర్తి, ఆనంద్ కుమార్, సూపరెంటెంట్ విక్రమ్ , పి ఆర్ ఓ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు



పద్మనాభం, జనవరి, 03, ప్రభాతవార్త

భారతదేశంలో ప్రముఖ సంఘసంస్కర్త సావిత్రీబాయి పూలే 195 వ జయంతి వేడుకలను పద్మనాభం గ్రామంలో శుక్రవారం మండల బి.జె.పి.అధ్యక్షురాలు తమటపు నాగమణి ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా బి.జె.పి.వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్ తో పాటు నాగమణి, సీనియర్ నాయకులు ఉప్పాడ అప్పారావు పలువురు నాయకులు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. .ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పాలూరి కృష్ణారావు మాజీ అధ్యక్షుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### విశాఖ సెంటర్ జైల్లో

## మరోసారి సెల్‌ఫోన్ కలకలం

### నర్మదా బ్లాక్ లో లభ్యమైన కీప్యాడ్ ఫోన్

ఆరిలోవ, జనవరి, 03, ప్రభాతవార్త

విశాఖ కేంద్ర కారాగారం నిత్యం వార్తలకు వేదికగా మారుతుంది. జైల్లోకి కొత్త అధికారులు రావడం.. ఉన్నతాధికారులు సూచనలు మేరకు భద్రత పెంచడంతో జైల్లో నిఘా పెరిగింది. దీంతో జైలు సూపరింటెండెంట్ ఎం. మహేష్ బాబు జైలు భద్రతపై ఉక్కుపాదం వేసి తన సిబ్బందితో కలిసి అణువణువు పర్యవేక్షిస్తున్నారు. పర్యవేక్షణలో భాగంగా శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ప్రతి బ్లాక్ కు వెళ్లి తనిఖీలు నిర్వహించగా మరోసారి సెల్ఫోన్ లభ్యమయ్యింది. నర్మదా బ్లాక్ లో కీప్యాడ్ ఫోన్ దొరకడంతో జైలు శాఖ అధికారులు కంగుతిన్నారు. ఇంతటి కట్టుదిట్టమైన భద్రతలో కూడా సెల్ ఫోన్లు దొరుకుతున్నాయి అంటే .. ఇంకా జైల్లో ఎన్ని సెల్ ఫోన్లు ఉన్నాయో అని జైలు అధికారులు ఆలోచనలో పడుతున్నారు. అయితే ఓ రిమాండ్ ఖైదీ (రౌడీ షీటర్ ) సెల్ఫోన్ గా గుర్తించి ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసినట్లు సమాచారం .

## సెబీ వద్ద ఎ వన్ స్టీల్స్ ఇండియా డీఆర్ హెచ్పీ దాఖలు

ఆరిలోవ, జనవరి, 03, ప్రభాతవార్త

దక్షిణ భారతదేశంలో ఐదుగురు ఉక్కు ఉత్పత్తిదారులు 10 ఉక్కు ఉత్పత్తులు మరియు పారిశ్రామిక ఉత్పత్తులను తయారు చేస్తున్న ఏకైక కంపెనీ ఏ ఒన్ స్టీల్స్ ఇండియా లిమిటెడ్ తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డి ఆర్ హెచ్ పి)ని మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ("సెబి")లో ఫైల్ చేసింది. కంపెనీ ఈక్విటీ షేర్ల ఆఫర్ ద్వారా (ఒక్కొక్కటి ముఖ విలువ రూ.10) ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌ల ద్వారా రూ.65,000 లక్షల రూ.650 కోట్లు వరకు నిధులను సేకరించాలని యోచిస్తోంది. మొత్తం ఆఫర్ పరిమాణంలో రూ. 60,000 లక్షల వరకు రూ. 600 కోట్లు ("తాజా ఇష్యు") ఈక్విటీ షేర్‌ల తాజా ఇష్యు ఉంటుంది. రూ.5000 లక్షలు రూ.50 కోట్లు ("ఆఫర్) విక్రయించే వాటాదారుల ద్వారా అమ్మకానికి ఆఫర్ అమ్మకానికి"). ఏ వన్ స్టీల్స్ ఇండియా రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ద్వారా అందించబడే ఈక్విటీ షేర్లను బీ ఎస్ ఈ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఎన్ఎస్ఇ లో జాబితా చేయాలని ప్రతిపాదించబడింది.

## ఆడపిల్లల విద్యాభివృద్ధికి కృషి చెసిన సావిత్రీబాయి పూలే



జగదాంబ, జనవరి, 03, ప్రభాతవార్త

కుల వివక్షత పై పోరాటం చేసినవారిలో సావిత్రిభాయ్ పూలే దంపతులు ముందు వరసలో ఉన్నారని చెప్పడం లో అతిశయోక్తి లేదని మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొల్లమాల అప్పారావు అన్నారు. ఆయన కార్యాలయంలో సావిత్రిభాయ్ పూలే చిత్ర పఠానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సావిత్రిభాయ్ పూలే ఆడపిల్లలు చదువు కోసం ఎన్నో అవమానాలు ఎదురుకొని మహిళలకు తానే ఉపాధ్యాయినిగా ఎంతో కృషి చేసారన్నారు. ఆమె విద్యావేత్త, మంచి కవయిత్రి అని కొనియాడారు. ఆమె కుల వివక్ష బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఎన్నో రచనలు చేసారని, "కావ్యపూల్" అనే సంపుటి ఆమె రచనలో నుండి జాలువారిందే. అందులోని కవితలు సమాజంలో కులాలకు అతీతంగా అందరు విద్య హక్కు కలిగి ఉండాలానే భావాలతో రాసినవవేనని కొనియాడారు. సావిత్రిభాయ్ తనకి జరిగిన అవమానలను పట్టించుకోకుండా ఆడపిల్లల చదువుకోసం పోరాడారన్నారు. అప్పటి ఆర్థిక సంక్షోభంలో సహితం 2000 మంది చిన్నారులకు ఆహారం పెట్టి తన గొప్ప మానవత్వాన్ని చాటుకున్న సావిత్రిభాయ్ పూలే. ఎంతో మందికి వచ్చిన ప్లేగ్ వ్యాది నుంచి కాపాడిని ఆమె చివరికి ఆ వ్యాధి తోనే ప్రాణాలు విడిచారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో మహిళా కన్వీనర్ గొల్లమాల మీనా దళిత సేన నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## 85వ వార్డు సమస్యలపై జీవీఎంసీ కమిషనర్‌కి వినతి

### 85వ వార్డు ఇంచార్జి కార్పొరేటర్ ఇల్లపు ప్రసాద్



అగనంపూడి, జనవరి, 03, ప్రభాతవార్త

జీవీఎంసీ కమిషనర్ పి సంపత్‌కుమార్ ని ఇల్లపు ప్రసాద్ వార్డు ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ 85వ వార్డు టిడిపి ఇన్చార్జ్ గంతకోరు అప్పారావు టిడిపి తెలుగు యువత అధ్యక్షులు బండారు చందు రమేష్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి అనంతరం ఇల్లపు ప్రసాద్ పెదమడక సూది కొండ చుట్టూ ఉన్న ఇందిరనగర్ బొర్రమాంబ ఉప్పర కాలనీ సాయినగర్ ప్రాంతాల్లో పైపులైను వేసి మంచినీటి కొళాయిలు వెయ్యాలని ఫార్మాసిటీ కాలనీ నివాస ప్రాంత వాసులకు స్మశానా నిర్మాణముకు నిధులు కేటాయించాలని అగనంపూడి జాతీయ రహదారి సిగ్నల్ పాయింట్ నుంచి దువ్వాడ రైల్వే స్టేషన్ వరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కొండయ్యవలస గ్రామం రామాలయ ప్రాంగణంలో ఉన్న మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని పెదమడక దానబోయినపాలెం బొర్రమాంబ గెడ్డపై బ్రిడ్జి విస్తరణ చేయాలని దొంకాడ నుంచి, కొండయ్యపాలస పెదమడక దిబ్బపాలెం రోడ్లు విస్తరణ చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ విషయంపై కమిషనర్ సంపత్‌కుమార్ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవెన్యూ సదస్సు



విశాఖపట్నం, జనవరి, 03, ప్రభాతవార్త

ప్రజల సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు వేదిక అవుతున్నాయని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. దక్షిణ నియోజకవర్గంలో అనేక చోట్ల రెవెన్యూ సదస్సులు ద్వారా అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయని అన్నారు. ప్రజలందరికీ మంచి పాలన అందజేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు జేజేలు పలుకుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేట్ సాదిక్ గారు, కూటమి వార్డ్ అధ్యక్షులు, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం అదే ప్రాంతానికి చెందిన చింతకాయల వెంకటేష్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రెండు లక్షల పదహారు వేల రూపాయలను చెక్కును వంశీకృష్ణ శ్రీనివాస్ అందజేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, కూటమి అధ్యక్షులు, పార్టీ నేతలు పాల్గొన్నారు

## పీఎం కిసాన్ పథకం నిధులు పెంపుపై బిజెపి నాయకుల సంబరాలు



ఆనందపురం, జనవరి, 03, ప్రభాతవార్త

పీఎం.కిసాన్ నిధులు పెంపు పట్ల బి జె పి నాయకులు సంబరాలు జరుపుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెల్లంకి బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విశాఖ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పి.వి.వి.ప్రసాద రావు పట్నాయక్ మాట్లాడుతూ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద రైతులకు ఇవ్వబడుతున్న రూ.6 వేల నుంచి రూ.10వేల రూపాయలకు పెంచిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు ఎంతో మేలు చేశారని చెప్పారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు మాట్లాడుతూ రైతుల కోసం భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల లో పీఎం కిసాన్ సమ్మాన్ నిది పథకం భారతదేశంలో ప్రతి రైతు కుటుంబానికి ఉపయోగపడు తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి పొట్నూరు వెంకట కృష్ణారావు, మండల పార్టీ అధ్యక్షురాలు పిల్లా విజయ, మాజీ అధ్యక్షులు మీసాల రామునాయుడు, జిల్లా కిసాన్ మోర్చ నాయకులు పేర్రాజు, అనిల్ రాజు, నాయకులు బోర శ్రీను, డి.పి.జె.ఎస్.వి.రత్నం, నిమ్మకాయల అప్పలరాజు,ఉప్పాడ శివ పాల్గొన్నారు.

## జిల్లా టిడిపి కార్యాలయంలో ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి




విశాఖపట్నం, జనవరి, 03, ప్రభాతవార్త

జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ సెల్ ఆధ్వర్యంలో సావిత్రి బాయ్ పూలే జయంతి శుక్రవారం ఘనంగా జరిగింది. ఆమె చిత్రపటానికి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పొలమర శెట్టి శ్రీనివాసరావు, బి సి సెల్ చైర్మన్ తమ్మిన విజయ్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. స్త్రీల విద్య అభివృద్ధికి కృషి చేసిన తొలితర మహిళ ఉద్యమకారిణి అని కొనియాడారు.

## పాఠశాలలో అన్యమత పూజల ఆరోపణలపై విచారణ



ఆనందపురం, జనవరి, 03, ప్రభాతవార్త

మండలంలోని భీమన్నదొర పాలెం ప్రభుత్వ పాఠశాలలో అన్యమత పూజల నిర్వహించారన్న ఆరోపణలపై శుక్రవారం అధికారులు విచారణ జరిపారు. ఎంఈవో-2 గంగరాజు విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను విశారించారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో మాట్లాడి వివరాలను నమోదు చేశారు. నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారికి సమర్పిస్తామని ఎంఈఓ గంగరాజు తెలిపారు.

## భువనేశ్వరి దేవికి 5న అదివాస మహోత్సవం

జగదాంబ, జనవరి, 03, ప్రభాతవార్త



యాతపాలెం గ్రామం ఆరిపాక పంచాయతి మణిపురంలో ఓం భువనేశ్వరి సంస్థన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన శ్రీ భువనేశ్వరి దేవి అమ్మవారికి తెల్ల జిల్లెడు పత్రితో అదివాస మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు శ్రీ భువనేశ్వరి దేవి ఆరాధన పీఠం నిర్వాహకులు మురళి కృష్ణ తెలిపారు. అదివాస మహోత్సవాన్ని హాజరయ్యే భక్తులు అమ్మవారికి మంగళ స్నానం దివ్య పంచామృతాలతో పాలు తదితర కర్పూరాది సుగంధి ద్రావ్యాలతో పూజలు నిర్వహించవచ్చు. అమ్మవారికి చీర జాకెట్టు పండ్లు పువ్వులు పసుపు కుంకుమ తదితర పూజ సామగ్రి తొ పూజల్లో పాల్గొనాలని నిర్వాహకులు మురళి కృష్ణ తెలిపారు.

## పెందుర్తి లో భారీగా పట్టుబడ్డ గంజాయి

పెందుర్తి, జనవరి, 03, ప్రభాతవార్త



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్నముసిడివాడ గ్రామంలో వుడా కాలనీలో ముగ్గురు వ్యక్తులు వినయ్ కుమార్ మిశ్రా, యోగేష్ చౌదరి, షేక్ జిలాని, నివాసం ఉంటున్నారు, వినయ్ కుమార్ మిశ్రా ఈ మధ్యకాలంలో గంజాయి కేసులో అరెస్టై జైలు నుండి ఈ మధ్య కాలంలోనే బయటకు వచ్చాడు, అయితే వినయ్ కుమార్ మిశ్రా జైల్లో ఉంటుండగా ఇతర గంజాయి కేసుల్లో పట్టుబడ్డ వేరే ఖైదీల దగ్గర నుండి కొంత సమాచారం రాబట్టుకొని జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత తన దగ్గర ఉన్న సమాచారంతో ఒరిస్సాలో గంజాయి కొని తీసుకొచ్చి వుడా కాలనీ లో ఉంటున్న ఇంట్లో మూటలు కట్టి హైదరాబాదు తరలించడానికి సిద్ధమయ్యాడు, అయితే జైలు నుంచి వచ్చిన ఖైదీల మీద పోలీసులు నిగాపెట్టడంతో వారి కదలికలను గుర్తించి, అనుమానాస్పదంగా సంచరిస్తున్న వినయ్ కుమార్ మిశ్రను అదుపులోనికి తీసుకొని ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో, పోలీసులకు అనుమానం వచ్చి తను ఉంటున్న ఇంటిని సోదా చేయగా హైదరాబాద్ తరలించడానికి సిద్ధంగా ఉంచుకున్న రెండు మూటలను విప్పి చూడగా అందులో గంజాయి ఉండడంతో వినయ్ కుమార్ మిశ్రా అతనితోపాటు ఉన్న ఇద్దరు వ్యక్తులకు కూడా సంబంధం ఉన్నట్టు ప్రాథమిక ఆధారాలు సేకరించి షేక్ జిలాని, యోగేష్ చౌదరిని పోలీసులు అరెస్టు చేశారు, సుమారుగా 235 కిలోలు గంజాయిని స్వాధీనం చేసుకున్నామని పెందుర్తి సీఐ సతీష్ చెప్పారు,

మొదటి పేజీ నుంచి

## ప్రధాని మోడీకి ఘన స్వాగతం పలకాలి

పార్లమెంటు సభ్యులు తెలిపారు. విశాఖపట్నం నుండి పాడేరుకు 16వ నంబరు జాతీయ రహదారిని అనుసంధానం చేస్తూ రోడ్డు నిర్మాణం, తుని నుండి విజయనగరం జిల్లాను కలుపుతూ నర్సీపట్నం మాడుగుల, చోడవరం మీదుగా జాతీయ రహదారి నిర్మాణం, పోర్టులను అనుసంధానం చేస్తూ సముద్ర తీరంలో రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించడం సమర్పించామని చెప్పారు. అనకాపల్లి నుండి రాజమండ్రి నాలుగువరుసలు రోడ్డు ఆరు వరుసలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అమృతపురం నుండి షీలానగర్ రోడ్డు పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ జిల్లాలో స్థాపించనున్న రెండు పరిశ్రమలు స్థాపన ద్వారా సుమారు ఇరవై అయిదువేల మందికి ఉపాధి కలుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయం, స్పోర్ట్స్ కాంప్లెక్స్, రోడ్లు నిర్మాణం ద్వారా అభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో శాసనసభ్యులు బండారు సత్యనారాయమూర్తి, అర్బన్ పైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంటు కార్పొరేషను చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, రోడ్డు డెవలప్మెంటు కార్పొరేషను చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, కొప్పులవెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషను చైర్మన్ పి.వి.జి. కుమార్, దాడి రత్నాకర్ పాల్గొన్నారు.

మంత్రికి ఘనమైన ఆత్మీయ స్వాగతం పలకాలని మంత్రి వీరాంజనేయ స్వామి సూచించారు. ఇప్పటికే పలు ప్రాజెక్టుల సాకారంలో తోడ్పాటు అందిస్తున్న కేంద్రం ఈ నెల 8వ తేదీన జరిగే కార్యక్రమం నుంచి సుమారు రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడితో కూడిన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని మంత్రి పేర్కొన్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో మంత్రుల కమిటీని కూడా నియమించామని, ఈ నెల 5వ తేదీన ఆ బృందం జిల్లాలో పర్యటించి ఏర్పాట్లను సమీక్షిస్తుందని తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి ఇదొక సువర్ణావకాశమని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. అందరం సమన్వయంతో వ్యవహరించి ప్రధాని పర్యటనను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు. సమావేశం అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో ముఖ్యమంత్రి కార్యక్రమాల నిర్వహణ సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్, ప్రభుత్వ విప్ లు గణబాబు, వేపాడ చిరంజీవి రావు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, జీవీఎంసీ కమిషన్ పి. సంపత్ కుమార్, వివిధ విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా రుణాలపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమీక్ష

చెల్లిస్తున్నారా? అని బ్యాంకర్స్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రూప్ సభ్యులు తీసుకున్న రుణాలు వారికి ఆదాయం వచ్చేలా చిన్న తరహా పరిశ్రమలు పెట్టడానికి ప్రోత్సహించాలని అన్నారు. సభ్యులకు సబ్బులు, షాంపులు, క్యాండిల్స్, పసుపు పొడి వంటి వివిధ ఉత్పత్తుల తయారీపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ పరిశ్రమలలో తయారుచేసిన వస్తువులను బ్రాండింగ్ చేసి, ఆన్లైన్ ద్వారా మరియు సూపర్ మార్కెట్లలో అమ్మే విధంగా ప్రోత్సాహం అందించాలని అన్నారు. వెలుగు విభాగం, బ్యాంకర్లు సమన్వయంతో డ్వాక్రా గ్రూప్ సంఘాలను ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సూచనలు ఇచ్చారు. ఈ సమావేశం లో వెలుగు ఏరియా కో ఆర్డినేటర్, ఏ పి ఎమ్ లు, నాలుగు మండలాల ఎస్ బి ఐ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## 'పది'లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

సాధనలో వెనుకబడినవారిపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ఆగష్టు నెల నుంచి ఇప్పటి వరకు వారి ప్రగతి నివేదికలు సమర్పించాలన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఫలితాలు సాధించే దిశగా లక్ష్యలను నిర్దేశించుకొని పాఠ్యంశాల్లో వెనుకబడిన విద్యార్థులపై ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు దృష్టి సాటించాలన్నారు.బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, పాఠశాలలకు రాని విద్యార్థులపై దృష్టి సారించి అధికారులు పాఠశాలలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఆధార్ వివరాలు పోర్టల్ అప్లోడ్ చెయ్యాలని, తద్వారా డ్రాప్ అవుట్ అయిన వారి గుర్తించగలమని అన్నారు. డ్రాప్ అవుట్ గుర్తించే విషయంలో మరింత సమర్థవంతంగా పనితీరు మెరుగు పరుచుకోవాలని స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలు లో శుభ్రత కు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. సిసి కెమెరాలు, వాట్సాప్ ద్వారా ఎప్పటికప్పుడు స్కూలు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం అమలు పర్యవేక్షణ చేస్తానని జిల్లా కలెక్టర్ కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు.

## ప్రధాని పర్యటన విజయవంతానికి పటిష్ట ఏర్పాట్లు

మరువలేనిదని దానికి కృతజ్ఞతగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు ప్రధాన

## గజవాహనంపై గోకులనందనుడు



నక్కపల్లి, జనవరి 3, ప్రభాతవార్త

ఉపమాక క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలు సందర్భంగా స్వామివారి తిరువీధి సేవలు ప్రతిరోజూ కనుల పండువగా జరుగుతున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున కొండపై ఉన్న స్వామివారి మూల విరాట్‌కు, కింద ఆలయంలో ఉన్న క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామికి ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, శేషాచార్యులు, శ్రీనివాసాచార్యులు భాగవతం సాయి గోపాలాచార్యులు, నందూరి రాజగోపాలాచార్యులు నిత్య హెూమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇత్తడి గజ వాహనంపై ఉభయదేవేరులతో కూడిన స్వామి వారి ఉత్సవ మూర్తులను, పల్లకిలో గోదాదేవి అమ్మవారిని అలంకరించి మాడవీధులలో మంగళ వాయిద్యాల నడుమ ఊరేగించారు. అనేకమంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తుల గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. జ్ఞాన ప్రమోద్, పవన్ కుమార్, ఆలయ ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావు, తాతాజీ కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

## సావిత్రీబాయి పూలే జన్మదిన వేడుకలు



నక్కపల్లి, జనవరి 3, ప్రభాతవార్త

ఎస్ రాయవరం మండలం పెద్దగుమ్ము లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పూల మాల అలంకరించి, వారికి నివాళులర్పించి జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయిని సుబ్రహ్మణ్యేశ్వరి మాట్లాడుతూ ఆడపిల్ల చదువు చదువు అవనికే వెలుగు అని చదువు మాత్రమే ఈ ప్రపంచాన్ని మార్చగలదు అని, సత్యశోధక్ సమాజ్ ద్వారా ఆనాటి కాలంలో మహిళలు ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించారని సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, మహిళా ఉపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సభలు



మాకవరపాలెం, జనవరి 3, ప్రభాతవార్త

రైతులకు చెందిన భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు ఎంతో ఉపయోగపడతాయని డిప్యూటీ తహశీల్దార్( సర్వే) కృష్ణమూర్తి అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని మల్లవరం గ్రామ సభ జరిగింది. మల్లవరం గ్రామంలో జరిగిన రెవెన్యూ సభలో సమస్యలపై రైతులు దరఖాస్తులు అందజేశారు. స్థానిక టిడిపి నాయకులు ఏం.రామచంద్రరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెవిన్యూ గ్రామ సభలను రైతులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిటి కృష్ణమూర్తి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఉన్న రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు గ్రామ సభ ఎంతగానో దోహద పడుతుందన్నారు. ప్రధానంగా వారసత్వంగా సంక్రమించిన భూములు, ఆన్లైన్ సమస్య, అన్నదమ్ములు పంపకాలు తదితర భూ సమస్యలు రైతుల నుంచి సేకరించిన అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలించడం జరుగుతుందన్నారు. భూ సమస్యలు తక్షణ పరిష్కారంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉన్నతాధికారుల సూచనలతో అతి తక్కువ సమయంలోనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వజ్రగడ, మల్లవరం గ్రామ రెవెన్యూ అధికారి చిరంజీవి, వీఆర్వోలు, సాంబశివరావు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి వర్చువల్ కార్యక్రమం విజయవంతంపై ఆర్డిఓ చర్చ..



నక్కపల్లి, జనవరి 3, ప్రభాతవార్త

ఈనెల ఎనిమిదో తేదీన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవ కార్యక్ర మంలో విశాఖ వస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాజయ్యపేట- బోయ పాడు రహదారి మార్గంలో ఏర్పాటు వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థల పరిశీలన శుక్రవారం సాయంత్రం ఆర్డీవో వివి రమణ, మండల స్థాయి అధికారులతో కలిసి పరిశీలన చేశారు. ఈ వర్చువల్ కార్యక్రమానికి సంబంధించి సుమారు 4000 మంది జన సమీకరణ జరుగుతుందని ఉద్దేశంతో అందుకు సంబంధించిన వేదిక ప్రధానమంత్రి ప్రసంగాన్ని వీక్షించేందుకు సంబంధించిన ఏర్పాట్లు పరిశీలన చేశారు. సభ వేదిక్కు ప్రజలు వచ్చే మార్గం తదితర ఏర్పాటుకు సంబంధించి సంబంధిత మండల స్థాయి అధికారులతో చర్చించారు. ముందుగా తహశీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో వివి రమణ తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తి, ఎండిఓ దెందు కూరు సీతా రామరాజు, ఏపీఎం శ్రీనివాసరావు, ఇన్చార్జి ఇఓపిఆర్డి మజ్జి శ్రీనివాసరావు, ఏపీఐఐసీ అధికా రులతో పాటు మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌లతో చర్చించారు. ఏర్పాట్లకు సంబంధించి రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో జరిగే ఏర్పాట్లు విషయమై అధికారులతో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడారు. ఆర్ ఐ కన్నబాబు ఉన్నారు.



## అంగన్వాడీలో సావిత్రీబాయి పూలే జయంతి



గొలుగొండ, జనవరి 3, ప్రభాతవార్త

పప్పుశెట్టిపాలెం అంగన్వాడీ కేంద్రంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే ఆదర్శంగా పిల్లలకు తల్లిదండ్రులే మొదటిగా ఉపాధ్యా యులుగా క్రమశిక్షణ నేర్పాలి అన్నారు. విద్యార్థిలు, యువకులు డ్రగ్స్‌కి అలవాటు చేసుకోవడం భావితరాలకు మంచిది కాదన్నారు. తద్వారా ఎన్నో అరాచకాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి!!! సిపిఐ జిల్లా సమితి సభ్యులు జి.రాధాకృష్ణ కుల మతాల చిచ్చులు పక్కనపెట్టి మానవాళి అంతా ఒకటే అని సావిత్రిబాయి పూలే ఆదర్శం కావాలి అన్నారు. భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి, అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి నన్ను కొనియాడారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభిం చారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసారు. సమాజంలోని కులతత్వం, పురుషాధి కృత ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి. సావిత్రి బాయి పూలే 194వజయంతిని పురస్కరించుకొని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఏ.ఐ.వై.ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు జి.రాధాకృష్ణ కుమార్తె అభిజ్ఞ శ్రీ పుట్టినరోజు వేడుక అంగన్వాడి బాలల మధ్యలో భారతదేశ సంఘ సంస్కర్త ఎన్నో సేవలందించిన సావిత్రిబాయి పూలే జయంతి రోజు నా కుమార్తె పుట్టినరోజు చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. సచివాలయం అంగన్వాడి సిబ్బంది శ్యామ్ కుమారి, జ్యోతి, రామలక్ష్మి, భారతి, సిహెచ్ చిన్నారి,లక్ష్మి, వార్డ్ మెంబర్ కుంచా లక్ష్మి పిల్లలు పాల్గొన్నారు.

## ఆక్రమణలు తొలగించాలి..



గొలుగొండ, జనవరి 3, ప్రభాతవార్త

పాకలపాడు రెవెన్యూలో ఆక్రమణకు గురైన భూములను స్వాధీనం చేసుకో వాలని రెవెన్యూ సదస్సులో స్థానిక స్థానిక కూటమి నాయ కులు ఫిర్యాదు చేశారు. శుక్రవారం నిర్వ హించిన రెవెన్యూ సదస్సులో తాహశీల్దార్ శ్రీనివాసరావుకు పాకులపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కామిరెడ్డి రామన్న ఆధ్వర్యంలో ఓటమి నాయకులు కలిసి ఫిర్యాదు అందజేశారు. చెరువులు, బంజర భూములు, గడ్డా పోరంబోకు భూములను పలువురు ఆక్రమించుకున్నారని దించి స్వాధీనం చేసుకొని ప్రభుత్వం ఆధీనంలో ఉంచాలని ఫిర్యాదుల పేర్కొన్నారు. రెవెన్యూ పరిధిలో ఉన్న భూ సమస్యలను ప్రాధా న్యత క్రమంలో పరిష్కారం చేయాలని కోరారు. అనంతరం రైతులు వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరిం చారు. రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు ఉంటే పరిష్కారం చేసుకోవాలని ఈ సందర్భంగా తాహశీల్దార్ రైతులకు సూచించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో డిప్యూటీ తాహశీల్దార్ చైన్లు, మండల సర్వే సత్యనారాయణ, ఆర్ఐలు కొండబాబు, నాగరాజు, రీ సర్వే డిటి కొండబాబు, వీఆర్వో, రెవెన్యూ సహాయక సిబ్బంది, స్థానిక రైతులు నాయకులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



చోడవరం, జనవరి 3, ప్రభాతవార్త

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం యూనిట్స్ వుమన్ ఎం పవర్ కమిటీ వారి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి వైస్ ప్రిన్సిపాల్ ఐవివి సత్యవతి ఉమెన్ ఎంపవర్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ మంగమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వము జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడాలని ప్రకటించారని వైస్ ప్రిన్సిపాల్ సత్యవతి తెలియజేశారు. సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకుని మెలగాలని ఉద్బోధించారు. డాక్టర్ మంగమ్మ మాట్లాడుతూ ప్రతి స్త్రీ చదువుకున్న యెడల వారి జీవితాన్ని దేశాన్ని బాగుపరచడానికి అవకా శం కలుగుతుందన్నారు. డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం ఎన్నో అవమా నాలను అడ్డంకులను ఎదుర్కొనే సమాజ సేవ కొరకు వారి జీవితాన్ని అంగీతం చేశారని తెలియజేశారు. డాక్టర్ సూర్యవతి మాట్లాడుతూ సావిత్రిబాయి విద్యని బోధించడానికి వచ్చేటప్పుడు బురద చల్లారని, ఆ బురద తోనే బాలికల యొక్క వారి జీవితాన్ని తీర్చిదిద్దాలని తెలియజేశారు. డాక్టర్ పిచ్చమ్మ మాట్లాడుతూ చదువు పొందిన స్త్రీ ఇంటిని చక్కదిద్దగలరని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ టీం ప్రోగ్రాం ఆఫీసర్స్ డి మాల్యాద్రి, వి అప్పలనాయుడు, హెచ్ సుధీర్, ఎస్ఎం రఫీద్దీన్, డా.మల్లిబాబు, డాక్టర్ నారాయణ మూర్తి, డాక్టర్ కృష్ణారావు, జి వెంకటేష్, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు భవన నిర్మాణ కార్మికులకు సకాలంలో అందించాలి..



నక్కపల్లి, జనవరి 3, ప్రభాతవార్త

మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మి కులకు ప్రభుత్వం సకాలంలో అన్ని పథకాలు వర్తింపు చేయాలని కార్మిక సంఘం నాయ కులు కోరారు. మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో కార్మిక శాఖ అధికారి ఎన్.వెంకటేశ్వరావు జారీ చేసిన గుర్తుంపు కార్డులను పంపిణీ చేశారు. కార్మికుల సమావేశంలో అధ్యక్షులు కొల్నాటి తాతాజీ, కార్యదర్శి అల్లాడ కొండబాబు సమక్షంలో అందజేశారు ఫస్ట్ లైన్లో పంపిణీ అని వచ్చింది అనుకో రెండు రోజులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన గుర్తుంపు కార్డులు ప్రతి ఒక్కరు రెన్యూవల్ చేయించుకోవాలని అలాగే కార్డులు లేనివారు నూతనంగా నమోదు చేసుకోవాలి అని దీనివల్ల అనేక ప్రభుత్వ పథకాలు లబ్ధి చేకూరుతుందని అన్నారు. అలాగే ప్రమాదవశాత్తు ఎలాంటి ప్రమాదం సంభవించిన కార్మికులుకు పది లక్షలు రూపాయలు బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుంది అని అలాగే నిర్మాణ కార్మికులు ఆడపిల్లలు వివాహం అనంతరం మొదటి కాన్పుకు, రెండవ కాన్పుకు కూడా ప్రభుత్వం నుండి సాయం అందుతుంది అని దీనికి కార్మిక శాఖ అధికారిని సంప్రదించి నమోదు చేసుకుని వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. సంఘ సభ్యులు పాల్గొన్నారు.




## దివంగత సావిత్రీ బాయి పూలే సేవలు చిరస్మరణీయం

పాయకరావుపేట జనవరి 3, ప్రభాతవార్త



బీసీల ఆశా జ్యోతి, భారత దేశంలో మొట్ట మొదటి మహిళా అక్షరాస్యరాలు, తొలి మహిళా ఉపాధ్యాయు రాలు, దేశంలో తొలి స్త్రీ విద్యాలయ స్థాపకులు దివం గత సావిత్రి భాయి పూలే సేవలు చిరస్మరణీయమని అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ దోమాడ సుందర రావు అన్నారు. పాయక రావుపేట, తుని జంట నగరాల్లో ఆమె 194వ జయంతి వేడుకలు అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, బీసీ సంఘం నాయకులు దోమాడ సుంద రావు సహా బీసీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సుందర రావు,బీసీ ఐక్యవేదిక వర్కింగ్ కమిటీ సభ్యులు గొర్ల వెంకట రమణ, తుని పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మాచవరపు బాబ్జి సహా బీసీ సంఘాల నేతలు పలువురు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సుందరరావు మాట్లాడుతూ బీసీల ఆశా జ్యోతి, విద్యావేత్త, గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో అంతా నడుచుకోవాలన్నారు. పూలే దేశోద్ధారణకు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు.నిమ్న వర్గాల, వెనుకబడిన, దళిత ఆడ పిల్లలకు ఆమె చేపట్టిన విద్యాభోధన అనన్య ప్రశంసనీయమన్నారు. నిమ్న వర్గాల బాలికలకు విద్య నేర్పించాలనే పూలే చిత్తశుద్ధి ముందు ఇతరులు చేసే దుష్ట కార్యక్రమాలన్నీ ఒడిపోయాయన్నారు. వర్ణ వ్యవస్థకుల అహంకారం అధికంగా ఉన్న ఆ నాటి సమాజంలో సాంఘిక సమానత్వ సాధన,స్త్రీ విద్య వ్యాప్తి కోసం సావిత్రి భాయి పూలే చేస్తున్న కార్యక్రమాలలో ఫాతిమా షేక్ తన సంపూర్ణ సహకారం అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.సావిత్రి భాయి తన భర్త అడుగు జాడలలో నడిచి ప్రధా నంగా శూద్రుల స్త్రీ విద్యా వికాసానికి ఆమె చేసిన కృషి అమోఘం అన్నారు.దళితులు సహా నిమ్న వర్గాల అభ్యున్నతి ఒక్క విద్యా వికాసంపైనే ఆధారపడి ఉన్నదన్న సత్య శోధనను దివంగత మహిళా ఉద్దారకులు సావిత్రి భాయి పూలే విశ్వసించారని అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు దోమాడ సుందర్రావు తెలిపారు. బిసి సంఘాల నాయకులు, విద్యావేత్తలు,ప్రజా ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## జీవధార్ రక్తదాన శిబిరానికి పలువురికి ఆహ్వానాలు




చోడవరం, జనవరి 3, ప్రభాతవార్త

చోడవరంలో ఈ నెల ఐదున సి.డి.వి.ఎం కమ్యూనిటీ సద్భావ టీం ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న జీవధార రక్తదాన శిబిరానికి ఆహ్వానం పలుకుతూ 11వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో న్యాయమూర్తులు, న్యాయవాదులకు గురువారం ఆహ్వానం అందజేశారు. జడ్పీ గర్ల్స్ హై స్కూల్‌లో పాఠశాల హెచ్.ఎం.లు స్కూల్ కమిటీ చైర్మన్ లకు, యువతకు రక్తదాన శిబిరం ఆహ్వానాలు అందజేశారు. రక్తదానం మరొకరికి ప్రాణదానమని, రక్తదానం ప్రాముఖ్యతను పలువురికి అవగాహన కల్పిస్తూ, యువత ఉద్యోగులు, వాణిజ్య వ్యాపారులకు ఆహ్వానాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సి.డి.వి.ఎం కమ్యూనిటీ వ్యవస్థాపకుడు కొప్పాక రాజేష్, సద్భావ టీం సభ్యులు ఉప్పల రజిని తదితరులు పాల్గొన్నారు. అలాగే మాడుగుల శ్రీ విశాఖ గ్రామీణ బ్యాంక్‌లో కూడా సద్భావ టీం సభ్యుడు పుట్టా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బ్యాంక్ సిబ్బందికి, ఖాతా దారులకి రక్త దానం పై అవగాహన కల్పించి సహకరించాలని కోరారు.

## ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు



చోడవరం, జనవరి 3, ప్రభాతవార్త

చోడవరం జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. మిడ్ డే మీల్, సేనిటేషను కార్మికులు, స్కూలు ఉపాధ్యాయులు, హెచ్ఎం రామి రెడ్డి ఆధ్వ ర్యంలో నివాళులర్పించారు. అణగారిన వర్గాల కోసం మహిళల కోసం సావిత్రిబాయి పూలే చేసిన త్యాగా లను స్మరించుకున్నారు. హెచ్ఎం మిడ్డే మిల్క్ కార్మికులు శానిటేషన్ కార్మికులు అందరూ పాల్గొ న్నారు. మిడ్ డే మీల్ రాష్ట్ర అధ్యక్షులు వరలక్ష్మి, మండల నాయకులు బుచ్చి రాజమ్మ అలాగే సానిటేషన్ కార్మికుల యూనియన్ మండల నాయకురాలు దేవి, ఉమా, హెచ్ఎం రామి రెడ్డి, అమ్మాజీ, రమణా పాల్గొన్నారు.

## ఇటువంటి సైనికులు చూసి గర్వంగా ఉంది : రెడ్డి వరహాలు

నక్కపల్లి, జనవరి 3, ప్రభాతవార్త




భారత సైన్యంలో ఇటువంటి సైని కులు వారు చేసిన సేవలను భారత దేశం కోసం ప్రాణాలను సైతం పణం గా పెట్టి ముందడుగు వేసిన ధైర్యానికి సెల్యూట్ అంటూ సిపాయి కన్నారావు చూసి గర్వంగా ఉందని సర్పంచ్ రెడ్డి వరహాలు అన్నారు. భారత సైన్యంలో సిపాయిగా చేరి సుబేదారిగా ఉంటూ పదవీ విరమణ చేసిన సందర్భంగా మండలంలోని న్యాయంపూడి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి వరహాలు ఘనంగా సత్కరించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం గ్రామంలో అనేక మంది యువకులకు తను భారత సైన్యం లో చేరిన విధానం చేరుకున్న గమ్యస్థానాలపై శిక్షణ ఇవ్వాలని ఆ విధంగా అనేక మందిని పంపించాలని సూచించారు. పదవి విరమణ పొంది గ్రామానికి చేరుకున్న ఆయనకు గ్రామస్తులు స్వాగతం పలికి సత్కరించారు.

## మీకోసంకు హాజరు కాకపోతే షోకాజ్ నోటీస్

పాడేరు,జనవరి3,ప్రభాతవార్త



: ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి.ఆర్. ఓ.కె.పద్మలతతో కలసి వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 52 వినతులను స్వీకరించారు. జిల్లా అధికారులు కొంత మంది మీకోసం కార్యక్రమానికి హాజరు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ముందస్తు అనుమతి లేకుండా మీకోసంకు శాఖాధికారులు గైరుహాజరైతే షోకాజ్ నోటీస్ జారీ చేస్తామని హెచ్చరించారు. పదే పదే పునరావృ తమవుతున్న ఫిర్యాదులు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అధికారులతో మాట్లాడి పునరావృతమవుతున్న ఫిర్యాదులపై తీసారు. హుకుంపేట మండలం గూడ సర్పంచ్ కంబిడి సరోజిని కుమారి లకేపుట్టు గ్రామంలో ఇళ్లు లేని పేదలకు ఇళ్లు మంజూరు చేయాలని, గ్రామాలో సిసి రోడ్లు నిర్మించాలని వినతి పత్రంలో కోరారు. పంచాయతీ రాజ్ ఇ ఇ టి. కొండయ్య పడాల్, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ.రమేష్ కుమార్ రావు, ఐసిడి ఎస్ పి.డి. ఎన్. సూర్య లక్ష్మి, జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ బాషా, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం.హేమలత, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ జవహార్ కుమార్, జిల్లా ఖజానాధికారి ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

## మైనర్లకు హెూటల్స్ గదులు కేటాయించ వద్దు..

పాడేరు,జనవరి3, ప్రభాతవార్త



పర్యాటక ప్రాంతాలలో హెూటల్ యజమానులు అప్రమత్తంగా ఉండాలని, పాడేరు ఐటిడి ఏ పరిధిలోని హోటళ్లు, రిసార్టులలో మైనర్ బాల బాలికలకు గదులు కేటాయించవద్దని ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలియజేసారు. అపరిచితులు పట్ల ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. హెూటళ్లు, రిసార్టులలో మైర్లకు గదులు కేటాయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొ న్నారు. మైనర్లకు హెూటళ్లలో గదులు కేటాయించడం చట్టరీత్యా నేరమని అటువంటి సంఘటనలు జరిగితే సంబంధిత హెూటళ్లు, రిసార్టుల నిర్వహకు లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమ్మాయిలు, అబ్బాయిలు కలిసి వచ్చినా ఒంటరిగా వచ్చినా ఏజెన్సీలోని హెూటళ్లు యజమానులు గదులు కేటాయించకూడదని సూచించారు. తలిదం డ్రులతో కలసి వస్తే పూర్తి వివరాలను సేకరించి గదులు కేటాయించాలని పేర్కొన్నారు. హెూటల్ గదుల కోసం వచ్చే వారికి గదులు ఇచ్చే ముందు వారి పూర్తి వివరాలు, ఆధార్ కార్డులు వివరాలు తీసుకుని సక్రమంగా ఉన్నాయని ధృవీకరించుకున్న అనంతరం గదులు కేటాయించాలన్నారు. బాల బాలికలు గదుల కోసం ఆశ్రయిస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాలని చెప్పారు. హెూటళ్లు, రిసార్టులలో మైనర్లకు గదులు లేవని నోటీసు బోర్డులో పెట్టాలన్నారు. నిబంధనలు అతిక్రమించకుండా హెూటల్ కార్యక్రమాలులు నిర్వహించాలని సూచించారు.

## రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బోరాగం శ్రీనివాసరావును కలిసిన కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,జనవరి3,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బోరాగం శ్రీనివాసరావు పాడేరు విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పుష్పగుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జీసీసీ కాఫీ రైతులకు ట్రైకర్ ద్వారా పాల్పింగ్ మిషన్ పంపిణి చేసేలా చూడాలని అలాగే రైతులకు డ్రైయింగ్ ప్లాట్ ఫామ్ పంపిణి చేయాలనీ ట్రైకర్ ద్వారా రైతులకు లబ్ది చేకూరెలా చూడాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోరగా ట్రైకర్ చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ రైతులకు అందించే విధంగా చూస్తానని అన్నారు. జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు,ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం,క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్, టీడీపీ నాయకులు మురళి, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శవంతులు సావిత్రి బాయి పూలే

డుంబ్రిగుడ రూరల్, జనవరి 3, ప్రభాతవార్త



మహిళా హక్కులు, సంఘాల బలోపేతానికి సావిత్రి బాయి పూలే చేసిన కృషియే ఆమె ఆదర్శవంతులుగా నిలిచారని మండల విద్యాశాఖ అధికారి సుందర్రావు అన్నారు. మండలంలోని కండ్రుం ప్రాథమికొన్నత పాంశాలలో సాయిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఆ పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులను అర్పించారు. మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయినిగా ఎదిగిన ఆమె సంఘ సంస్కర్తగా సేవలు అందిం చడం అభినందనీయమన్నారు. ఆమె స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో చిన్నారులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. సరియవలస పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జలంధర్ సమక్షంలో చిన్నారులు నివాళులను అర్పించారు. ఉపాధ్యాయులు సంజీవరావు, శ్రీరాం, బాలకృష్ణ సీఆర్పీలు నాగేంద్ర, సింహబలుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీసా చట్టం పటిష్టంగా అమలు చేస్తాం..

పాడేరు,జనవరి3,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు మెజర్ పంచాయతీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి అధ్యక్షతన శుక్రవారం పీసా కమిటి ఎన్నికల గ్రామ సభ నిర్వహించారు.ఈ ఎన్నికలో పీసా కమిటి ఉపాధ్యక్షులుగా సల్లా రామకృష్ణ, కార్యదర్శిగా కిల్లో రాధాకృష్ణ నాయుడులను పాడేరు ఓటర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ప్రధానోపాధ్యాయులు జివివి ప్రసాద్ వ్యవహరించారు.

## ప్రశాంతంగా జరిగిన పిసా ఎన్నికలు

హుకుంపేట, జనవరి 3, ప్రభాతవార్త



మండల కేంద్రమగు హుకుంపేట, డి.చింతల వీధి గ్రామంలో పీసా కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగిందని ఎన్నికల అధికారి కొట్ల గుల్లింహా చలం నాయుడు తెలిపారు. సచివాలయం సిబ్బంది నరేష్ (టిఎ) సర్వేయర్ గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పిసా ఎన్నికల్లో హుకుంపేట, డి చింతల వీధి గ్రామాలకు గాను అధ్యక్షులుగా మజ్జి నాగమణి, బిడికి గణేశ్వరరావు కార్యదర్శులుగా కొసుల గోవింద్, వీర్రాజులు ఎన్నికయ్యారు. ఎన్నికలు సజావుగా జరగినందుకు సహకరించిన స్థానిక నాయకులు వైస్ ప్రెసిడెంట్ గోవిందరావు, వార్డ్ మెంబర్ వెంకట్, భాస్కర్, అన్నపూర్ణ మరియు పంచాయతీ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు పాంగి అనిల్, తాపుల కృష్ణారావు, వర్తక సంఘ నాయకులు ప్రవీణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా సాగిన పీసా కమిటీ ఎన్నికలు

గూడెంకొత్తవీధి, జనవరి 3, ప్రభాతవార్త



మండలంలో పీసా కమిటీ ఎన్నికలు సజావుగా సాగాయి. ఎన్నికల అధికారులు ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో జీకేవీధి పంచాయితీ పరిధిలో కుంకుంపూడి అంటి తోమలు సంకాడ పంచాయితీ పరిధిలో నిమ్మలపాలెం దామనపల్లి పంచాయితీ కట్టుపల్లి గ్రామంలో నిర్వహించిన పీసా కమిటీ ఎన్నికల్లో పలువురు ఉపాధ్యక్షులుగా కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో పీసా చట్టం అమలుకు సహకరిస్తామని తమకు అప్పగించిన బాధ్యతను సమగ్రవంతంగా నిర్వహిస్తామన్నారు. గిరిజన ప్రాంత హక్కులకై పోరాడుతూ పీసా కమిటీ ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతామన్నారు. బాధ్యతతో తమను ఎన్నుకున్నందుకు అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ పీసా కమిటీ లక్ష్యాలను కాపాడుతామన్నారు. వివాదాలకు తావు లేకుండా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సహకరించిన అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నికల నిర్వహణ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.మరో రెండు మూడు రోజులు నిర్వహించు పీసా కమిటీ ఎన్నికలకు సహకరించాలని కోరారు.

## గంజాయి కేసులో ఇద్దరికి 10 యేళ్లు కఠిన కారాగార శిక్ష

పాడేరు,జనవరి3,ప్రభాతవార్త

గంజాయి కేసులో ఇద్దరు ముద్దాయిలకు 10సం..లు కఠిన కారాగార శిక్ష, లక్ష రూపాయలు జరిమానా చోడవరం 9వ అడిషనల్ సెషన్స్ కోర్టు జడ్జి తీర్పు వెల్లడించినట్లు అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండలం, అనంతగిరి పోలీస్ స్టేషన్ ఎదురుగా వాహనాల తనిఖీలు 2013 డిసెంబర్ 3వ నిర్వహిస్తుండగా అరకు వ్యాలీ మండలం బొండం గ్రామానికి చెందిన పంచాది సునీల్ కుమార్, గొల్లోరి వీరాస్వామి అనే యువకులు ఆర్టీసీ బస్సులో గంజాయి రవాణా చేస్తున్నట్లు ముందస్తు సమాచారంతో అనంతగిరి ఎస్ఐ ఎల్.రామకృష్ణ బస్సును తనిఖీ చేస్తుండగా పై నిందితులు పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా ఇద్దర్ని పట్టుకొని ప్రశ్నించగా ఇద్దరు వద్ద చేరో బ్యాగులో 10 కేజీలు మొత్తం 20 కేజీలు గంజాయి స్వాధీనం చేసుకొని ఇద్దర్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించి అనంతరం ఇద్దరు నిందితులపై కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో కోర్టులో వాదోపవాదనలు అనంతరం 9వ అడిషనల్ సెషన్స్ జడ్జి కోర్టు న్యాయమూర్తి కె.రత్న కుమార్ ఇద్దరు నిందితులకు 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్షతో పాటు లక్ష రూపాయలు జరిమానా విధించారని జరిమానా కట్టని యెడల మరో రెండున్నర సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించాలని తీర్పు జడ్జి వెల్లడించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా కోర్టులో కేసు ట్రైల్ కు ఇన్‌చార్జ్ గా ఉన్న వెంకట్రావు ను,ఎస్ఐ రామకృష్ణ,పోలీస్ సిబ్బందిని,కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందిని, సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరిచిన సిబ్బంది అధికారులను ఎస్పీ అమిత్ బర్దర్ అభినందించారు.

## భూమి సమస్యలపై రెవెన్యూ సదస్సులు : ఎం.పి.టి.సి కరకా రమణ

మోతుగూడెం, డిసెంబరు 3, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా బొడ్డగండి పంచాయతీ పరిధిలో గల మంగంపాడు బచ్చులూరు గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన రెవెన్యూ సదస్సులు మండల డిప్యూటీ తహశీల్దార్ వారి ఆధ్వర్యంలో జరిగాయి. ముఖ్యఅతిధిగా స్థానిక ఎంపీటీసీ కరకా వెంకటరమణ విచ్చేసారు. ఆయన మాట్లాడుతూ గడి చిన 5 ఏళ్లుగా ప్రజలు అనేక భూ సమస్యలతో ఇబ్బంది పడ్డారన్నారు. గత వైస్సార్సీపీ ప్రభుత్వం వాటిని ఏమి పట్టించుకోలేదు కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజల చెందిన భూముల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా 45 రోజులు పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహించేలా చర్యలు చేపట్టిందన్నారు. ఈ సదస్సుల ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారం కోసం అధికారులు కృషి చేయాలని ప్రభుత్వం ఆదేశించిదని ప్రజలకు తెలిపారు. సర్పంచ్ కుమారి వేమ సంధ్యారాణి వార్డ్ మెంబెర్లు నీలాపు సత్యనారాయణ వెంకట్రావు గ్రామ పెద్దలు అబ్బాయిరెడ్డి కొర్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బోరాగం శ్రీనివాసరావును కలిసిన జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, సర్పంచ్

పాడేరు,జనవరి3,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బోరాగం శ్రీనివాసరావు పాడేరు పర్యటించిన పీఎంఆర్‌సి అతిథి గృహంలో జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, బకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, టీడీపీ నాయకులు మురళి తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి సత్కరించారు.

## పోలవరం నిర్వాసితులపై ప్రత్యేక దృష్టి..

రంపచోడవరం, జనవరి 3, ప్రభాతవార్త



పోలవరం నిర్వాసితుల సమస్యల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీషదేవి పేర్కొన్నారు. రంపచోడవరం ఆర్పి రెసిడెన్సీలో శుక్రవారం ఆమె పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని సమస్యలపై పరిష్కార దిశగా ముందుకు సాగు తున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో అసెంబ్లీ సమా వేశాల్లో పోలవరం నిర్వాసితుల సమ స్యలపై వివరించడం జరిగిందని దీనికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వాసితుల సమస్య లపై సానుకూలంగా స్పందించి సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నటువంటి బిల్లులను మంజూరు చేయ డానికి చర్యలు తీసు కున్నారని తెలిపారు. ఈరోజు దేవీపట్నం మండలంలో 567 కుటుంబాలకు, రూ.3745.86 లక్షల నిధులు మంజూరు చేసి వారికి బ్యాంకు ఖాతాకు మళ్ళించటం జరిగిందని అన్నారు. దీంతో నిర్వాసితులు సంతోషభరితులై ప్రభుత్వం పట్ల కృతజ్ఞతతో ఉన్నట్లుగా తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ పాల్గొన్నారు.

## ద్రవ రూప ఎరువులను వినియోగంలో అభివృద్ధి చెందాలి..

రాజవొమ్మంగి, జనవరి 3, ప్రభాతవార్త



ఉపాధిహామీ పథకంలో జీడి మామిడి తోటలను సాగుచేసే రైతులకు ఐ.టి.డి.ఏ సహకారంతో అందిస్తున్న ఎరువులను వినియోగించి ఆర్థికాభివృద్ధి చెందాలని ఏ.పి.డి రాంబాబు గిరిజన రైతులకు అవగాహనను కల్పించారు. రాంబాబు మాట్లాడుతూ 2023.24 సం, 2024..25 సం.లో మండలంలో 420 ఎకరాల తోటలకు ఒక్కో ఎకరా నికి 19..19. 19 రకం ఒక లీటర్, మైక్రో న్యూట్రీషను ఫార్ములా 4 రకం 2 లీటర్లు, అరలీటరు వేప.నూనె ఇవ్వనున్నామన్నారు. 200 లీటర్లు నీటిలో మొదటి రెండు రకాలను కలిపి ఒక్కో మొక్క వద్ద 3 లీటర్లు కలిపిన ద్రావణాన్ని వేయాలన్నారు. వేపనూనెను పిచికారీ చేయాలన్నారు. ద్రవ ఎరువులను పంపిణీ చేయాల్సి ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో ఏ. పి.డి రాంబాబు, ఏ.పి.ఓ సురేష్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి

రాజవొమ్మంగి, జనవరి 3, ప్రభాతవార్త



రాజువమ్మంగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహిళ సహాయ అధ్యక్షురాలు కోడూరి లోవరాజు అధ్యక్షతన మహిళా కార్యదర్శి టీవీఎల్ ప్రసన్న నిర్వ హణలో శుక్రవారం ఈ కార్యక్రమ జరిగింది. జిల్లా కౌన్సిలర్ వెంకట లక్ష్మి మాట్లాడుతూ భారత మొదటి మహిళా ఉపాధ్యాయురాలు తొలి మహిళ సంఘసంస్కర్త పుట్టినరోజు స్త్రీ అభ్యుదయానికి బాలికల విద్యకు శ్రీకారం చుట్టిన ధీరోదాత్రి మన సావిత్రిబాయి పూలే అని అన్నారు. బాల్యవివాహాలకు మూఢనమ్మకాలకు రూపుమాపడానికి. కృషి చేసారన్నారు. యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు కారం రాంబాబు, మహిళా అధ్యక్షురాలు కోడూరు లోవరాజు, అధ్యక్షులు పీవీ సుబ్బారావు ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను, జిల్లా కార్యదర్శి ఎం.రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి తీగల బొజ్జియ్య జిల్లా కౌన్సిలర్స్, వెంకటలక్ష్మి, మండల కార్యదర్శి సత్యంబాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యాకమిటీలకు శిక్షణ

రాజవొమ్మంగి, జనవరి 3, ప్రభాతవార్త



రాజవొమ్మంగి ఏ.పి.గిరిజన సంక్షేమ గురుకుల బాలి కొన్నత పాఠశాలలో శుక్రవారం విద్యాకమిటీకి శిక్షణా కార్యక్రమం జరిగింది. ఎం.ఇ.ఓ.సత్యనారాయణదొర మాట్లాడుతూ బడిబయట విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలన్నారు. మధ్యాహ్న భోజన తనిఖీలు, మౌలిక వసతులు పర్యవేక్షణ, పాఠశాల నిర్వహణ పర్యవేక్షణ చేయడంపై వివరించారు. ఎం.ఇ.ఓ.కె. సత్యనారాయణదొర, ఎం.ఇ.ఓ.2 టి.సూరయ్యరెడ్డి, సిఆర్పీలు డి.శ్రీనివాస్, సతీష్, మంగరాజు, విష్ణువర్ధన్, ఆదినారాయణరెడ్డి, ప్రతీ పాఠశాల నుండి ప్రధానోపాధ్యాయులు, విద్యాకమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

## నేడు కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

రాజవొమ్మంగి, జనవరి 3, ప్రభాతవార్త

శనివారం రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ ఆర్.శిరీష తెలిపారు. ఈరోజు నుండి కొనసాగుతుందని ఆమె అన్నారు.

## విద్యార్థుల ఆకలి తీర్చడం కూటమి ప్రభుత్వ లక్ష్యం..

పాడేరు, జనవరి3, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు కిడారి క్యాంపు కార్యాలయంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం కూటమి ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించే సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ విలేకరులతో మాట్లాడారు. ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న బడి భోజనం ప్రారంభించడం చాలా గొప్ప విషయమన్నారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల ఆకలి తీర్చడం ఒక్కటే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రాంతాల వారీగా ఆహారపు అలవాట్లకు గౌరవిస్తూ ఆయా ప్రాంతాల విద్యార్థులకు అందిస్తున్న టీడీపీ కూటమి ప్రభుత్వమని ఎందరో ఆకలి తీర్చిన డొక్కా సీతమ్మ పేరు పెట్టడం కూటమి ప్రభుత్వానికి ప్రాధాన్యం సంతరించుకుందని కిడారి అన్నారు.

## నేటి నుంచి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు

కూనవరం, జనవరి 3, ప్రభాతవార్త :

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నేటి నుంచి శనివారం మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం కానుంది. ఈ మేరకు ఇంటర్మీడియట్ ఉన్నతాధికారులు జూనియర్ కళాశాలలకు సమాచారం అందజేయడం జరిగింది. ఈ పథకం అమల్లో భాగంగా అల్లూరి జిల్లా కూనవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాట్లు పూర్తి అయినట్లు ప్రిన్సిపాల్ శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. ప్రస్తుతం నెల రోజుల పాటు స్థానిక ఉన్నత పాఠశాల నుంచి మధ్యాహ్న భోజనం సరఫరా కానున్నట్లు తెలిపారు. కళాశాలలో 92 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ కోసం హాట్ బాక్సులు మూడు, 100 ప్లేట్లు, 100 గ్లాసులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. కళాశాల నిధుల నుంచి కొనుగోలు చేసినట్లు వివరించారు. కళాశాలలో 92 మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారు.

## మళ్లీ తగ్గుముఖం పడుతున్న ఉష్ణోగ్రతలు

చింతపల్లి, జనవరి 3, ప్రభాతవార్త



అల్లూరి జిల్లాలో మళ్లీ చలి తీవ్రత పెరి గింది. గత రెండు రోజులుగా ఉష్ణో గ్రతలు తక్కువగా నమోదు అవు తున్నాయి. ఇటీవల కాలంలో అల్పపీడన ప్రభావంతో కొంతమేర చలి తీవ్రత తగ్గినప్పటికీ, ప్రస్తుతం చలి తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. సాయంత్రం 6 గంటల నుంచి, వేకువ ఉదయం ప్రయాణించే వాహనా లకు మంచు ప్రభావం ఎక్కువగా ఉండడం తో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో వాహన చోదకులు ప్రయాణాన్ని సూర్యోదయం వరకు వాయిదా వేసుకుంటున్నారు. శుక్రవారం జిమాడుగులలో అత్యల్పంగా 5.2 డిగ్రీలు, పెద్దబయలు 6.6, అనంతగిరి 9.3, అరకులోయ 6.0, చింతపల్లిలో 7.1, హుకుంపేట 7.0, కొయ్యూరు 12.6, ముంచంగి పుట్టు 7.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్టు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం విభాగం నోడల్ అధికారి డా.ఆళ్ల అప్పలస్వామి తెలిపారు.




## పాపికొండల అభయారణ్యంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు..

వి.ఆర్.పురం,జనవరి 3, ప్రభాతవార్త



మన్యంలోని పాపికొండల అభయారణ్యం, జీడిగుప్ప జంక్షన్ రోడ్డు సమీపాన, అడవిలో గుప్త నిధుల కోసం గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు జరిపారు. ఈ సంఘటన శుక్రవారం తెల్లవారే సరికి గుప్పుమంది. సంఘటన ప్రదేశం పాపికొండల అభయారణ్యంలో, ఆర్.అండ్.బి రోడ్డుకు అతీ సమీపంలో ఉంది. దీంతో మార్గం గుండా తిరిగే ద్విచక్ర వాహన దారులు, గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు గుర్తించి, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశారు.

**తాంత్రిక పూజలు నిర్వహించి తవ్వకాలు జరిపిన ఆనువాళ్ళు..**

గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపిన ప్రదేశంలో, తాంత్రిక పూజలు జపినట్లు సంఘటన ప్రదేశాన్ని పరిశీలిస్తే, ఇట్టే అర్థమవుతుంది. తవ్వకాలు జరిపిన గుర్తు తెలియని వ్యక్తులు ఉపయోగించిన పూజా సామాగ్రి, పసుపు,కుంకుమ,గుమ్మడికాయ, దీపారధన వస్తువులు, తాళ్ళు, ఇతరత్రా పరికరాలన్ని వారు భద్రాచలం పట్టణంలో కొనుగోలు చేసినట్లు, అక్కడ వదిలి వెళ్ళిన ప్లాస్టిక్ కవర్లను పరిశీలిస్తే అర్థమవుతుంది.

**వరస సంఘటనలతో ఉలికిపాటు.. కూపి లాగుతున్న పోలీసులు..**

ప్రసిద్ధ పర్యాటక ప్రాంతం, ప్రసిద్ధ పురాతన దేవాలయాలు కలిగివున్న వి.ఆర్.పురం మండలంలో, గత కొన్నేళ్లుగా వరసగా చోటు చేసుకుంటున్న సంఘటనలు సామాన్య ప్రజను ఉలికిపాటుకు గురి చేస్తున్నా యి. వరసగా చోటు చేసుకుంటున్న ఘటనలను తమదైన శైలిలో పరిశీలిస్తున్న పోలీసులు, అందవచ్చిన అవకాశాలను జారవిడవ కుండా అన్ని కోణాల నుండి దర్యాప్తు సాగిస్తునే, అనుమానితులపై కూబి లాగుతున్నారు.

## పీసా కమిటీ సచివాలయం ఉపాధ్యక్షులు, కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక

పాడేరు,జనవరి3,ప్రభాతవార్త



పాడేరు పంచాయితీ సుంద్రుపుట్టు మూడవ సచివాలయం పీసా కమిటీ ఉపాధ్యక్షులుగా దాన్నెటి పలాసి రాంబాబు,సెక్రటరీగా జవ్వాది లింగమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికలు పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి అధ్యక్షతన జరగగా ఎన్నికల అధికారిగా ప్రధానోపాధ్యాయులు జివివి ప్రసాద్ వ్యవహరించారు.

## పర్యాటక ప్రాంతాలలో సౌకర్యాలు గుర్తించండి

పాడేరు,జనవరి3,ప్రభాతవార్త



జిల్లాలోని అన్ని పర్యాటక ప్రాంతాలలో ఉన్న సౌకర్యాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ చాంబర్ నుండి పర్యాటక రంగంపై నిర్వహించిన విసిలో కలెక్టర్ మాట్లా డుతూ, పర్యాటక ప్రాంతాలలో ఎంట్రీ ఫీజులు, స్టాల్స్ ఫీజులు ఎవరు కలక్ట్ చేస్తున్నారన్న దానిపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. పంచాయతి రాజ్, ఐటిడిఎ, పంచాయతీలు, రెవెన్యూ, సంఘాలు, సంస్థలు చేస్తున్న వసూళ్ళలో ఆ మొత్తం క్రెడిట్ అవుతున్న ఖాతాలు, వారు కల్పిస్తున్న లైటింగ్, త్రాగు నీరు, మరుగుదొడ్లు, రిఫ్రెషింగ్ కౌంటర్లు లాంటి సేవలు, తదితర విషయాలపై పూర్తి నివేదికలు అందిం చాలని, నెల రోజులలో వాటిని క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. త్వరలో చలి పేరుతో నిర్వహించనున్న అరకు ఉత్సవంకు ఏర్పాట్లు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విసిలో కలెక్టర్ చాంబర్ నుండి సంయుక్త కలెక్టర్ డా.అభిషేక్ గౌడ, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి.ఆర్.ఓ పద్మ లత, వర్చువల్ విధానంలో రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, టూరిజం డివిజినల్ మేనేజర్ పి. జగదీశ్వర రావు, అల్లూరి సీతారామరాజు స్మారక మ్యూజియం క్యూరేటర్ డా. శంకర్ రావు, జిల్లా టూరిజం అధికారి జి. దాసు, గిరిజన మ్యూజియం క్యూరేటర్ మురళి పాల్గొన్నారు.

## రసాభాస, కస్సాబిస్సా... 'పీసా'...!

కొయ్యూరు, జనవరి3 ప్రభాతవార్త



శుక్రవారం మండలంలో పీసా కమిటీ ఎన్నికలు కొన్నిచోట్ల ఏకగ్రీవం కాగా, మరికొన్ని చోట్ల సజావుగా ఎన్నికలు జరగగా, మరికొన్ని చోట్ల మాత్రం ఎన్నికలు రసాభాసగా సాగి, వాయిదా పడ్డాయి. మండలంలోని 38 పీసా కమిటీలకు ఎన్నికలు నిర్వహించ తలపెట్టగా, ఇందులో 26 చోట్ల ఎన్నికల ప్రక్రియ పూర్తయిందని, 12 చోట్ల కోరం లేక కమిటీలు ఎన్నికలు వాయిదా పడ్డాయని ఎంపీడీవో ఎస్ కేవి ప్రసాద్ తెలిపారు. మండలంలోని కొయ్యూరు, రాజేంద్రపాలెం, ఎం.మాకవరం, డౌనూరు, బూదరాళ్ల, చీడిపాలెం తదితరచోట్ల ఎన్నికలు కోరం లేక ఆగిపోయినట్టు తెలిసింది. కొన్నిచోట్ల ఇరు వర్గాల మధ్య తీవ్రస్థాయిలో వాదోపవాదనలు జరిగాయి. ఎన్నికలు జరిగిన ఎక్కువ చోట్ల కూటమి నేతలు, ప్రతిపక్ష వైసిపి నేతలు ఏకతాటి పైకి వచ్చి, పిసా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను పంచుకున్నట్టు తెలుస్తోంది. మండలంలోని బకులూరులో చైర్మన్ గా కోపూరు లక్ష్మణరావు, వైస్ చైర్మన్ గా రేగం రమణ ఎన్నికవ్వగా వీరికి స్థానిక నేతలు జల్లి బాబులు, సర్పంచ్ పొట్టిక శ్రీను, పెయ్యల దేవుడు తదితర నేతల సమక్షంలో ఎన్నికల అధికారి జోరంగి సత్యనారాయణ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కొమ్మికలో కూడా కొమ్మిక, కొప్పుకొండ కమిటీ ఎన్నికలు రసవత్తరంగా సాగాయి. ఇక బాలారం, కంటారాం, అంతాడల్లో కమిటీ ఎన్నిక సజావుగా సాగింది. కొయ్యూరు ఎంపీడీవో ఎస్కెవి ప్రసాద్ రాజేంద్రపాలెం, రావణాపల్లి, కినపర్తి కమిటీలు ఎన్నికలను స్వయంగా పర్యవేక్షించారు. ఇదిలా ఉండగా మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో పీసాకమిటీ ఎన్నిక ఆసక్తిగా మారింది. సాయంత్రం వరకు ప్రజలు వేచి చూసిన తర్వాత కోరం లేక ఈనెల 8కి వాయిదా వేస్తున్నట్టు ఎన్నికల అధికారిణి పరిమళ తెలిపారు. దీనితో ప్రజలు నిరాశతో వెనుదిరిగారు.

## మర్రిపాలెంలో సావిత్రిబాయి పూలే జయంతి

కొయ్యూరు, జనవరి 3, ప్రభాతవార్త



మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా కళా శాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలె జయంతి ఘనంగా నిర్వహించారు. దీనికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా.కే.సుధ మాట్లాడుతూ పూలే నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన విధా నాన్ని విద్యార్థినులకు వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వీకెటి మహాలక్ష్మి మాట్లాడుతూ కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణిగా సావిత్రిబాయి పూలె చేసిన పోరాటాన్ని వివరించారు. వృక్ష శాస్త్ర అధ్యాపకురాలు కుమారి మాట్లాడుతూ భారతదేశం మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఆమె చేసిన కృషిని విద్యార్థినులకు వివరించారు. అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఇంట్లో ప్రసవం- ప్రాణాలకే ప్రమాదం

గూడెంకొత్తవీధి, జనవరి 3, ప్రభాతవార్త



నెలలు నిండిన గర్భిణీ ఆసుపత్రికి వెళ్లేందుకు నిరాకరించింది. పారా మెడికల్ సిబ్బంది ఆసుపత్రికి తరలించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ప్రసవ సమయం దగ్గర పడుతుండడంతో వైద్యాధికారి స్వయంగా గ్రామాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ చేసి ఆసుపత్రికి తరలించారు. దీంతో సాయంత్రం గర్భిణి పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే, దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దారపుడి గ్రామంలో పాంగి లక్ష్మి అనే గర్భిణీకి నెలలు నిండడంతో ప్రసవం కోసం ఆసుపత్రికి తీసుకొని రావాలని ఆశా కార్యకర్తను వైద్యాధికారి డీకే హిమబిందు గ్రామానికి పంపించారు. రెండు రోజులుగా ఆశా కార్యకర్త గర్భిణీని ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించినప్పటికీ కుటుంబ సభ్యులు అంగీకరించలేదు. దీంతో శుక్రవారం వైద్యాధికారి డీకే హిమబిందు, వైద్య సిబ్బంది గ్రామానికి ప్రయాణమయ్యారు. దారాలమ్మ దేవాలయం నుంచి రెండు కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి గ్రామానికి చేరుకున్నారు. నెలలు నిండిన గర్భిణీని పాంగి లక్ష్మిని పరీక్షించి, గర్భిణీ, కుటుంబ సభ్యులకు వైద్యాధికారి కౌన్సిలింగ్ చేశారు.ఆసుపత్రికి వచ్చేందుకు గర్భిణీ అంగీకరించడంతో కొంత దూరం ద్విచక్ర వాహనంలో, మరి కొంత దూరం అంబులెన్స్‌లో ఆమెను ఆసుపత్రికి తరలించారు. అనంతరం గ్రామంలో బాలింతలు, చిన్నారులకు విద్యాధికారి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ప్రసవ సమయానికి 10 రోజు ముందు ఆసుపత్రిలో చేరాలన్నారు. ఆసుపత్రిలో ప్రసవం పొందడం తల్లి బిడ్డకు క్షేమమని, గృహంలో ప్రసవం పొందడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యానికి ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు శోభా, ఈశ్వరి, పారామెడికల్ సిబ్బంది బాలకృష్ణ శ్రీను పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## క్యాలెండర్ ఆవిష్కరణ



విజయనగరం, జనవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి

"వార్త" దినపత్రిక విజయనగరం జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్‌ను పలువురు ప్రముఖులు శుక్రవారం ఆవిష్కరించారు. కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను), విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయ లక్ష్మీ గజపతి రాజు ఈ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆ యా ప్రముఖులు మాట్లాడుతూ "వార్త " దినపత్రిక మున్ముందు మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో "వార్త" దినపత్రిక సిబ్బంది కూడా పాల్గొన్నారు.



## వాతావరణ సమతుల్యతకు మొక్కలు విధిగా పెంచాలి



గరివిడి, జనవరి 3 ప్రభాతవార్త

వాతావరణ సమతుల్యతకు మొక్కలు ప్రతి ఒక్కరూ మొక్కలు విధిగా పెంచి, సరక్షించాలని స్థానిక అవంతిస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ అన్నారు. కళాశాల ప్రాంగణంలో ఎన్ ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో మొక్కలను కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, వలంటీర్లు, అధ్యాపక బృందం నాటి పచ్చదనానికి శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొక్కలు పెంచడం సామాజిక బాధ్యతగా బావించాలన్నారు. చెట్లను నరికివేయడం వల్ల ప్రకృతి వైపరీత్యాలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. వన సంరక్షణతోనే ఆరోగ్యకర వాతావరణం ఏర్పడుతుందని ఆయన స్పష్టం చేశారు. కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ విభాగం ప్రతినిధులు, యాజమాన్య వర్గాలు నాటిన మొక్కలతో పచ్చదనం పరిడవిల్లుతోంది. చికాకుపచ్చని తవాచీలా పచ్చదనం సాక్షాత్కరిస్తోంది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ, పరిపాలన అధికారి జి.అనిల్‌కుమార్, ఎన్.ఎస్.ఎస సమన్వయకర్త ఆర్.శివ, వలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్లు లేని జీవితం అంధకారమయం

చీపురుపల్లి, జనవరి 3 ప్రభాతవార్త



కళ్లులేని జీవితం అంధకారమయమని, కంటి చికిత్సల విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని చీపురుపల్లి మానవీతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బి.వి. గోవిందరాజులు అన్నారు. శుక్రవారం నాడు చీపురుపల్లి మండలంలోని రావివలస గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్ల లేని జీవితం సర్వం అంధకారమయం అందుకే అంటారు సర్వేంద్రయానం నయనం ప్రదానం అని అన్నారు. అదే ప్రధాన ధ్యేయంతో మానవీయత సంస్థ ఆధ్వర్యంలో ఇటువంటి శిబిరాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఒ‌ఈయు లైన్స్ కంటి ఆసుపత్రి చీపురుపల్లి వారి సహకారంతో గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా 63 మంది వైద్య శిబిరంలో కళ్ల పరీక్షలు నిర్వహించుకున్నారు. వీరిలో కంటి ఆపరేషన్లుకు 28 ఎంపిక కాగా వారికి శస్త్ర చికిత్సలు నిర్వహించుటకు సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పనస మణికంఠ, వైస్ సర్పంచ్ రేగిడి అప్పలనాయుడు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయి శాస్త్రవేత్తలుగా ఎదగాలి : ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

పార్వతీపురం, జనవరి 3 ప్రభాతవార్త




విద్యార్థులు, తలచుకుంటే ఎన్నో అద్భుతాలు సృష్టించగలరని, అటువంటి వాటికి నాంది పలికి అంతర్జాతీయ శాస్త్రవేత్తలుగా జిల్లా విద్యార్థులు ఎదగాలని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శుక్రవారం పట్టణంలోని డివివిఎం స్కూల్ ఆవరణలో జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని సెల్‌పోన్ ద్వారా జ్యోతి ప్రజ్వలన చేసి సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలామాలంకరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరన్ ఇండియా సైన్స్ ఫెస్ట్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందని ఇటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల్లో ఉండే ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేందుకు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని విద్యార్థులను ఉపాధ్యాయులు ఇంజనీర్లుగా, వైద్యులుగా, శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రపంచంలోని ప్రతిది సైన్స్‌పైనే ఆధారపడి ఉందని, అరచేతిలో ప్రపంచ వ్యాప్త సమాచారం మన ముందున్న సంగతిని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు రాబోయే తరాలు వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రకు దోహదపడాలని దేశానికి జిల్లా విద్యార్థులు అంబాసిడర్లగాను, సైంటిస్టులుగాను ఎదిగి మార్స్‌నే జయించాలని అన్నార. పదోతరగతి ఉత్తీర్ణతలో జిల్లాను గత రెండేళ్ళుగా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపారని, అలాగే ఉన్న అవకాశాలు అందిపుచ్చుకోగలిగితే శాస్త్రవేత్తల్లో కూడా మన జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు ఇటువంటి విద్యా వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తద్వారా కొత్తదనం తెలుసుకుని మీలోని ప్రతిభా పాటవాలను వెలికి తీయాలన్నారు. సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయాధికారి, ఉప విద్యాశాఖాధికారులు, డీసీసీబీ సెక్రటరీ, సహాయ సంచాలకులు, డివివిఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరావు, ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఖడ్గవలస సమీపంలో ప్రధాన రహదారిపైకి వచ్చిన కరిరాజులు

గరుగుబిల్లి, జనవరి 3 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం మండలంలో గుమ్మలక్ష్మీపురం ప్రధాన రహదారి పరిధిలోని మండలంలోని ఖడ్గవలస సమీపంలోని ఆర్అండ్‌బి ప్రధాన రహదారి పైకి శుక్రవారం ఏనుగులు రావడంతో కొంత సమయం వాహనాలు రాకపోకాలు నిలిచిపోయాయి. మండల పరిధిలోని సుంకి గ్రామ పరిసరాల్లో గడచిన కొద్ది రోజులుగా తిష్ట వేసిన ఏనుగులు గుంపు శుక్రవారం సంతోషపురం మీదుగా ఖడ్గవలస గ్రామ సమీపంలో ఆర్అండ్‌బి రహదారి పైకి రావడంతో వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి. అదేవిధంగా ప్రధాన రహదారిపైకి ఏనుగులు రావడంతో వాహన చోదకులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఏనుగులు సంచరిస్తుండటంతో పరిసర గ్రామాల ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఈ ప్రాంతం నుంచి ఏనుగులు తరలించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## మూత పడిన పరిశ్రమల మాటేమిటి మంత్రి గారూ ?

### మాజీ ఎంఎల్ఏ, మాజీ ఎంపిల సూటి ప్రశ్న



గజపతినగరం, జనవరి 3 ప్రభాతవార్త :

నియోజకవర్గంలో మూత పడిన పరిశ్రమలను తెరిపించి నిరుద్యోగ యువతను ఆదుకోవాలని వైకాపా నేత, మాజీ ఎంఎల్ఏ బొత్స అప్పలనర్సయ్య, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక వైకాపా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో అప్పలనర్సయ్య మాట్లాడుతూ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కొత్త పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్తుంటే హాస్యాస్పదంగా ఉందని అన్నారు. తన స్వంత నియోజక వర్గం లో భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ, జీడిపిక్కల ప్యాక్టరీ మూతపడ్డాయని, ముందుగా వాటిని తెరిపించి ఉపాధి కోల్పోయిన కార్మికులను ఆదుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. కొత్త పరిశ్రమలు మూట దేవుడెరుగు, ఉన్న పరిశ్రమలను కాపాడుకోవాలని అన్నారు. మరుపల్లిలో 80 ఎకరాలు, రోళ్లవాకలో 50 ఎకరాలు చంద్రబాబునాయుడు హయాంలో ఫుడ్ కోర్టుల కోసం కేటాయించారని ఇప్పటికీ ఎక్కడ పనులు జరగలేదని అన్నారు. ఈ సమయంలో నియోజకవర్గంలో ఫుడ్ కోర్టు కోసం మంత్రి కొండపల్లిశ్రీనివాస్ స్థల సేకరణ చేపట్టడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు ఇదో రకమైన బూదందా అని తమ అనుకూలమైన పారిశ్రామిక వేత్తలకు భూములు దారాదత్తం చేసి ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు.మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ జగన్ హయాంలో జిల్లా ఎంతో అభివృద్ధి పథంలో నిలిచిందని అనానరు. పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునే ప్రయత్నంచేయకపోవడం విచారకరమని అన్నారు. ఏడు నెలల కాలంలో ఏ ఒక్క హామీని కూటమి ప్రభుత్వం అమలుచేయలేదని అన్నారు. ప్రజలను నమ్మించి అధికారంలోనికి వచ్చి మోసం చేసింది అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గార తవుడు, మాజీ ఎంపీపి కంది తిరుపతినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు,వైకాపా నాయకులు త్రినాధరావు మండల సురేష్, కరణం ఆదినారాయణ, వేమలి ముత్యాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భూస్వామి చేతుల్లో డీ పట్టా భూమి



రామభద్రపురం, జనవరి 3 ప్రభాతవార్త

మండలంలో రొంపిల్లి వలస రెవెన్యూ పరిధిలో తెర్లపు అకమ్మ సర్వే నెంబర్ 22-1 భూమి రెండు ఎకరాలు నా పేరు పట్టా ఇచ్చారని చెబితే ఈ పట్టా చెల్లదని చెప్పి ఆ రెండెకరాల్లో జీడితోట ఫలసాయాన్ని భూస్వామికి అప్పజెప్పారు. అదే రెవెన్యూ పరిధిలో సర్వే నెం 74-4 తెల్లాపు కురమన్న దొర పేరును 45 సెంట్లు భూమి ఉంది ఇది సంవత్సరం లీజుఉ మాత్రమే ఇచ్చామని సర్వేర్ చెప్పారట రామభద్రపురంలో రెవెన్యూ అధికారులు భూస్వాములకు అమ్ముడుపోయినట్లు కనబడుతుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పి.శంకరరావు, మండల నాయకులు బలస శ్రీను అన్నారు. రెవెన్యూ పరిధిలో వంద ఎకరాలకు పైగా భూమి ఉన్న ఒక భూస్వామి 40 ఎకరాలకు పైగా డీ పట్టా అక్రమించుకుని దర్జాగా అనుభవిస్తున్నాడు ఇదే గ్రామంలో సుమారు యాభై కుటుంబాలు సెంటు భూమి లేక గ్రామంలో కూలి పనులు దొరక్క తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఇవేవీ అధికారులకు, పాలకులకు కనిపించడం లేదు. మొత్తం ఈ రెవెన్యూ పరిధిలో డి పట్టా భూమి ఎంత ఉందో అంతా పేదలైన గిరిజనులకు పంచాలని డిమాండ్ చేస్తున్నాం అలాగే గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డుకు గిరిజ నుల భూమిని తీసుకున్నారు. రికార్డులు తారుమారు చేసి అధికారులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు అవినీతికి పాల్పడినట్లు తెలుస్తోంది. వీటిన్నింటిపైన జిల్లా అధికారులు సమ గ్రమైన దర్యాప్తు జరిపి అవినీతికి పాల్పడిన రెవెన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## తారు రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన

దత్తిరాజేరు, జనవరి 3 ప్రభాతవార్త



మండలంలోని ఇంగిలాపల్లి నుంచి గదబవలస గ్రామం వరకు ఉపాధి హామీ నిధులతో రెండు కోట్ల 83 లక్షల రూపాయలు వ్యయంతో తారు రోడ్డు పనులకు రాష్ట్ర చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మంత్రి శ్రీనివాస్‌కు మండల టిడిపి నాయకులు ప్రజలు ఘనస్వాగతం పలికి పురోహితులతో మంత్రోచ్ఛరణతో పూజలు చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారాయిగాని మా గ్రామానికి తారురోడ్డు వేయలేదని మంత్రి ముందు ప్రజలు మొరపెట్టుకున్నారు. మీ చిన్నాన్న కొండపల్లి అప్పలనాయుడు కొబ్బరికాయ కొట్టి రోడ్డు ప్రారంభించారు అయినా రోడ్డు వేయలేదు. మీరైనా రోడ్డు వేసినందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. మీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ప్రజలు మంత్రికి మాటిచ్చారు. గత వైసిపి ప్రభుత్వంలో ఎక్కడా అభివృద్ధి చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలో మండలానికి ఎంతో అభివృద్ధి చేశానన్నారు. మండల పార్టీ అధ్యఓఉడు చప్ప చంద్రశేఖర్, వంగపండు కృష్ణ,బోడసింగి సత్తిబాబు, గుషిణి జగన్నాథం, గాడి కృష్ణ, తాడి రమణమూర్తి ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## దశాబ్దాల నాటి భూ సమస్యను పరిష్కరించండి

పాచిపెంట, జనవరి 3 ప్రభాతవార్త :



మండలంలోని పద్మాపురం రెవెన్యూ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పద్మాపురం రెవెన్యూ పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న దశాబ్దాల నాటి భూ సమస్యను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం పాచిపెంట వీరంనాయుడు (చినబాబు) నెల్లి గోవిందరావు ఆధ్వర్యంలో రైతులు తహశీల్దార్ డి.రవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సుమారు ఐదు వేల ఎకరాల భూమిని మూడువేల మంది రైతులు సాగు చేస్తున్నారని, గతంలో ఈ భూములకు సంబందించి వన్‌బిలతో పాటు రిజిస్ట్రేషన్లు కూడా జరిగేవన్నారు. అయితే కొంతమంది వ్యక్తులు ఈ భూములు ఇనాం భూములని చెప్పి కోర్టుకు వెళ్ళడం వల్ల, కోర్టు నుంచి ఎటువంటి తీర్పు రాకుండానే రెవెన్యూ అధికారులు8 మాత్రం 2014 నుంచి వన్‌బి ఇవ్వడం నిలిపివేశారన్నారు. దీని మూలంగా రిజిస్ట్రేషనర్లు కూడా జరిగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాతాల కాలం నుంచి తాము సాగు చేస్తున్న భూములకు వన్‌బిలు రెవెన్యూ అధికారులు ఇవ్వని మూలంగా ప్రభుత్వం నుంచి రైతులకు వస్తున్న రాయితీలు అందడం లేదన్నారు. అంతేకాకుండా బ్యాంకుల సైతం రుణాలు ఇచ్చే పరిస్థితి లేదని, ఈ భూ సమస్య సకాలంలో పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బి.ప్రమీల, స్థానిక సర్పంచ్ బడ్నాన వీరయ్య రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి మంత్రి కొండపల్లి శ్రీనివాస్



శృంగవరపుకోట, జనవరి 3 ప్రభాతవార్త

రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్‌శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఉత్తరా ంధలో ప్రముఖ పర్యాటక కేంద్రమైన జిల్లా పరిధిలో ఉన్న తాటిపూడి రిజర్వాయర్‌లో బోటు షికారును మంత్రి కొండపల్లి ముఖ్య అతిథిగా పాల్గొని పున: ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ముందుగా తాటిపూడి రిజర్వాయర్‌కు గొర్రిపాటి బుచ్చి అప్పారావు పేరును ప్రభుత్వం మళ్లీ పునరుద్దరించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇక రా ష్ట్రంలో ఉన్న అన్ని పర్యాటక కేంద్రాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. పర్యాటక అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కూడా కేటాయించిందన్నారు. పర్యాటకుల కోసం స్పీడ్, పెడల్, రోయింగ్ బోట్లను అందుబాటులో ఉన్నాయన్నారు. తాటిపూడి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందితే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దక్కుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎమ్మెల్యే పి.అదితిగజపతిరాజు, రాష్ట్ర తూర్పు కాపు సంక్షేమ సంఘం చైర్మన్ పాలవలస యశస్విని, టీడీపీ నేతలు కొండపల్లి కొండబాబు, ఐవిపిరాజు, ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, పర్యాటకులు పాల్గొన్నారు.

## కూలేందుకు సిద్ధంగా ఉన్న గరుగుబిల్లి ఖానా



మెరకముడిదాం, జనవరి 3 ప్రభాతవార్త

మండలంలోని ఉత్తరావల్లి నుంచి గరుగుబిల్లి మీదుగా చీపురుపల్లి వెళ్ళే ప్రధాన రహదారి మధ్య గరుగుబిల్లి దరిలో కూలేందుకు ఖానా సిద్ధంగా ఉంది. ఇటుక బారీ వాహనాలైన లారీలు వెళుతుండటంతో ఏ క్షణాన ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళనలో వాహన చోదకులు ఉన్నారు. ప్రమాదం సంభవించక ముందే ఆర్అండ్‌బి అధికారులు తక్షణమే స్పందించి కొత్తగా ఖానా నిర్మించాల్సిందిగా మండల ప్రజానీకం కోరుతున్నారు.

## సైకిల్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన



మక్కువ, జనవరి 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం సైకిల్ షెడ్‌ను నిర్మించేందుకు టీడీపీ సీనియర్ నాయకులు మావుడి ప్రసాదరావునాయుడు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు హేమలత భూమి పూజ చేశారు. సుమారు 60 అడుగుల పొడుగున పెద్ద అడుగుల వెడల్పున నిర్మాణం చేపడుతున్న ప్రసాద్ నాయుడుకు పాఠశాల సిబ్బంది స్కూల్ కమిటీ చైర్మన్ కోన ఈశ్వరరావు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాల సిబ్బంది టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

## సాలూరు విశాఖ డైరీ వద్ద పాల రైతులు నిరసన



సాలూరు, జనవరి 3 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విశాఖ డైరీ పాల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ పాల రైతుల సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం ఉదయం పట్టణంలో ఉన్న విశాఖ డైరీ కేంద్రం వద్ద సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వై నాయుడు ఆధ్వర్యంలో రైతులు నిరసన తెలియజేశారు. అనంతరం నాయుడు మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు ధరలు పెరిగిపోతున్న ప్రస్తుత రోజుల్లో పాల రైతుల పొట్ట కొట్టేలా విశాఖ డైరీ లీటర్ ఆవు పాలు ధరను మూడు నుంచి నలుగు రూపాయలు వరకు తగ్గించిందని ఇదే సమయంలో దాణా ధర బస్తాకు 750 నుంచి వెయ్యి రూపాయలకు పెంచిందని విమర్శించారు. అలాతే దానా బస్తా యాభై శాతం రాయితీ ధరకు ఇవ్వాలని పాడి పశువుల బీమా సీలింగ్ ఎతి వేయాలని, విశాఖ డైరీపై వేసిన సభా సంఘం విచారణ త్వరగా పూర్తిచేసి దోషులను కఠినంగా శిక్షించి డైరీని కాపాడాలని కోరారు. డైరీ సంఘం నాయకులు యోగిరెడ్డి రాము, రైతులు బొద్దల మహేష్, శ్రీను, జి.రాంబాబు, ఎం.తాతాజీ పాల్గొన్నారు.

## రేపు, ఎల్లుండి గురుకుల బాలికల ఆటల పోటీలు



నెల్లిమర్ల, జనవరి 3 ప్రభాతవార్త

స్థానిక ఎంజెపి ఎపి బిసి బాలికల గురుకుల పాఠశాలలో ఈ నెల 5,6 తేదీల్లో జోన్ 1 పరిధిలోని విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల ఎంజెపి బిసి గురుకుల పాఠశాలల బాలికలకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెబిబి రావు చెప్పారు. పాఠశాలలో ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. ఈ పోటీల్లో మూడు జిల్లాల నుంచి సుమారు 350 మంది బాలికలు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ పోటీల విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామని తెలిపారు.

## ఎమ్మెల్యేకు ఫిర్యాదుతో తనిఖీలు



భోగాపురం, జనవరి 3 ప్రభాతవార్త

మండలంలోని గూడెపు వలస గ్రామ సమస్యపై ఎమ్మెల్యే లోకం మాదవి తక్షణ చర్యలు తీసుకుంటున్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు ప్రకారం గూడెపువలస ప్రాంతంలో కొండరాజు చెరువు వద్ద కెమికల్ నీరు డంప్ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యేకు ఫిర్యాదు రావడంతో తక్షణమే స్పందించి జనసేన నాయకులు, స్థానిక నాయకులను ఆ ప్రాంతానికి పంపి పరిశీలించేందుకు ఆదేశించారు. దీంతో జనసేనపార్టీ జిల్లా నాయకులు లోకం ప్రసాద, గజపతినగరం ఇన్‌చార్జి మర్రాపు సురేష్, మిడతాన రవి, గూడెపువలస సర్పంచ్ అయ్యప్పరెడ్డి, జనసేన ముంజేరు నాయకులు జోగారావు తదితరులు కెమికల్ చెరువులోకి ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని పర్యావరణాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటామని తెలియజేశారు.

## కూటమి ఆత్మీయ సమావేశం



కురుపాం, జనవరి 3 ప్రభాతవార్త

కురుపాం కోటలో నూతన సంవత్సర సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరరేష్‌చంద్ర ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సమావేశం జరిగింది. శుక్రవారం జరిగిన కార ్యక్రమంలో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలుపై నాయకులు, కార్యకర్తలకు దిశ, నిర్దేశం చేశారు. కార్యక్రమంలో జియ్యమ్మవలస మండల అధ్యక్షుడు సురేష్, టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, లెంక గోపాలం, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి మల్లేశ్వరరావు, బిజెపి రాష్ట్ర నాయకులు నడుకూరు దూళికేశ్వరరావు, మండల కన్వీనర్ కొండయ్య, మాజీ ఎఎంసి చైర్మన్ కోలా రంజిత్‌కుమార్ నియోజకవర్గ వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ తనిఖీ

పార్వతీపురం, జనవరి 3 ప్రభాతవార్త



ప్రైవేటు ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా పట్టణంలో కొత్తగా ప్రారంభించిన కుటుంబ ఐవిఎఫ్ అండ్ పెర్టిలిటీ క్లినిక్‌ను వైద్యారోగ్యశాఖ జిల్లా పొగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు శుక్రవారం వైద్య బృందంతో కలిసి తనిఖీ చేశారు. ఆరోగ్యశాఖ నిర్దేశించిన ప్రమాణాలు, చెక్‌లిస్టు ప్రకారం ఉండాల్సిన వైద్య పరికరాలు, మౌళిక సదుపాయాల నిర్వహణ తీరు పరిశీలించారు. ఆసుపత్రి రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అవసరమైన అర్హతా పత్రాలు, సర్టిఫికేట్లు, డాక్యుమెంట్స్ తనిఖీ చేశారు. క్లినిక్‌లో తనిఖీలకు అవసరమైన పరికరాల లభ్యత, రికార్డుల నిర్వహణ పరిశీలించారు. బయోమెడికల్ వ్యర్థ నిర్వహణ ఏర్పాట్లు, టాయిలెట్ల నిర్వహణ పరిశీలించారు. ఆరోగ్య అంశాలకు సంబందించి గోడ పత్రికలను ప్రదర్శించాలని సూచించారు. ఆసుపత్రి ఆవరణ, పరిశుభ్రత తీరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ వై.వివేక్, జిల్లా ఆరోగ్య కార్యాలయ డిప్యూటీ డెమోలుపై యోగీశ్వరరెడ్డి, వి.సన్యాసిరావు, ఈవో సత్తిబాబు తదితరులు ఉన్నారు.


11వ వర్ధంతి



అందరినీ ఆదరించే ఆదర్శమూర్తిగా మంచికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి మాకు సంఘంలో గౌరవప్రదమైన స్థానం కల్పించిన నీవు భౌతికంగా మానుండి దూరమై నేటికి 11 సం॥లు గడిచిననూ మీ మధుర జ్ఞాపకాలు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకుశాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో అంజలి ఘటిస్తూ...

కీ॥శే॥ శంబంగి గౌరమ్మ గారు
పక్కి గ్రామం, బొబ్బిలి మండలం
నిర్యాణం : 04-01-2014

కుమారులు - కోడళ్లు
కీ॥ శే॥ శంబంగి శ్రీరాములునాయుడు - అమ్ములు
Rtd. AGM (DCCB) డైరెక్టర్, విశాఖ డెయిరీ
శంబంగి వెంకట చిన అప్పలనాయుడు - చిన్నమ్మలు
మాజీ శాసనసభ్యులు, బొబ్బిలి
శంబంగి వేణుగోపాలనాయుడు - లక్ష్మి
మాజీ సర్పంచ్, పక్కి గ్రామం, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ ఎంపిపి, బొబ్బిలి

కుమార్తె - అల్లుడు
పెద్దింటి సుశీల - రామినాయుడు, Rtd. D.D. (Agrl)

మరియు మనుమలు - మనుమరాండ్రు


APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
రీజనల్ ఆఫీస్, హిమగిరి & సప్తగిరి థియేటర్స్ ప్రక్కన, విజయనగరం-535003

### రూల్ 8(1) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రీజనల్ ఆఫీస్, హిమగిరి & సప్తగిరి థియేటర్స్, విజయనగరం** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 తో చదివే సదరు సెక్షన్ 13(2) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత : శ్రీ ముదునూరి గోవింద రాజు, తండ్రి. ఎమ్. వెంకట రాజు,** డోర్ నెం. 1-58, బిసి కాలనీ, యాత పేట, కె.ఎల్.పురం, విజయనగరం-535003 **(బాలాజీ నగర్ బ్రాంచ్ హెచ్ ఎల్ ఖాతా నెం.73160845363)** వారి బకాయి సొమ్ము **తేది.01.10.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.16,05,143/- (అక్షరాల పదహారు లక్షల ఐదు వేల నూట నలభై మూడు రూపాయలు మాత్రమే)** మరియు **తేది.02.10.2024** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా వారిని కోరుతూ **తేది.01.10.2024 న డిమాండ్ నోటీసును** జారీ చేసినారు.

ఋణగ్రహీతలు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున ఋణగ్రహీత/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్ 8 తో చదివే సదరు చట్టం లోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.30.12.2024 న నిర్మాణాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది.01.10.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.16,05,143/- (అక్షరాల పదహారు లక్షల ఐదు వేల నూట నలభై మూడు రూపాయలు మాత్రమే)** మరియు **తేది.02.10.2024** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి. మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు + భవిష్య వడ్డీ మరియు ఖర్చులతో సహా **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రీజనల్ ఆఫీస్, హిమగిరి & సప్తగిరి థియేటర్స్, విజయనగరం** వారి ఛార్జ్‌కి లోబడి ఉంటాయి.

**శ్రీ ముదునూరి గోవింద రాజు గారి స్థిరాస్తి వివరములు వ్యవసాయ భూమి / ప్లాట్ ఇల్లులు / ఫ్లాట్ / భవనం**

**టైటిల్ డీడ్ షెడ్యూల్**

**1వ షెడ్యూల్ :** విజయనగరం జిల్లా, విజయనగరం సబ్ రిజిస్ట్రార్, విజయనగరం మున్సిపాలిటీ, విజయనగరం 1వ బిట్, నరసింహా నగర్, సర్వే నెం.90/15, 90/19 భాగం యొక్క డోర్ నెం. 8-30-44 లేన్ వద్ద గల ప్లాట్ నెం.28 & 2 యొక్క ఖాళీ స్థలం. **మొత్తం స్థలం హద్దులు : తూర్పు నుండి పడమర :** 90 అ॥లు (27.45 మీ॥లు), **ఉత్తరం నుండి దక్షిణం :** 60 అ॥లు (18.30 మీ॥లు). **మొత్తం విస్తీర్ణం : 600 చ॥గ॥లు (501.60 చ॥మీ॥లు). మొత్తం స్థలం హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.30, **పడమర :** ప్లాట్ నెం.27, **ఉత్తరం :** లే-అవుట్ రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం.33 & 34.

600 చ॥గ॥లు (501.60 చ॥మీ॥లు) లోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 39 చ॥గ॥లు (32.60 చ॥మీ॥లు).

**షెడ్యూల్-బి :** పైన చెప్పబడిన షెడ్యూల్ "ఎ" స్థలం నందు నిర్మించబడిన **ఆనంద్ రెసిడెన్సీ** అను పేరుతో ఉన్న నివాసయోగ్యమైన గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 875 చ॥అ॥లుతో (కామన్ ఏరియాతో కలిపి) గ్రౌండ్ ఫ్లోర్ నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.జి-2 తో కలదు. **ఫ్లాట్ యొక్క హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.30, **పడమర :** యూనిట్ నెం.జి-3, **ఉత్తరం :** ప్లాట్ నెం.33 & 34, **దక్షిణం :** పిన్నింటి భానుమూర్తి గారికి చెందిన యూనిట్ నెం.జి-1.

**తేది : 30.12.2024** — **సం/- అధీకృత అధికారి,**
**ప్రదేశం : విజయనగరం** — **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**

శ్రీకాకుళం వార్త



## రేషన్ డిపోపై విజిలెన్స్ దాడులు



**కంచిలి, జనవరి 3 ప్రభాతవార్త**

కంచిలి మండలం శ్రీరాంపురం గ్రామంలో తమరాల రాంబాబుకు చెందిన రేషన్ డిపోపై విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. ఈ సందర్భంగా తనిఖీలు సమయంలో కొంత మేర బియ్యం, చీనిలో తేడాలు ఉన్నట్లు విజిలెన్స్ అధికారులు రాంబాబు గమనించారు. డీలర్‌పై 6ఎ కేసు నమోదు చేసి దొరికిన సరుకును వితర్కో శ్రీనుకు అప్పజెప్పినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సిఎస్‌డిటి కుర్మారావు కూడా పాల్గొన్నారు.

## పంచగవ్య తయారీ



**కంచిలి, జనవరి 3 ప్రభాతవార్త**

కంచిలి మండలం అంపురం యూనిట్‌లో గల కంసమ్మ తల్లి వివిలో చిన్నకొజ్జిరియా పంచాయతీలో వంద్రపుట్టుగ గ్రామంలో శుక్రవారం రైతుల సమక్షంలో సామూహికంగా పంచగవ్య తయారీ గుర్చి మండల యాంకర్ టి.శివానందం రైతులకు వివరించడం జరిగింది.

**తయారీ విధానంకి కావల్సిన పదార్థాలు..**

అరకేజీ దేశి ఆవు నెయ్యి, ఐదు కేజీల దేశి ఆవుపేడ, ఆవు మూత్రం మూడు లీటర్లు ఆవు పాలు, రెండు లీటర్లు ఆవు పెరుగు, రెండు లీటర్లు బూడిద గుమ్మడికాయ ఒకటి, అరటిపళ్ల ఒక డజను, కొబ్బరినీళ్ల మూడు లీటర్లు, ఈతకళ్ళ మూడు లీటర్లు, బెల్లం కేజీ.

**తయారీ విధానం..**

ముందుగా ఒక పాత్రలో ఐదు కేజీల పేడ వేసి దానిలో అరకేజీ నెయ్యి వేసి పేడ మొత్తం కలిసే విధంగా ఇలా నాలుగు రోజుల పాటు ప్రతి రోజూ కలపాలి. ఐదవ రోజు మిగిలిన పదార్థాలు మొత్తం ఒకదాని తర్వాత ఒకటి వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని పదిహేను రోజుల వరకు మురగా పెట్టుకోవాలి. అలా తయారైన మిశ్రమాన్ని ఒక ఎకరా పొలంకు 100 లీటర్లు నీటిలో రెండు నుంచి మూడు లీటర్లు పంచగవ్య కలిపినటు పూత దశలో రెండుసార్లు స్ప్రేయింగ్ చేయడం వలన అధిక దిగుబడి రావడంతో పాటు వీడిపీడలు నివారణకు కూడా ఉపయోగపడుతుంది. ఇది ఎక్కువగా జీడి మామిడి, కొబ్బరి పంటలకు ఎక్కువగా ఉపయోగకరంగా ఉంటుందని రైతులకు తెలిపారు. రైతులు, లీడ్ ఫార్మర్స్, అంపురం ఆర్ ఎసిఆర్‌ఎస్‌లు పాల్గొన్నారు.

## మొక్కలను మనం సంరక్షించితే అవి మనల్ని రక్షిస్తాయి

**కంచిలి, జనవరి 3 ప్రభాతవార్త**



వృక్షో రక్షతి రక్షితః, మొక్కలను మనం సంరక్షించినట్లయితే అవి మనల్ని రక్షిస్తాయని గోరంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేశ్వరరావు అన్నారు. పాఠశాలలో చదువుతున్న ఆరో తరగతి విద్యార్థి నెయ్యల జ్యోతి ప్రకాష్ తన జన్మదినోత్సవ వేడుకను పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయుల మధ్య జరుపుకున్నాడు. ఇక్కడికి హాజరై అధ్యాత్మిక వేత్త కొక్కిలి దేవ దత్తం ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా కొబ్బరి మొక్కలను తన స్నేహితులతో కలిసి నాటారు. మొక్కలను నాటి కాలుష్యాన్ని పారద్రోలి ఆక్సిజన్ బాటిల్ వద్దు చెట్టు పెంపకం ముద్దని నినాదాలు చేశారు. కార్యక్రమంలో గ్రాముల్లు దొక్కరి రామారావు, నెయ్యల ప్రసాద్‌తో పాటు ఉపాధ్యాయులు శంకర్, హరికృష్ణ, శివరాం, రోజారాణి, జగన్, నిరంజన్, మోహన్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయిని సౌజన్యవతికి ఘనసత్కారం

**కొత్తూరు, జనవరి 3 ప్రభాతవార్త:**



కొత్తూరు మండలంలోని పాత పొన్నుటూరు ఎంపిఓపి పాఠశాలలో భారతీయ తొలి ఉపాధ్యాయిని సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు పైసెక్కి చంద్రశేఖరం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రెండు శతాబ్దాల క్రితమే బాలికల పట్ల వివక్షతను, మూఢనమ్మకాలను, బాల్య వివాహాల వంటి దురాచారాలను నిలదీశారని అన్నారు. ఎన్నో బాలికల పాఠశాలలను నెలకొల్పిన మహిళా శక్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈవేదికపై పాఠశాలలో హిందీ ఉపాధ్యాయిని ఇసై సౌజన్యవతిని శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు పైసెక్కి చంద్రశేఖరం, ఇసై సౌజన్యవతి, బొమ్మాళి నాగేశ్వరరావు, కుదమ తిరుమలరావులు పాల్గొని ప్రసంగించారు. తెలుగు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మిఠాయి పంపకం జరిగింది.

## హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన

**సీతంపేట, జనవరి 3 ప్రభాతవార్త**



హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగిందని సీతంపేట ఎస్సై అమ్మన్నరావు తెలిపారు. శుక్రవారం దోనుబాయి జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలని స్పష్టం చేశారు. తరచూ రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని దృష్టిలో పెట్టుకుని పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై సంజీవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కానరాని పారిశుద్ధ్యపు పనులు

### కంపు కొడుతున్న డ్రైనేజీలు

**కోటబొమ్మాళి, జనవరి 3 ప్రభాతవార్త**



మండలంలో గల 38 గ్రామ పంచాయతీల పరిధిలో గల గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహణలో సంబంధిత అధికారులు మమ అనించుకుంటున్నారని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో పూర్తిస్థాయిలో పారిశుద్ధ్యం నిర్వహించాలని గ్రామ సచివాలయ సిబ్బందికి, అధికారులకు ఆదేశించింది. అయితే ఆ పరిస్థితి మండలంలో ఎక్కడా కనిపించడం లేదు. ముఖ్యంగా చీపుర్లపాడు సచివాలయం పరిధిలో కన్నేవలస, చట్టుగుండం, ఊడికలపాడు, చీపుర్లపాడు, దుర్గంపేట గ్రామాల్లో నెలలు గడుస్తున్నా ఎక్కడా పారిశుధ్య పనులు డ్రైనేజీ క్లీనింగ్ నిర్వహించిన దాఖలాలు లేకపోవడంతో గ్రామాల్లో వీధి రోడ్లు చెత్తా చెదారంతో నిండగా, డ్రైనేజీలు కంపు కొడుతున్నాయి. డ్రైనేజీల ద్వారా ముక్కులు పగిలిపోయేలా మురుగు కంపు కొడుతున్న పంచాయతీ అధికారులు చోద్యం చూస్తూ డ్రైనేజీలను శుభ్రం చేయించి మురుగునీరు పోయేందుకు చర్యలు మాత్రం చేపట్టడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ క్లీన్ చేసి బ్లీచింగ్ చల్లాలని సంబంధిత సచివాలయ సిబ్బందికి చెప్పినప్పటికీ ఫలితం శూన్యమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

## బదిలీ ఉద్యోగులకు సన్మానం

**కవిటి, జనవరి 3 ప్రభాతవార్త**

వరక సచివాలయంలో సెక్రటరీగా విధులు నిర్వహించి, విధి నిర్వహణలో భాగంగా వేరొక సచివాలయంకు బదిలీ అయిన కుప్పల రవిబాబు, అలాగే ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తించి బదిలీ అయిన జావిద్, కొత్త సెక్రటరీ మామిడి హరికృష్ణకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీలక్ష్మీలకు స్వాగతం పలుకుతూ క్లాప్ మిత్రకు సన్మానం చేయడం జరిగింది. సర్పంచ్ సావిత్రి పురియా, గ్రామపెద్దలు, సచివాలయం ఉద్యోగులు, మెడికల్ డిపార్ట్‌మెంట్, అంగన్వాడీ సిబ్బంది సమక్షంలో సన్మాన కార్యక్రమం జరిగింది.

## రాజపురంలో పుస్తకాలు పంపిణీ

**కవిటి, జనవరి 3 ప్రభాతవార్త**



కవిటి మండలం రాజపురం గ్రామంలో సోంపేటకు చెందిన శ్రీశయన చైతన్యదీపిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ గైడ్స్ అందజేయడం జరిగింది. బాలుర ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాల, ఏపీ మోడల్ స్కూల్‌లలో 19మంది శ్రీశయన విద్యార్థులకు శుక్రవారం పుస్తకాలు అందించడం జరిగింది. నియోజకవర్గంలో మొత్తం 160 మంది విద్యార్థులకు పుస్తకాలు అందించడంలో భాగంగా ఈరోజు రాజపురంలో అందజేశాము. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు దేవాడ మోహనరావు, ప్రధాన కార్యదర్శి దుద్ది వీర్రాజు మాట్లాడుతూ మంచి క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నతమైన భవిష్యత్తుకు సోపానం వేయాలని కోరారు. ఈ ఏడాది పదో తరగతిలో మంచి ప్రతిభ సాధించే శ్రీశయన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బల్ల జానకిరావు, దూగాన లోకనాథం, మాజీ ఎంపీటీసీ బత్తిన హేమాచలం, భాస్కరరావు, మరిడి చంద్రయ్య, వెంకటస్వామి, యాదవరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ అవతారం ఎత్తిన ఎమ్మెల్యే కూన



**ఆముదాలవలస, జనవరి 3 ప్రభాతవార్త:**

విద్యార్థులు లక్ష్య సాధనకు విద్యతో పాటు విజ్ఞానం ఎంతో అవసరమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం జ్యోతిరావు పూలే పాఠశాలలో జయంతి సందర్భంగా విద్యార్థునులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పాఠాలు నేర్పారు. తెలుగులో కొన్ని పాఠాలను విద్యార్థులకు చదవమని దాని యొక్క సారాంశాన్ని వివరించారు. ఇంగ్లీష్‌లో చదివించి అందులో కొన్ని అర్థాలకు సమాధానాలు చెప్పి విద్యార్థులకు క్షుణ్ణంగా పాఠాలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించారు. విద్యార్థులు చెప్పలేని కొన్ని సమాధానాలకు వివరించి బోధించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు విద్య విజ్ఞానం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. పూలే అడుగుజాడల్లో ప్రతి విద్యార్థిని ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ప్రతి తరగతి గదిని పరిశీలించి విద్యార్థునులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకను వెలికి తీయాలంటే నాణ్యమైన విద్య అవసరమని అన్నారు. విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని చర్యలు తీసుకుంటున్నారని విద్యార్థులకు వివరించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా అన్ని పాఠశాలలు, కళాశాలలో పర్యటించి లోటుపాట్లును తెలుసుకుని యుద్ధప్రాతిపదికన సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. పాఠశాలలో మౌళిక వసతులను కల్పిస్తామన్నారు. అలాగే వాష్ రూములు, బాత్‌రూమ్‌లు పాఠశాల ఆవరణ పరిశీలించి విద్యార్థులకు కావల్సిన వసతుల కల్పనకు తదితర పనులు పూర్తి చేసేందుకు అంచనాలను రూపొందించామన్నారు. పాఠశాలకు అవసరమైన వాటిని వివరిస్తే మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.వాసుదేవరావు, వైస్ ప్రిన్సిపాల్ పి.భవాని, నాయకులు కూన ఆంజనేయులు, కూన రాము, అన్నెపు భాస్కరరావు, పేడాడ రాజులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేపు మాజీ సైనికుల రాష్ట్రస్థాయి సమావేశం

**ఆముదాలవలస, జనవరి 3 ప్రభాతవార్త:**



రాష్ట్రంలో మాజీ సైనికుల ఎలక్టడ్ అసోసియేషన్ ఏర్పాటు చేయడంలో భాగంగా మంగళగిరిలో ఆదివారం ఎపిఎస్‌పి 6వ బెటాలియన్ కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు, రాష్ట్రస్థాయి మీటింగ్ కోఆర్డినేటర్ కటకం పూర్ణచంద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో ఒకటే అసోసియేషన్ ప్రాముఖ్యత గురించి, అజెండాలో ఉన్న విషయాలపై చర్చ జరుగుతుందని అన్నారు. సభ్యులందరూ ఈ విషయంలో సహకరించాలని కోరారు. ఈ సమావేశానికి 26 జిల్లాల ఉంచి ముఖ్య మాజీ సైనికులు వస్తారన్నారు. అజెండాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ సైనికుల తాత్కాలిక గ్రూప్‌ను ఏర్పాటు చేసి రాష్ట్రస్థాయి అసోసియేషన్ ఏర్పాటుకు కావల్సిన బైలాస్ తయారు చేయడం, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి దీని ద్వారా రాష్ట్రస్థాయి నాయకులను ఎన్నుకుని ప్రభుత్వానికి ఈ ఎన్నుకున్న వ్యక్తిని రాష్ట్ర ప్రెసిడెంట్‌గా పరిచయం చేయడమే దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇటీవల స్వయం ప్రకటితాలు ఎక్కువ కావడం వలన ప్రభుత్వానికి కూడా ఎవరి మాట వినాలో అనే సందిగ్ధంలో ఉన్నారని, దీనికి రాష్ట్రస్థాయి ఎలక్టడ్ బాడీనే సమాధానం అని వివరించారు. ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వానికి తమకు కార్పోరేషన్ అనౌన్స్ చేసిన రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌కు రాష్ట్ర మాజీ సైనికులు మద్ధతు తెలుపుతూ తీర్మానం తీసుకుంటున్నట్లు ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీలైనంత మంది మాజీ సైనికులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## మండల రెవెన్యూ అధికారుల నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

**కొత్తూరు, జనవరి 3 ప్రభాతవార్త**



టెక్కలి డివిజన్ పరిధిలో గల కొత్తూరు మండలంలో శుక్రవారం కొత్తూరు మండల గ్రామ రెవెన్యూ అధికారుల ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ ప్రత్యేక సమావేశంలో మండల రెవెన్యూ అధికారుల నూతన కార్యవర్గ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగినట్లు నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. నూతన కార్యవర్గ అధ్యక్షులుగా గిరీష్‌కుమార్ పట్నాయక్, ఉపాధ్యక్షులుగా బమ్మిడి కూర్మారావు, గౌరవ అధ్యక్షులుగా ఆర్.రాజగోపాలరావు, ప్రధాన కార్యదర్శిగా జి.విజయబాబు, సంయుక్త కార్యదర్శి-1గా వి.నారాయణరావు, సంయుక్త కార్యదర్శి-2గా కె.ఉమారాణి, సంయుక్త కార్యదర్శి-3గా ఎం.గోవిందరావు, కోశాధికారిగా వి.బాలకృష్ణలతో పాటు సలహాదారులుగా డి.వెంకటరమణ, బి.తిరుపతిలు ఎన్నికయ్యారు. వీరితో పాటు సభ్యులుగా జె.దుర్భవాసులు, జి.కళ్యాణి, సి.హెచ్.సింహాచలం, బి.గణపతిరావు, పి.విద్యావతి, బి.ప్రియాంక, ఆర్.శ్రీనిఆసరావు, డి.ఇందుషేకర్, వై.తవిటయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నూతన కార్యవర్గ సభ్యులు తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన సభ్యుల జాబితాను కొత్తూరు తహాశీల్దార్‌కు అందజేశారు.

## జ్ఞానభారతి సేవలు అద్భుతం



**ఇచ్ఛాపురం, జనవరి 3 ప్రభాతవార్త**

జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్ సేవలు అద్భుతమని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. స్థానిక జ్ఞానభారతి సిబిఎస్‌ఈ సీనియర్ సెకండరీస్కూల్ 41వ వ్యవస్థాపక దినోత్సవం మరియు 40వ వార్షికోత్సవ వేడుకలు ఒకే వేదికపై నిర్వహించారు. సర్గాజ్ దున్ అనే కార్యక్రమంలో భాగంగా ఉదయం నిర్వహించిన వ్యవస్థాపక దినోత్సవ వేడుకలకు సీఐ ఎం.చిన్నంనాయుడు, రూరల్ ఎస్సై శ్రీనివాసరావు హాజరై స్కూల్ జెండాను ఆవిష్కరించారు. సెక్రటరీ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్‌ఎం రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, ఏఓ సయ్యదా సుల్తానా, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీంఖాన్ తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం జరిగిన వార్షికోత్సవ సభలో ఎమ్మెల్సీ నర్తు రామారావుతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, కౌన్సిలర్ పల్లంటి మధుమూర్తి, మాజీ కౌన్సిలర్ నీలాపు ఢిల్లీ, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు చిరంజీవి పాల్గొన్నారు. జోహార్‌ఖాన్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. దివంగత ఏఓ ప్రేమ్‌సత్తాజ్‌ఖాన్‌కు నివాళులు అర్పించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**ఇచ్ఛాపురం, జనవరి 3 ప్రభాతవార్త:**



స్థానిక శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కేసీ పూరి, సురేఖ, శ్రీధర్, రవి, పద్మజ, శాంతి, సునీత, ఇంటరాక్టివ్ క్లబ్ ప్రతినిధులు హర్షవర్ధన్‌రెడ్డి, జ్యోత్స్న పాల్గొన్నారు. అలాగే కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయినిలు జ్యోతి, రేణుక, చంద్రవదన, అమిత, పద్మావతి, దేవకి, వాణి, స్వప్నరాణి, బర్త్ ప్రధాన్‌లను హెచ్‌ఎం నరేంద్రనాథ్ పట్నాయక్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిలీప్, మిను, సోమేశ్వరరావు, శ్రీనివాసరావు, ఉప్పాడ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎపిటోరియా ఫార్మాలో ఎమర్జెన్సీ మాక్ డ్రీల్

**రణస్థలం, జనవరి 3ప్రభాతవార్త**

పారిశ్రామికవాడ పైడిభీమవరం ఎపిటోరియా ఫార్మా యూనిట్-4లో శుక్రవారం ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ నిర్వహించారు. పరిశ్రమ యూనిట్‌లో మిథనాల్ సాల్వెంట్ పైపులైను నుండి లీక్ అయినట్లు అన్‌సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్‌ను నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా డెప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాంబాబు మాట్లాడుతూ ముందు జాగ్రత్త చర్యలతోనే ప్రమాదాలను నివారించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ మేనేజర్ మదన్‌కుమార్, భద్రతాధికారి సంపత్‌రెడ్డి, హెచ్‌ఆర్ మరియు అడ్మిన్ కమలాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



## 2వ తేదీన 107 డీలర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసిన ఆర్డీఓ

**శ్రీకాకుళం, జనవరి 3 ప్రభాతవార్త:**



2వ తేదీన 107 డీలర్ పోస్టులకు నోటిఫికేషన్ శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి కె.సాయిప్రత్యూష విడుదల చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ...

### ధరఖాస్తుదారుడు అర్హతలు

ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులై ఉండాలని, 18 సంవత్సరాలు పూర్తయి 40 సంవత్సరాలు మించి ఉండకూడదని తెలిపారు. జనవరి 2 నుంచి 23 వరకు సాయంకాలం 5 గంటల వరకు ధరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు. ఆ ధరఖాస్తులో గల అన్ని వివరాలు పూరించి గెజిటెడ్ అధికారిచే అటెస్టేషన్ చేయించిన అన్ని ధృవీకరణపత్రాలు జత చేసి ధరఖాస్తుతో పాటుగా ఎంపిక ప్రక్రియ కొరకు నిర్ణీత రుసుం 600 రూపాయలను డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించవల్సి ఉంటుందని తెలిపారు. ధరఖాస్తుపత్రాలు ధృవీకరణ చేసి 31.01.2025 తేదీన హాల్ టిక్కెట్లు జారీ చేస్తామని 05.02.2025 తేదీ ఉదయం 11 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు), శ్రీకాకుళంలో 80 మార్కులకు రాత పరీక్ష నిర్వహించబడుతుందని, అర్హత సాధించిన వారికి తే 09.02.2025 దీన శ్రీకాకుళం డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో 20 మార్కులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

### చౌక ధరల దుకాణముల వివరాలు

ఆముదాలవలస మండలంలో 8 ఖాళీలు ఉండగా కొర్లకోట (ఓసీ), చిన్నజొన్నలవలస (ఓసి), నిమ్మతొర్లాడ (ఓసి), ఆముదాలవలస (బిసి-బి), పాత ఆముదాలవలస (బిసి-ఎ), ఐజెనాయుడు కాలనీ (ఓసి), 13వ వార్డు ఆముదాలవలస (బిసి-బి), జగ్గుశాస్త్రులపేట, బైరిశాస్త్రులపేట, పార్వతీశ్వరునిపేట ఈడబ్ల్యుఎస్ (డబ్ల్యు) ఉన్నట్లు పేర్కొన్నారు. బూర్జ మండలంలో 3 ఖాళీలు ఉండగా అందులో ఉవ్వపేట (ఎస్సీ), లాభ (బీసీ-బి), నారాయణపురం (ఎస్సీ), ఎచ్చెర్ల మండలంలో 5 ఖాళీలు ఉండగా అందులో ఎస్.ఎం.పురం-1 (ఓసి), కుప్పిలి1 (బిసి-బి), బుడగట్లపాలెం 2(ఎస్సీ), లింగాలపేట (బిసి-ఎ), టీచర్స్ కాలనీ ఎస్‌ఎటి నగర్, దుప్పలవలస, తోటపాలెం, బుధవారంపేట ఓసి (డబ్ల్యు) ఉన్నాయన్నారు. జి.సిగడాం మండలంలో 5 ఖాళీలు ఉండగా ఇందులో గొబ్బూరు (ఈడబ్ల్యుఎస్), మెట్టవలస1(ఎస్సీ), విజయరాంపురం (బిసి-డి (డబ్ల్యు)), కిట్టాలపేట (ఓసి), పులివలస, నాయుడువలస, యల్లయ్యపేట ఎస్సీ (డబ్ల్యు) ఉన్నాయని, జలుమూరు మండలంలో 3 ఖాళీలు ఉండగా వెంకటాపురం ఎస్సీ (డబ్ల్యు), పాగోడు ఓసి (డబ్ల్యు), లింగాలవలస (ఎస్సీ) ఉన్నట్లు వివరించారు. లావేరు మండలంలో 15 ఖాళీలు ఉండగా అందులో అప్పాపురం ఓసి (విడో ఆఫ్ ఎక్స్ సర్వీస్‌మెన్), మురపాక ఓసి స్పోర్ట్స్, పాత కుంకం-2 ఎస్టీ, మెట్టవలస ఓసి (డబ్ల్యు), మురపాక ఓసి, చిన్నయ్యపేట బిసి-డి, గుంటుకుపేట బిసి-ఈ (డబ్ల్యు), రాయవలస (బిసి-ఎ), పాత రౌతుపేట (ఓసి), నక్కపేట (ఎస్సీ), రామునిపాలెం ఈడబ్ల్యుఎస్ (డబ్ల్యు), నేదురుపేట (బిసి-బి), చాపురం ఎస్టీ(డబ్ల్యు) ఉండగా నరసన్నపేట మండలంలో 12 ఖాళీలు ఉండగా ఇందులో కొత్త పాలవలస (ఓసి), పోతయ్యవలస ఓసి(డబ్ల్యు), వార్డు-4, నరసన్నపేట బిసి-డి(డబ్ల్యు), వార్డు-11బి, నరసన్నపేట ఓసి స్పోర్ట్స్, వార్డు-11సి, నరసన్నపేట బిసి-బి, మడపాం ఎస్సీ, శ్రీరాంపురం ఓసి, పెద్దపేట, కీలుగువీధి, నెయ్యిలవీధి, జోగిపేట, మటంవీధి, పుడ్నువీధి ఓసి(డబ్ల్యు), మార్కెట్ వీధి, తమ్మయ్యపేట-1, తమ్మయ్యపేట-2 ఎస్సీ, వీరనాయుడు కాలనీ, పసరువీధి బిసి-ఎ, పోలాకి మండలంలో 12 ఖాళీలు ఉండగా అందులో పోలాకి టౌన్ బిసి-ఇ, పల్లిపేట ఎస్సీ, చీడివలస ఓసి, జిల్లేడువలస ఎస్టీ, ప్రియాగ్రహారం బిసి-బి, రామయ్యపలాస ఈడబ్ల్యుఎస్ (డబ్ల్యు), సుసరాం ఎస్సీ, మబుగాం బిసి-ఈ(డబ్ల్యు), కొత్తరేవు ఈడబ్ల్యుఎస్, వనవిష్ణుపురం బిసి-బి, పోలాకి ఎస్సీ(డబ్ల్యు), సత్తరావుపేట ఓసి(డబ్ల్యు), పొందూరు మండలంలో 16 ఖాళీలు ఉండగా అందులో పొందూరు-2 బిసి-బి, దుళ్లిపేట ఈడబ్ల్యుఎస్(డబ్ల్యు), గోరింట ఎస్సీ(డబ్ల్యు), బురిడి కంచరం-2 ఓసి(డబ్ల్యు), పిల్లలవలస ఓసి, అలమాజిపేట ఓసి(డబ్ల్యు), గంద్రేడు ఓసి, ధర్మాపురం-2 ఎస్సీ, తాడివలస-2 బిసి-ఎ, తండ్యం2 ఓసి, భగవాన్‌దాసుపేట-1 బిసి-బి, భగవాన్‌దాసుపేట-2 ఈడబ్ల్యుఎస్, ఎరకలపేట ఎస్టీ, కొల్లిపేట ఓసి, ఎస్‌జిఎన్‌పేట బిసి-బి, లక్ష్మిపేట ఎంఐ (మెంటల్లీ ఇల్‌నెస్), రణస్థలం మండలంలో 10 ఖాళీలు ఉండగా అందులో రణస్థలం 1 ఏ ఓహెచ్, దేవుని పాలవలస బిసి-బి, నారువ బిసి-డి, దన్నానపేట, వెంకటేశ్వర కాలనీ ఎస్సీ(డబ్ల్యు), నక్కపేట, రాముదాసుపేట ఈడబ్ల్యుఎస్, దళ్ళిపేట, పాపారావుపేట, మీసాలబడి బిసి-డి, దోనిపేట, సిహెచ్.గొల్లపేట, న్యూఎస్సీ కాలనీ ఓసి(డబ్ల్యు), బొద్దపాడు ఎస్సీ(డబ్ల్యు), కొత్తముక్కం ఓసి(డబ్ల్యు), సారంగదపేట బిసి-డి(డబ్ల్యు), సరుబుజ్జిలి మండలంలో 4 ఖాళీలు ఉండగా అందులో తిలకపెంట ఎస్టీ, చిన్నమతలబుపేట ఓసి, పురుషోత్తపురం-2 ఓసి, అలమాజీపేట బిసి-డి, శ్రీకాకుళం మండలంలో 14 ఖాళీలు ఉండగా అందులో లంకం ఈడబ్ల్యుఎస్ (డబ్ల్యు), బట్టేరు బిసి-బి, సింగుపురం3 ఈడబ్ల్యుఎస్(డబ్ల్యు), పెద్దపాడు3 బిసి-ఎ, విశాఖ బి కాలనీ బిసి-ఇ, విశాఖ ఎ కాలనీ (కిల్లిపాలెం-2) బిసి-బి, రాయపాడు ఈడబ్ల్యుఎస్ (డబ్ల్యు), రాగోలు కాలనీ (బావాజీపేట) ఎస్సీ (డబ్ల్యు), గూనపాలెం ఓసి స్పోర్ట్స్, డిసిసిబి కాలనీ బీసీ-బి, దమ్మలవీధి ఓసి (డబ్ల్యు), బోడెమ్మ కోవెలజంక్షన్, దమ్మలవీధి ఓసి(డబ్ల్యు), పరదేశిపాలెం ఓసి, సాదుపేట ఓసి ఖాళీలు ఉన్నట్లు ఆమె వివరించారు. అర్హత గల అభ్యర్థులు నిర్ణీత సమయంలో ధరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

## మహిళల అభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి సావిత్రిబాయి పూలే

**కోటబొమ్మాళి, జనవరి 3 ప్రభాతవార్త**



మహిళల అభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించి, మహిళల విద్యాభివృద్ధి కొరకు పాటుపడిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.ఫణీంద్రకుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జాతీయ మొదటి మహిళ ఉపాధ్యాయిని సావిత్రిభాయి పూలే 194వ జన్మదినం పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే అణగారిన వర్గాలకు చేసిన సేవలను ఎంపీడీఓ కొనియాడారు. సమాజంలో స్త్రీల అభ్యున్నతికి సావిత్రిభాయి పూలే చేసిన సేవలను గుర్తు చేసుకుని ఆమె మార్గంలో నేటి ఉపాధ్యాయినిలు పయనించాలన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖా ధికారులు గోవిందరావు, ఎల్.వి.ప్రతాప్‌లతో కలిసి మండలంలో పని చేస్తున్న ఉపాధ్యాయినులు పద్మావతి, విపుల, జ్యోతి, సౌజన్య, శిరీష, శోభారాణిల సేవలను గుర్తిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు సీఆర్‌పిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పులిగుమ్మిలో వృథాగా పడి ఉన్న సిమెంట్

**సీతంపేట, జనవరి 3 ప్రభాతవార్త**



సీతంపేట మండలం పులిగుమ్మిలో నిర్వహిస్తున్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన సిమెంట్ ఎందుకు పనికి రాకుండా వృథాగా పడి ఉంది. నాడు నేడ పథకం కింద పాఠశాలకు సిమెంట్ సరఫరా చేశారు. ఈ పాఠశాలతో పాటు చుట్టుప్రక్కల ఉన్న పాఠశాలకు సిమెంట్ సరఫరా చేయాలని ఉద్దేశ్యంతో పులిగుమ్మి కేంద్రంగా సిమెంట్ సరఫరా జరిగింది. ఈ సిమెంట్ వినియోగించకుండా ఆ గ్రామంలో ఒక ఇంటి వద్ద నిల్వ ఉంచడంతో ఈ సిమెంట్ ఎందుకు పనికి రాకుండా వృథాగా గడ్డకట్టి పాడైపోయింది. వీటితో పాటు ఐరన్ గజాలు కూడా వృథాగా పడి ఉన్నాయి. నాడు నేడు క్రింద మంజూరు చేసిన నిధులు ఇలా సిమెంట్, ఐరన్ క్రింద ఖర్చు పెట్టారే తప్ప వాటి వలన ఎటువంటి ప్రయోజనం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ సిమెంట్ 250 బస్తాల వరకు ఉంటుందని గ్రామస్తులు అంచనా వేస్తున్నారు. అధికారులు దృష్టి సారించి గడ్డ కట్టిన సిమెంట్ ఐరన్ నిల్వలపై దర్యాప్తు చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అంగన్వాడీల నియామకాలకు ధరఖాస్తులు స్వీకరణ

**కొత్తూరు, జనవరి 3 ప్రభాతవార్త**



టిఎస్‌పి సబ్‌ప్లాన్ పరిధిలో గల కొత్తూరు, మందస, సోంపేట, టెక్కలి, పాతపట్నం మరియు కాశీబుగ్గ ఐసిడిఎస్ ప్రాజెక్టుల యందు ఏర్పడిన అంగన్వాడీ కార్యకర్తల సహాయకుల మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల ఖాళీలను ఎస్టీ కేటగిరి అభ్యర్థులతో భర్తీ చేయుటకు కేటగిరి వారీగా ప్రకటించడమైందని కొత్తూరు ప్రాజెక్టు సిడిపిఓ ఉప్పాడ విమలకుమారి శుక్రవారం తెలిపారు. అర్హులైన మహిళా అభ్యర్థులు తమ ధరఖాస్తులను జనవరి 3 నుంచి 10 తేదీ సాయంత్రం 5 గంటల్లోపు సంబంధిత శిశు అభివృద్ధి పథకం అధికారి, కొత్తూరు, మందస, సోంపేట, టెక్కలి, పాతపట్నం మరియు కాశీబుగ్గ వారి కార్యాలయంనకు అందజేయవల్సిందిగా ఆమె తెలిపారు. అలాగే ఇంటర్వ్యూ తేదీ మరియు స్థలం వివరాలను ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తర్వాత తెలియజేయనున్నట్లు ఆమె తెలిపారు. నిబంధనల ప్రకారం వచ్చిన ధరఖాస్తుదారులను మాత్రమే ఇంటర్వ్యూనకు పిలవడం జరుగుతుందని సిడిపిఓ విమలకుమారి తెలిపారు. కొత్తూరు ప్రాజెక్టు పరిధిలోని కొత్తూరు మండలం అడ్డాయిగూడలో ఖాళీగా ఉన్న ఎస్‌టి కేటగిరిలోని అంగన్వాడీ సహాయకుల పోస్టు భర్తీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో గల హిరమండలం మన్మన్‌గూడ, మూర్తిమానుగూడ, పూనివపేటలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రకటన ద్వారా పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

# 'డాకు మహారాజ్' నుంచి మూడో సాంగ్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ కథనాయకుడిగా నటించిన సినిమా విడుదలవుతుందంటే తెలుగునాట ఉండే సందడే వేరు. ఈ సంక్రాంతికి ఆయన డాకు మహారాజ్ చిత్రంతో ప్రేక్షకులను అలరించనున్నారు. ఈ చిత్రం పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటివరకు రెండు పాటలు విడుదల కాగా, రెండింటికీ మంచి స్పందన లభించింది. ఇక ఇప్పుడు మూడవ గీతం విడుదలైంది. డాకు మహారాజ్ చిత్రం నుంచి అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న మూడవ గీతం దబిడి దిబిడిని తాజాగా చిత్ర బృందం విడుదల చేసింది. విడుదలైన కొద్ది నిమిషాల్లోనే ఈ



పాట సామాజిక మాధ్యమాల్లో ఒక ఊపు ఊపుతోంది. నందమూరి బాలకృష్ణ అంటే డైలాగ్‌లకు పెట్టింది పేరు. అలాంటి బాలకృష్ణ చిత్రాలలోని అత్యంత ప్రజాదరణ పొందిన డైలాగ్ లతో రూపుదిద్దుకున్న దబిడి దిబిడి గీతం అభిమానులకు నిజమైన విందును అందిస్తోంది. ఈ మాస్ నృత్య గీతాన్ని భారీ స్థాయిలో తెరకెక్కించారు. ఈ పాటలో బాలకృష్ణతో కలిసి ఊర్వశి రౌతేలా కాలు కదిపారు. తమ అసాధారణ ఎనర్జీతో, అదిరిపోయే స్టెప్పులతో మాస్ ప్రేక్షకులు మెచ్చేలా పాటను మలిచారు. నందమూరి బాలకృష్ణ సినిమా అంటే తమన్ ఏ స్థాయిలో సంగీతం అందిస్తారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వీరి కలయికలో వచ్చే ప్రతి పాట ప్రేక్షకులని రంజింపచేస్తుంది. ఇప్పుడు దబిడి దిబిడి కోసం తమన్ మరోసారి అద్భుతమైన సంగీతాన్ని అందించారు. వాగ్దేవి తన శక్తివంతమైన గాత్రంతో పాటను మరో స్థాయికి తీసుకెళ్ళారు. ఇక ప్రతిభావంతులైన గీత రచయిత కాసర్ల శ్యామ్ సాహిత్యం గురించి ప్రత్యేకంగా మాట్లాడుకోవాలి. సంగీతానికి తగ్గట్టుగా డైలాగ్‌లతో అద్భుతమైన సాహిత్యం అందించారు. సంగీతం, సాహిత్యం చక్కగా కుదిరి.. ఇది గొప్ప నృత్య గీతంగా మారింది. జై బాలయ్య తరహాలో అభిమానుల హృదయాల్లో ఈ పాట నిలిచిపోతుంది అనడంలో సందేహం లేదు. విజయ్ కార్తీక్ కన్నన్ అద్భుతమైన విజువల్స్, శేఖర్ వీజే అదిరిపోయే కొరియోగ్రఫీ ఈ పాటను నిజమైన మాస్ ట్రీట్ లా మార్చాయి. అభిమానులతో పాటు, అన్ని వయసుల వారు కాలు కదిపేలా ఉన్న ఈ గీతం, ఖచ్చితంగా చాలా కాలం వినిపించే పాటగా నిలుస్తుంది. నందమూరి అభిమానులతో పాటు, సినీ ప్రియులకు ఒక గొప్ప అనుభూతిని అందించేలా డాకు మహారాజ్ చిత్రాన్ని దర్శకుడు బాబీ కొల్లి రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో బాబీ డియోల్, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, చాందిని చౌదరి, ఊర్వశి రౌతేలా ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. విజయ్ కార్తీక్ కన్నన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తుండగా, నిరంజన్ దేవరమానే, రూబెన్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకరా స్టూడియోస్ సమర్పిస్తోంది. సంక్రాంతికానుకగా జనవరి 12, 2025న విడుదల కానుంది.

# 'గేమ్ ఛేంజర్' ట్రైలర్ లాంచ్

ఇటు మెగాభిమానులు, అటు సినీ ప్రేక్షకులు ఎంతో ఎగ్జయిట్‌మెంట్‌తో ఎదురు చూస్తోన్న సమయం రానే వచ్చేసింది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ 'గేమ్ చేంజర్' ట్రైలర్ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. మాస్ ఎలిమెంట్స్‌తో పాటు శంకర్ మార్క్ మెసేజ్ ఓరియెంటెడ్ చిత్రంగా లార్జర్ దేన్ లైఫ్ మూవీగా గేమ్ చేంజర్‌ను ఆవిష్కరించినట్లు సుస్పష్టంగా ట్రైలర్‌ను చూస్తే అర్థమవుతోంది. దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి చేతుల మీదుగా గేమ్ చేంజర్ ట్రైలర్ విడుదల కావటం విశేషం. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీబడ్జెట్ చిత్రం గేమ్ చేంజర్. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వానీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ ఈ పాన్ ఇండియా మూవీని నిర్మించారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 10న ఈ చిత్రం తెలుగు, తమిళ, హిందీ భాషల్లో గేమ్ చేంజర్ విడుదలవుతోంది. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, టీజర్, ప్రమోషనల్ కంటెంట్‌తో సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటాయి. ఈ అంచనాలను మరింత పెంచేలా తాజాగా గేమ్ చేంజర్ ట్రైలర్‌ను విడుదల చేశారు. వంద ముద్దలు తినే ఏనుగు... ఒక్క ముద్ద వదిలిపెడితే దానికి వచ్చే నష్టం ఏమీ లేదు. కానీ, ఆ ఒక్క ముద్దా లక్ష చీమలకు ఆహారం. నేను అడిగేది ఆ ఒక్క ముద్దే అని గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చెప్పే డైలాగ్‌తో 'గేమ్ చేంజర్' ట్రైలర్ మొదలైంది. కలెక్టర్ కి ఆకలి వేస్తుందని రౌడీ గ్యాంగులో ఒకరు అనడం, ఆ తర్వాత డైలాగ్స్ అండ్ సీన్స్ అదిరిపోయాయి. రాకి రా.. సార్‌కి సార్ అని హీరో చెప్పే డైలాగ్ హైలైట్‌గా నిలిచింది. హెలికాప్టర్ లోనుంచి లుంగీ కట్టుకుని చరణ్ దిగే సీన్ అభిమానులకు విజువల్ ఫీస్ట్ అని చెప్పాలి. అలాగే మా పార్టీ సేవ చేయడానికే కానీ సంపాదించడానికి కాదు అనే చెప్పే డైలాగ్ సదరు సన్నివేశాలు సినిమా పొలిటికల్ థ్రిల్లర్‌గా ఎంగేజింగ్‌గా అన్నీ వర్గాల ప్రేక్షకులను మెప్పించేలా గేమ్ చేంజర్ సంక్రాంతికి సందడి చేయబోతున్నారని తెలుస్తోంది. దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి మాట్లాడుతూ, శంకర్ ఫస్ట్ తెలుగు సినిమా అని అంతా చెబుతుంటే.. అవునా? నిజమా? అని అనిపించింది. కానీ తెలుగు వాళ్లకి శంకర్ తమిళ దర్శకుడు కాదు.. మన తెలుగు దర్శకుడే. శంకర్ అంటే తెలుగు వారందరికీ గౌరవం. ఆ గౌరవంతోనే దిల్ రాజు ఈ మూవీని శంకర్‌తో తీసి ఉంటారు. ప్రస్తుతం ఉన్న కుర్ర దర్శకులు మమ్మల్ని చూసి గర్వపడుతుంటారు. కానీ మేం మాత్రం శంకర్‌ని చూసి గర్వపడుతుంటాం. ఆయనే డైరెక్టర్లకు ఓజీ.. ఒరిజినల్ గ్యాంగ్ స్టర్. మనకున్న పెద్ద కలల్ని సినిమాగా తీస్తే.. డబ్బులు వెనక్కి వస్తాయని అందరికీ కాన్ఫిడెంట్ ఇచ్చిన డైరెక్టర్ శంకర్. ట్రైలర్‌ను రిలీజ్ చేసే ఛాన్స్ ఇచ్చినందుకు థాంక్స్. ఈ మూవీతో వింటేజ్ శంకర్‌ని చూస్తాం. ఒకే ఒక్కడు నాకు చాలా ఇష్టమైన సినిమా. ఆ స్థాయిని మించేలా గేమ్ చేంజర్ ఉంటుందనిపిస్తుంది. ట్రైలర్ చూస్తే.. ప్రతీ షాట్, సీన్ ఎగ్జైట్మెంట్‌ను ఇచ్చింది. మగధీర నుంచి ఆర్ఆర్ఆర్‌కే రామ్‌చరణ్ ఎంతో ఎదిగిపోయాడు. మగధీర టైంలో రామ్ చరణ్‌ను హీరో అని పిలుస్తూ ఉండేవాడ్ని. హెలికాప్టర్ నుంచి లుంగీ కట్టుకుని కత్తి పట్టుకునిదిగుతుంటే.. విజిల్స్ ఎలా వస్తాయో నాకు తెలుస్తోంది. జనవరి10న థియేటర్లోకి గేమ్‌ఛేంజర్ రాబోతోంది. అందరూ థియేటర్లో చూడండి అని అన్నారు. స్టార్ డైరెక్టర్ శంకర్ మాట్లాడుతూ, గేమ్ ఛేంజర్ చిత్రంలో అన్ని రకాల అంశాలు ఉంటాయి. సోషల్ కమర్షియల్, మాస్, ఎంటర్టైనర్‌గా ఉంటుంది. ఓ పొలిటికల్ లీడర్, ఓ ఐఏఎస్ ఆఫీసర్ మధ్య జరిగే కథ. హీరోపాత్రకు ఓ ఫ్లాష్ బ్యాక్ ఉంటుంది. రామ్ చరణ్ అద్భుతంగా నటించారు. అందరూ శంకరాత్రి అని అంటున్నారు. కానీ ఇది రామ నవమి. రామ్‌చరణ్ తనపాత్రల్లో ఒదిగి పోయారు. అక్కడ రామ్‌చరణ్‌కాకుండా మీకు ఆ పాత్రలే కనిపిస్తాయి. అంత అద్భుతంగా కనిపిస్తారు. సాంగ్స్, యాక్షన్స్, పర్ఫామెన్స్ ఇలా అన్నింట్లో అద్భుతంగా నటించారు. ఆయన స్క్రీన్‌ప్రజెన్స్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. రామ్ చరణ్‌ను చూసేం దుకే జనాలు వచ్చేస్తారు. రామ్ చరణ్ అందరి హృదయాల్ని గెలిచేస్తారు.



# 'గార్డ్' మోషన్ పోస్టర్ రిలీజ్

విరాజ్ రెడ్డి చీలం హీరోగా అను ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న యాక్షన్ లవ్ ఎంటర్‌టైనర్ గార్డ్. జగా పెద్ది దర్శకత్వంలో అనసూయ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రివేంజ్ ఫర్ లవ్ ట్యాగ్‌లైన్. మిమి లియోనార్డో, శిల్పా బాలకృష్ణన్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. మెల్‌బోర్న్‌లో నివసించే పాతికేళ్ల కుర్రాడైన సుశాంత్ సెక్యూరిటీ గార్డ్‌గా వర్క్ చేస్తుంటాడు. తను కష్టపడి సొంతంగా ఓ సెక్యూరిటీ ఏజెన్సీని స్టార్ట్ చేయాలని అనుకుంటాడు. ఆ క్రమంలో సామ్ అనే సైకాలజిస్ట్‌తో అతనికి పరిచయం ఏర్పడుతుంది. ఆమెతో ప్రేమలో కూడా పడతాడు సుశాంత్. అనుకోని పరిస్థితుల్లో అతని జీవితం అనుకోని మలుపు తీసుకుంటుంది. తన జీవితంలో ప్రేమకోసం సుశాంత్ ఊహించని శక్తులతో ఎలాంటి పోరాటం చేశాడనే కథాంశంతో రూపొందిన చిత్రమే గార్డ్. గార్డ్ మూవీ మోషన్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. పోస్టర్‌ను గమనిస్తే.. సెక్యూరిటీ గార్డ్ దుస్తులతో హీరో విరాజ్ నిలబడి ఉన్నారు. అతని పక్కన హీరోయిన్స్ మిమి లియోనార్డో, శిల్పా బాలకృష్ణన్ నిలబడి ఇన్‌టెన్స్ లుక్స్‌తో చూస్తుండటాన్ని గమనించవచ్చు. గార్డ్ చిత్రం ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లోనే చిత్రీకరణను జరుపుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషలతో పాటు ఇంగ్లీష్, చైనీస్ భాషల్లోనూ వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని, త్వరలోనే మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు.



# 'సంక్రాంతికి వస్తున్నాం'లో నా డ్రీం రోల్ చేశా..

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కొలాబరేషన్‌లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ సంక్రాంతికి వస్తున్నాం. జనవరి 14న సంక్రాంతికి వస్తున్నాం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా హీరోయిన్ మీనాక్షి చౌదరి విలేకరుల సమావేశంలో సంక్రాంతికి వస్తున్నాం విశేషాల్ని పంచుకున్నారు. **సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో పార్ట్ కావడం ఎలా అనిపిస్తోంది?** చాలా ఆనందంగా వుంది. చాలా గ్రేట్ ఫుల్‌గా వున్నాను. ఫస్ట్ టైం కామెడీ జోనర్ ట్రై చేశాను. ఇందులో కామెడీ స్పేస్‌లో కాప్ రోల్ ప్లే చేయడం చాలా ఎక్స్‌యిటింగ్‌గా వుంది. నన్ను కాప్ రోల్ చూడటం ఆడియన్స్‌కి కూడా ఓ కొత్త ఎక్స్‌పీరియన్స్. ఫస్ట్ టైం ఇందులో యాక్షన్ సీక్వెన్స్ లు చేశాను. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. **సంక్రాంతి రావడం ఎలా అనిపిస్తోంది?** లాస్ట్ ఇయర్ సంక్రాంతికి గుంటూరు కారం రిలీజ్ అయ్యింది. ఇప్పుడు ఈ సినిమా రిలీజ్ కావడం చాలా ఆనందంగా వుంది. ఈ జర్నీ ఒక డ్రీమ్ లా వుంది. నన్ను బిలీవ్ చేసిన ఇంత మంచి అవకాశాల్ని ఇచ్చిన దర్శక నిర్మాతలు ధన్యవాదాలు. నన్ను నేను నిరూపించుకునే మంచి కథలు, పాత్రలు రావడం చాలా సంతోషంగా వుంది. **ఇందులో కాప్ రోల్ కోసం ఏదైనా రిఫరెన్స్ తీసుకున్నారా?** కాప్ రోల్ చేయాలనేది నా డ్రీం. లక్కీ నా కెరీర్ బిగినింగ్ లోనే రావడం సంతోషంగా వుంది. రిఫరెన్స్ ఏమీ తీసుకోలేదు. మా డాడీ ఆర్మీ ఆఫీసర్. ఆఫీసర్ బాడీలాంగ్వేజ్‌పై ఐడియా వుంది. నేను కూడా కొంత హోం వర్క్ చేశాను. **వెంకటేష్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** వెంకటేష్‌తో వర్క్ చేయడం సూపర్ ఎక్స్‌పీరియన్స్. ఆయన వండర్ ఫుల్ హ్యూమన్. ఆయనలో ఎప్పుడూ ఒక ఆనందం కనిపిస్తుంటుంది. ఆయన కామెడీ టైమింగ్ అద్భుతం. అనిల్, వెంకీది సూపర్ హిట్ కాంబినేషన్. సెట్‌లో కూడా ఒక మంచి రేపో వుండేది. సీన్స్ అన్నీ ఫ్లోలో అద్భుతంగా జరిగాయి. వెంకటేష్ చాలా ఫిట్ అండ్ ఎనర్జిటిక్‌గా వుంటారు. ఆయనతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. **ఐశ్వర్య రాజేష్ తో కలసి స్క్రీన్ షేర్ చేసుకోవడం గురించి?** ఐశ్వర్య రాజేష్ ఎస్టాబ్లెస్ యాక్టర్. ఐశ్వర్య నటించిన చాలా సినిమాలు చూశాను. ఒక ఫ్యాన్ మూమెంట్ లా అనిపించింది, తను చాలా పాజిటివ్‌గా వుంటారు. తనతో కలసి పని చేయడం హ్యాపీగా అనిపించింది. తన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. **ఈ సినిమా పాటలు బిగ్ హిట్ అయ్యాయి.. బీమ్స్ మ్యూజిక్ గురించి?** నేను యాక్ట్ చేసిన సినిమాలో అన్ని పాటలు సూపర్ హిట్ కావడం ఇదే తొలిసారి.




# 'బార్బరిక్' టీజర్ లాంచ్ ఈవెంట్



స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా విజయపాల్ రెడ్డి అడిదల నిర్మిస్తున్న 'బార్బరిక్' మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్నారు. వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, వశిష్ట ఎన్ సింహ, సాంచి రాయ్, సత్యంరాజేష్, ఉదయ భాను వంటి వారు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన మోషన్ పోస్టర్‌తో సినిమా మీద అంచనాలు పెరిగాయి. ఇక తాజాగా ఈ చిత్ర టీజర్‌ను శుక్రవారం నాడు రిలీజ్ చేశారు. 'స్వీయ నాశనానికి మూడు ద్వారాలున్నాయి.. ఇది నువ్వో నేనో చేసే పని కాదు దిమాక్ ఉన్నోడే చేయాలి.. ఒకడు తాచుపాము తోకనితొక్కాడు.. తొక్కిన వాడ్ని పాము కాటేయబోతోంది.. మరి తొక్కించిన వాడి సంగతేంటి?'.. అంటూ అదిరిపోయే డైలాగ్స్‌తో సాగిన ఈ టీజర్‌లో ఎన్నో హైలెట్స్ ఉన్నాయి. కార్యక్రమంలో..స్టార్ దర్శకుడు మారుతి మాట్లాడుతూ, 'బార్బరిక్ సినిమా కోసం నేనేమీ పని చేయలేదు. ఈ టీంకు సలహాలు, సూచనలు మాత్రమే ఇచ్చాను. ఇది చాలా రిస్క్‌జానర్ అని చెప్పాను. మోహన్, రాజేష్ చాలా కాన్ఫిడెన్స్‌తో సినిమాను స్టార్ట్ చేశారు. విజయ్ ఈ సినిమాకోసం చాలా ఖర్చు పెట్టారు అన్నారు. సత్యరాజ్ మాట్లాడుతూ, 'బార్బరిక్ టీంకు ఇక ప్రతిరోజూ పండుగే. ఇది పక్కా కమర్షియల్ సినిమా. ఇకపై మేం అంతా రాజా సాబ్‌లమే అన్నారు. నిర్మాత విజయ్ పాల్ రెడ్డి అడిదల మాట్లాడుతూ, 'వానర సెల్యూలాయిడ్ అనేది మా తల్లిదండ్రుల పేరు మీదుగా పెట్టాను. మారుతితో కలిసి ఈ ప్రాజెక్ట్ చేస్తున్నాను. ఆయనకు ఎప్పుడూ రుణపడి ఉంటాను. బార్బరిక్ లాంటి పెద్ద సినిమాను చేస్తానని నేను అనుకోలేదు. ఈ మూవీ కోసం ఇంఫ్యూజన్ బాండ్‌ను తీసుకొచ్చాను. సినిమా అద్భుతంగా ఉండబోతోంది' అని అన్నారు. దర్శకుడు మోహన్ శ్రీవత్స మాట్లాడుతూ, 'బార్బరిక్ టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతంగా రెస్పాన్స్ వచ్చింది.

# 'గ్లోపిక్స్' లోగో విడుదల

వినోద రంగంలో విప్లవాత్మక మార్పుల్ని తీసుకు వచ్చేందుకు కొత్త ఓటీటీ రాబోతోంది. బెంగళూరు బేస్డ్‌గా ఈ కొత్త ఓటీటీ సంస్థ గ్లోపిక్స్ కార్యకలాపాలు సాగించనుంది. ఈ కొత్త ఏడాది ప్రారంభంలోనే గ్లోపిక్స్ సంస్థ ఓ అడుగు ముందుకు వేసింది. గ్లోపిక్స్ లోగోను అధికారికంగా ప్రారంభించారు. ఈ ఏడాది వేసవిలో పూర్తి స్థాయిలో ఈ ఓటీటీ సంస్థ అందుబాటులోకి రానుంది. గ్లోపిక్స్‌ను విన్సే ఎల్ ఏ, అనిత సంయుక్తంగా స్థాపించగా.. లోకేష్ సన్నయ్య ఫౌండర్ మెంబర్/సిఎమ్ఓ ఫౌండింగ్ మెంబర్‌గా వ్యవహరిస్తున్నారు. మారుతి రాజీవ్ ఫౌండర్ మెంబర్/సిటిఓ, రూపేష్ మామిళ్లపల్లి హైదరాబాద్ కంటెంట్ హెడ్‌గా వ్యవహరించనున్నారు. ఈ లోగోను సౌత్‌లో మూడు చోట్ల ఘనంగా లాంచ్ చేసారు. బెంగళూరు, కొచ్చి, హైదరా బాద్ వంటి ప్రదేశాల్లో ఈ లోగోను లాంచ్ చేసారు. ఇక ఈ ప్లాట్‌ఫాంలో ఆసక్తి కరమైన చిత్రాలు, వెబ్‌సిరీస్‌లు, డాక్యుమెంటరీలు, రియాల్టీ షోలు అంటూ 360 డిగ్రీల ఎంటర్టైన్మెంట్‌ను అందించ బోతున్నారు. ఈ క్రమంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్లోపిక్స్ ఫౌండర్‌మెంబర్ మారుతి రాజీవ్ మాట్లాడుతూ, నేడు మా గ్లోపిక్స్ లోగోను లాంచ్ చేయడం ఆనందంగా ఉంది. మన కల్చర్, మన సంస్కృతి, మన మూలాల్లోంచి కథలను గ్లోబల్‌గా అందించేందుకు మా గ్లోపిక్స్‌ను ప్రారంభిస్తున్నాం. మంచి కంటెంట్, కాన్సెప్ట్‌లను అందించేందుకు ఈకొత్త ఫ్లాట్ ఫాంను తీసుకొస్తున్నామని అన్నారు. గ్లోపిక్స్ ఫౌండింగ్ మెంబర్ లోకేష్ మాట్లాడుతూ, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. 2025 అందరికీ అంతా మంచి జరగాలి. మేం మా గ్లోపిక్స్ లోగోను లాంచ్ చేయడం ఆనందంగా ఉంది. ప్రాంతీయతను చాటేలా, లోకల్ టాలెంట్, కల్చర్‌ను ఎంకరేజ్ చేసేందుకు గ్లోపిక్స్‌ను స్టార్ట్ చేస్తున్నాం. అన్ని రకాల కంటెంట్‌ను అందించేందుకు ప్రయత్నిస్తున్నాం. మన కంటెంట్‌ను గ్లోబల్ లెవెల్‌కు తీసుకెళ్లాలని అనుకుంటున్నామన్నారు.






# 'బిఎస్ఎస్12' అడ్వంచర్ క్యారెక్టర్ పోస్టర్

యాక్షన్‌హల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ బిఎస్ఎస్12 35శాతం షూటింగ్ పూర్తి చేసుకుంది. డెబ్యుటెంట్ లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మూన్‌షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై మహేష్ చందు నిర్మిస్తున్నారు. శివన్ రామకృష్ణ సమర్పిస్తున్న బిఎస్ఎస్12 బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కెరీర్‌లో హయ్యస్ట్ బడ్జెట్ మూవీ. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అతని క్యారెక్టర్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు, అతన్ని అడ్వంచర్ అవతార్‌లో ప్రెజెంట్ చేశారు. రెండు కాళ్లను సీటుపై పెట్టుకుని బైక్‌ను నడుపుతూ ధైర్యంగా దూసుకెలుతున్న లుక్ అదిరిపోయింది. బ్యాక్ గ్రౌండ్ మూమెంట్ ఇంటెన్సిటీ పెంచింది. ఒక విశాలమైన లోయ, అతని వెనుక ఒక కొండపై విష్ణువు నామాలు కనిపించడం అద్భుతంగా వుంది. ఈ పవర్ ఫుల్ విజువల్ డేంజర్, అడ్వంచర్, డివైన్ ఎనర్జీని ప్రజెంట్ చేస్తోంది. బెల్లంకొండ అడ్వంచర్ స్టంట్స్ ఇంటెన్స్ యాక్షన్‌లతో కూడిన పాత్రను పోషిస్తున్నందున ప్రేక్షకులు మరపురాని సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని ఆశించవచ్చు. ఈ ఒకల్ట్ థ్రిల్లర్ 400 ఏళ్ల నాటి దశావతార ఆలయం నేపథ్యంలో వుంటుంది, ఇందులో సంయుక్త ఫీమేల్ లీడ్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. శివేంద్ర సినిమాటోగ్రాఫర్, లియోన్ జేమ్స్ సంగీతం, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్, శ్రీనాగేంద్ర తంగాల ఆర్ట్ డైరెక్టర్.



నటీనటులు: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, సంయుక్త
సాంకేతిక సిబ్బంది:
రచన, దర్శకత్వం: లుధీర్ బైరెడ్డి, నిర్మాత: మహేష్ చందు, బ్యానర్: మూన్‌షైన్ పిక్చర్స్, సమర్పణ: శివన్ రామకృష్ణ, డీవోపీ: శివేంద్ర
సంగీతం: లియోన్ జేమ్స్
ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, ఆర్ట్: శ్రీనాగేంద్ర తంగాల, పబ్లిసిటీ డిజైనర్: అనంత్ కంచెర్ల.

# 'జాతస్య మరణం ధ్రువం' ఫస్ట్ లుక్

జెడి చక్రవర్తి, నరేష్ అగస్త్య, సీరత్ కపూర్ లీడ్ రోల్స్‌లో శ్రవణ్ జొన్నాడ రచన, దర్శకత్వం వహించిన యాక్షన్ థ్రిల్లర్‌ని, త్రిష ప్రెజెంటర్‌గా సురక్ష్ బ్యానర్‌పై మల్కాపురం శివ కుమార్ నిర్మిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాతో ప్రీతీ జంఘియానీ కూడా రీఎంట్రీ ఇస్తోంది. ఈ చిత్రానికి జాతస్య మరణం ధ్రువంఅనే టైటిల్ ఖరారు చేసిన మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ని లాంచ్ చేశారు. ఒక సంస్కృత పదబంధం నుంచి వచ్చిన ఈ టైటిల్ కు పుట్టినవారికి మరణం తప్పదు అని అర్థం. ఈ టైటిల్ బ్రెత్ టేకింగ్, థాట్ ప్రొవొకింగ్ నెరేటివ్‌కి టోన్ సెట్ చేస్తుంది. జెడి చక్రవర్తి, నరేష్ అగస్త్య, సీరత్ కపూర్ ఇంటెన్స్ అండ్ సీరియస్ ఎక్స్ ప్రెషన్స్ కనిపిస్తూ మిస్టరీ సెన్స్‌ని క్రియేట్ చేసే ఫస్ట్‌లుక్ పోస్టర్ చాలా క్యూరియాసిటీని పెంచుతోంది. ఈ మూవీకి అర్జున్ రాజా డీవోపీ, జిబ్రాన్, రాజ్ ఆషా సంగీతం అందించారు. విప్లవ్ నైషధం ఎడిటర్, రాజేష్ మందాపురం ఆర్ట్ డైరెక్టర్. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో ఈ సినిమా పాన్ ఇండియా రిలీజ్ కానుంది.

నటీనటులు: జెడి చక్రవర్తి, నరేష్ అగస్త్య, సీరత్ కపూర్, ప్రీతి జంఘియాని, రాజేష్ శర్మ, తనికెళ్ల భరణి, లావణ్య షాహుకారు, హిట్లెన్ తేజ్వాణి, మస్త్ అలీ, తులసి, ఈటీవీ ప్రభాకర్, జెమినీ సురేష్, షీనా చౌహాన్, షబీనా, ఇంధు, సోనియా, తాగుబోతు రమేష్

సాంకేతిక సిబ్బంది:
రచన, దర్శకత్వం: శ్రవణ్ జొన్నాడ
నిర్మాత: మల్కాపురం శివ కుమార్
సంగీతం: జిబ్రాన్, రాజ్ ఆషా
డీవోపీ అర్జున్ రాజా
ఎడిటర్: విప్లవ్ నైషదం
ఆర్ట్ డైరెక్టర్: రాజేష్ మందాపురం
కాస్ట్యూమ్స్: శ్రీదేవి, స్టంట్స్ పృథ్వీ, వెంకట్, సాహిత్యం: సుద్దాల అశోక్ తేజ, భాస్కరభట్ల రవి కుమార్, కె.కె
కొరియోగ్రాఫర్: జెడి మాస్టర్, పీఆర్వో: వంశీ శేఖర్.



4-1pg10.qxd:4-1pg10.qxd 1/1/02 6:48 AM Page 1



# 185 పరుగులకు భారత్ ఆలౌట్



## సిడ్నీ టెస్టులో తొలి రోజు ఆస్ట్రేలియాదే పైచేయి

**న్యూఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా జట్ల మధ్య ఐదో టెస్టు మ్యాచ్‌లో తొలిరోజు ఆట పూర్తయింది. సిడ్నీ వేదికగా శుక్రవారం ప్రారంభమైన ఈ టెస్టులో తొలిరోజు ఆస్ట్రేలియాదే పైచేయిగా సాగింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్సీ బాధ్యతలను జస్ప్రీత్ బుమ్రా చేపట్టాడు. రోహిత్ శర్మ వరుస మ్యాచ్‌లలో పరుగులు రాబట్టడంలో విఫలమవు తున్న వేళ ఈ టెస్టులో ఆయన్ను పక్కకు తప్పించి, జట్టు పగ్గాలను బుమ్రాకు అప్పగించారు. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా తొలి టెస్టుకు బుమ్రానే కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ టెస్టులో భారత్ జట్టు విజయం సాధించింది. తరువాత మూడు టెస్టుల్లో రోహిత్ సారథ్యంలో భారత జట్టు పేలవ ప్రదర్శనను కనబర్చింది.

ఇక శుక్రవారం నాడు మ్యాచ్ తొలి రోజు మొదట బ్యాటింగ్ చేసిన భారత్ జట్టు 185 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. బుమ్రా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే, ఆసీస్ బౌలర్ల ముందు టీమిండియా బ్యాటర్లు నిలవలేక పోయారు. క్రీజులోకి వచ్చినవారు వచ్చినట్లు అవుట్ అవుతూ పెవిలియన్ బాటపట్టారు. దీంతో రిషబ్ పంత్ (40) మినహా మిగిలిన బ్యాటర్లు చెప్పుకోదగ్గ స్కోర్ చేయలేక పోయారు. ఓపెనర్లు యశస్వీ జైస్వాల్ (10), కేఎల్ రాహుల్ (4) పరుగులు మాత్రమే చేయగలిగారు. శుభమన్ గిల్ (20), విరాట్ కోహ్లి (17), రిషబ్ పంత్ (40), రవీంద్రజడేజా (26), నితీశ్ కుమార్ (0), వాషింగ్టన్ సుందర్ (14), జస్ప్రీత్ బుమ్రా (22), మహమ్మద్ సిరాజ్ (3) పరుగులు మాత్రమే చేశారు. దీంతో 72.2 ఓవర్లలో భారత్ జట్టు 185 పరుగుల వద్ద ఆలౌట్ అయింది.

ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ మూడు వికెట్లు పడగొట్టగా, పాట్ కమ్మిన్స్ రెండు, స్కాట్ బోలాండ్ నాలుగు, నాథన్ లైయన్ ఒక వికెట్ దక్కించుకున్నారు. టీమిండియా ఆలౌట్ అయిన తరువాత ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ ప్రారంభించింది. ఓపెనర్లుగా క్రీజులోకి కొన్ స్టాస్, ఉస్మాన్ ఖవాజా వచ్చారు. అయితే, జస్ప్రీత్ బుమ్రా వేసిన రెండో ఓవర్లో చివరి బంతికి ఉస్మాన్ ఖవాజా (2) ఔట్ అయ్యాడు. ఆట ముగిసే సమయానికి మూడు ఓవర్లు బ్యాటింగ్ చేసిన ఆసీస్ జట్టు ఒక వికెట్ కోల్పోయి తొమ్మిది పరుగులు చేసింది. సామ్ కొంస్టాస్ (7) క్రీజులో ఉన్నాడు.



## అదరగొట్టిన భారత్ మహిళా జట్టు

### 11-1 గోల్స్ తేడాతో మాల్దీవులు చిత్తు

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య (ఫిఫా) స్నేహపూర్వక మ్యాచ్‌లో మరోసారి భారత మహిళల జట్టు అదరగొట్టింది. తొలి పోరులో 14-0తో మాల్దీవులును చిత్తు చేసిన భారత్ బెంగుళూరులో జరిగిన రెండో మ్యాచ్‌లో 11-1 గోల్స్ తేడాతో మట్టికరిపించింది. ఈ మ్యాచ్ ద్వారానే జాతీయ జట్టు తరఫున అరంగేట్రం చేసిన ఫార్వర్డ్ ప్లేయర్ లింగ్డెకిమ్ 12వ, 16వ, 56వ, 59వ నిమిషాల్లో నాలుగు గోల్స్తో విజృంభించింది. సిమ్రన్ గురుంగ్ 62వ, 68వ నిమిషాల్లో రెండు గోల్స్‌తో సత్తా చాటింది. మరో అరంగేట్ర ప్లేయర్ సిబాని దేవి 45+1వ నిమిషంతో పాటు కాజల్ డిసౌజా 15వ నిముషంలో, పూజ 41వ నిముషంలో, భూమిక దేవి 71వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. మాల్దీవుల తరపున మరియం రిఫా 27వ నిముషంలో ఏకైక గోల్ సాధించగా, ఆ జట్టు కెప్టెన్ హనీఫా 17వ నిముషంలో గోల్ చేసి భారత్ ఆధిక్యాన్ని మరింత పెంచింది. తొలి అర్ధ భాగం ముగిసే సరికి 6-1తో ఆధిక్యంలో నిలిచిన భారత జట్టు ద్వితీయార్థం లో కూడా అదేజోరు కొనసాగిస్తూ ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా తిరుగులేని విజయం సాధించింది.

### జింబాబ్వేపై తొలి ఇన్నింగ్స్‌లో..

## 157 పరుగులకు అఫ్ఘాన్ ఆలౌట్



**న్యూఢిల్లీ:** అద్వితీయ బ్యాటింగ్‌తో జింబాబ్వేతో తొలి టెస్టును డ్రా చేసుకున్న ఆఫ్ఘనిస్థాన్ జట్టు, రెండో టెస్టులో స్వల్ప స్కోరుకే ఆలౌటైంది. రషీద్ ఖాన్ (20 బంతుల్లో 25 పరుగులు, 4 ఫోర్లు ) టాప్ స్కోరర్ కాగా, మిగిలిన వాళ్లలో ఏ ఒక్కరూ 20 పరుగుల మార్క్ దాటలేకపోయారు. కెప్టెన్ హష్మ తుల్లా (13), రహమత్ షా (19), అబ్దుల్ మాలిక్ (17), రియాజ్ హసన్ (12), అఫ్సర్ (16), షహీదుల్లా (12), ఇస్మత్ ఆలమ్ (0) ఒకరి తర్వాత ఒకరు పెవిలియన్‌కు వరసకట్టారు. జింబాబ్వే బౌలర్లలో సికందర్ రజా, న్యూమన్ న్యామురి చెరో 3 వికెట్లు పడగొట్టారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన జింబాబ్వే 3 ఓవర్లలో వికెట్ నష్టపో కుండా 6పరుగులుచేసింది. వర్షంకారణంగా మ్యాచ్ అర్ధంతరంగా నిలిచిపోయింది. చేతిలో 10 వికెట్లు ఉన్న జింబాబ్వే ప్రత్యర్థి స్కోరుకు ఇంకా 151 పరుగులు వెనుకబడిఉంది. జాయ్‌లార్డ్ గుంబీ 4పరుగులు, బెన్‌కరన్ 1పరుగుతో క్రీజులో ఉన్నారు.

# సిడ్నీలో టీమిండియాకు షాక్!



**న్యూఢిల్లీ:** సిడ్నీ గడ్డపై భారత జట్టు రికార్డు ఏమంత బాగా లేదు. ఈ మైదానంలో భారత్ ఎక్కువసార్లు ఓడిపోయింది. దీంతో భారత జట్టు చివరిసారిగా 1978లో విజయం సాధించింది. సిడ్నీ మైదానంలో శుక్రవారం ప్రారంభమైన 5వ టెస్ట్‌లో భారత జట్టు తప్పక గెలవాల్సి ఉంది. అయితే ఆస్ట్రేలియాపై టీమిండియా బలహీనంగా కనిపిస్తోంది. ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో ప్రస్తుతం భారత్ 21తో వెనుకంజలో ఉంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకునే అవకాశాలు బహు తక్కువగా ఉన్నాయి. చివరి టెస్టులో టీమిండియా ఓడిపోతే భారత్‌కు ఫైనల్ ఆడడం గగనమే అవుతుంది. జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్సీలో పెర్త్ మైదానంలో టీమిండియా 295 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే, అడిలైడ్‌లో పునరాగమనం చేసిన ఆస్ట్రేలియా 10 వికెట్ల తేడాతో టీమిండియాను ఓడించింది. గాబ్బా మైదానంలో వర్షం కురవడంతో టీమిండియా ఓటమి నుంచి బయటపడింది.

### ఆశాజనకంగా లేని టెస్టు రికార్డులు

### ఈ మైదానంలో ఎక్కువసార్లు ఓడిన భారత్

కానీ, మెల్‌బోర్న్‌లో జరిగిన నాలుగో టెస్టులో ఆస్ట్రేలియా పూర్తిగా టీమిండియాను వెనక్కి నెట్టి బాక్సింగ్‌డే టెస్టును 184 పరుగుల తేడాతో చేజిక్కించుకుంది. ఇటువంటి పరిస్థితిలో, ఈ మైదానంలో గతంలో జరిగిన మ్యాచ్‌ల్లో ఏ జట్టు పైచేయి సాధించిందో అనేది చూస్తే సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన 13 టెస్టుల్లో భారత్ ఒక విజయం సాధించగా, ఐదు ఓడిపోయింది. ఏడు మ్యాచ్‌లను డ్రా అయింది.

భారత జట్టు ఏకైక విజయం జనవరి 1978లో, బిషన్ సింగ్ బేడీ జట్టు బాబ్ సింప్సన్ జట్టును ఇన్నింగ్స్ రెండు పరుగుల తేడాతో ఓడించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియాను 131 పరుగులకు ఆలౌట్ చేసిన భారత్, గుండప్ప విశ్వనాథ్, కర్సన్ ఘావ్రీల హాఫ్ సెంచరీల సాయంతో 265 పరుగుల ఆధిక్యం సాధించింది. ఫాలోఆన్‌కు వచ్చిన ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో ఎరపల్లి ప్రసన్న నాలుగు వికెట్లు పడగొట్టడంతో 263 పరుగులకు కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో భగవత్ చంద్రశేఖర్, బేడీలు నాలుగు, మూడు వికెట్లు తీశారు. ఇక రోహిత్ శర్మ జట్టు విషయానికొస్తే తీవ్ర ఒత్తిడిలో ఉంది. 2018-19, 2020-21 డబ్ల్యూటీసీ ఫైనల్స్ ఆడిన తర్వాత, టీమిండియా దృష్టి ఇప్పుడు మూడో ఫైనల్‌పై పడింది.

కానీ, ఏడు టెస్టుల్లో ఐదింటిలో ఓడిపోయింది. దీంతో టీమిండియా భవితవ్యం శ్రీలంకపై ఉంది. 2019లో ఈ మైదానంలో ఇరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రా అయింది. 2021లో కూడా అదే జరిగింది. అయితే, ఇప్పుడు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో కంగారూలపై టీమిండియా ప్రతీకారం తీర్చుకుంటుందా అనేది ప్రశ్నగా మారింది.

### ఇంటర్నేషనల్ టెన్నిస్ టోర్నీలో కొత్త యేడాది

## రిత్విక్ తొలి ఓటమి



**న్యూఢిల్లీ:** కొత్త ఏడాదిలో భారత్ డబుల్స్ టెన్నిస్ ప్లేయర్ బొల్లిపల్లి రిత్విక్ తొలి ఓటమిని చవిచూశాడు. తాను పాల్గొన్న మొదటి టోర్నీలో హైదరాబాద్‌కు చెందిన రిత్విక్ ప్రిక్వార్టర్ ఫైనల్ దాటలేకపోయాడు. బ్రిస్బేన్‌లో జరిగిన అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)-250 టోర్నీలో భారత్ ప్లేయర్ రిత్విక్-నెదర్లాండ్స్‌కు చెందిన రాబిన్ హాస్ ద్వయం ప్రిక్వార్టర్ ఫైనల్లో 4-6, 2-6తో ఆస్ట్రేలియాకు చెందిన రింకీ హిజికాటా-జేసన్ కుబ్లెర్ జోడీ చేతిలో ఓటమిపాలైంది. 65 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండో-డచ్ జంట ఐదు ఏస్‌లు సంధించింది. తమ సర్వీస్‌ను మూడుసార్లు కోల్పోయింది. తొలి రౌండ్‌లో రిత్విక్-రాబిన్ హాస్ 7-6 (7/4), 3-6, 10-6తో ఈక్వెడార్‌కు చెందిన గొంజాలో ఎస్కోబార్- ఆస్ట్రేలియాకు చెందిన జాన్ ప్యాట్రిక్ స్మిత్‌లపై గెలిచారు. ప్రిక్వార్టర్ ఫైనల్లో ఓడిన రితిక్వ్-రాబిన్ హాస్‌లకు 2,980 డాలర్ల (రూపాయల్లో 2 లక్షల 55 వేలు) ప్రైజ్ మనీతో పాటు, 20 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

# వాణిజ్యం

## టాప్‌గేర్‌లో 'ఇవి' టూ వీలర్ల సేల్స్

**న్యూఢిల్లీ, జనవరి 3:** ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన రంగంలో డిసెంబర్ నెలలో బజాజ్ చేతక్ తొలి స్థానంలో దూసుకొచ్చింది. గత నెలలో 18,276 యూనిట్లతో బజాజ్ ఆటో 25 శాతం మార్కెట్ వాటాను స్వాధీనం చేసుకుంది. 2020 జనవరిలో ఎలక్ట్రిక్ చేతికి స్కూటర్స్ బజాజ్ రీఎంట్రీ ఇచ్చిన తర్వాత, ఈ టూవీలర్స్ విభాగంలో దేశంలో ఒక నెల అమ్మకాల్లో తొలిసారి కైవసం చేసుకున్న సంస్థ ఇది డిసెంబర్ నెలలో 17,212 యూనిట్లతో టీవీఎస్ మోటార్ కంపెనీ రెండవ స్థానంలో నిలిచింది. నవంబర్ వరకు తొలి స్థానంలో కొనసాగిన ఓలా ఎలక్ట్రిక్, గత నెలలో అతి తక్కువగా 13,769 యూనిట్లతో 19శాతం వాటాతో మూడవ స్థానానికి పరిమితమైంది. 2024లో కంపెనీకి అతి తక్కువ విక్రయాలు నమోదయ్యాయి. అక్టోబర్ 41,817 యూనిట్ల అమ్మకాలు సాధించిన ఓలా ఎలక్ట్రిక్ నవంబర్ 29,252 యూనిట్లను నమోదుచేసింది. హోండా ఎలక్ట్రిక్ టూ వీలర్లు రోడ్డెక్కితే ఈ ఏడాది మరింత మార్కెట్ రసవత్తరంగా మారడం ఖాయంగా కనపడుతోంది. సంప్రదాయ ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్ (ఐసీఈ) ఆధారత టూవీలర్ రంగాన్ని ఏలుతున్న దిగ్గజాల్లో ఎలక్ట్రిక్ విభాగాన్ని శాసిస్తాయనడంలో అతిశయోక్తి లేదు. ప్రతి నెల నమోదవుతున్న అమ్మకాలే ఇందుకు నిదర్శనం. భారత త్రిచక్ర వాహన రంగంలో ఎలక్ట్రిక్ త్రీవీలర్లు దూకుడుమీదున్నాయి. భారత 'ఇవి' రంగంలో టూవీలర్ల తర్వాత త్రీవీలర్లు రెండవ స్థానంలో నిలిచాయి. 2024లో మొత్తం 6,91,011 యూనిట్లు ఈ త్రీవీలర్స్ రోడ్డెక్కాయి. భారత్‌లో ఎలక్ట్రిక్, ఐపీఈ, సీఎన్‌జి, ఎల్‌పిజీ విభాగాల్లో కలిపి మొత్తం 12,20,925 యూనిట్ల త్రిచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. ఇందులో ఎలక్ట్రిక్ వాటా ఏకంగా 56 శాతం ఉంది. 2,20,925 యూనిట్ల త్రిచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. ఇందులో ఎలక్ట్రిక్ వాటా ఏకంగా 56 శాతం ఉంది. అంటే అమ్ముడవుతున్న ప్రతి దానిలో ఒకటి ఎలక్ట్రిక్ కావడంవిశేషం. ఎలక్ట్రిక్ త్రీవీలర్స్‌లో నాయకత్వ వాటా కొనసాగిస్తున్న మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ 10 శాతం సాధించింది. వేగంగా దూసుకొచ్చిన బజాజ్ ఆటో 6 శాతం వాటాతో మూడవ కైవసం చేసుకుంది. 2023లో అమ్ముడైన 5,83,697 యూనిట్ల ఎలక్ట్రిక్ త్రీవీలర్‌లతో పోలిస్తే 2024 విక్రయాల్లో 18శాతంవృద్ధి నమోదైంది. 2023లో సగటున ఒక నెలలో 48,633 యూనిట్లు కస్టమర్ల చేతుల్లోకి వెళితే ఈసంఖ్య నెలకు 57,584 యూనిట్లకు ఎగసింది.



## ఐపిఒకు 'కేరళ స్టోరీ': సెబీకి దరఖాస్తు

**ముంబై, జనవరి 3:** స్టాక్ మార్కెట్లో తొలి పబ్లిక్ ఇష్యూల బూమ్ కొనసాగుతోంది. అనుకూల మార్కెట్ పరిస్థితులు, రిటైల్ ఇన్వెస్టర్ల భాగస్వామ్యం పెరగడంతో చిన్న కంపెనీలు సైతం ఈ పరిస్థితి తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయి. తాజాగా సినిమా, టీవీ నిర్మాత విపుల్ షాకు చెందిన సన్‌లైన్ పిక్చర్స్ కూడా పబ్లిక్ ఇష్యూకు సన్నద్ధమవుతోంది. మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా పత్రాలను సమర్పించింది. ముసాయిదా ప్రకారం, ఐపీఓలో భాగంగా 83.75 లక్షల ఈక్విటీ షేర్లను కంపెనీ జారీ చేయనుంది. ఇందులో 50 లక్షల షేర్లు ఫ్రెష్ ఇష్యూ ద్వారా, మరో 33.75 లక్షల షేర్లు ప్రమోటర్లు తమ వాటాలను విక్రయించనున్నారు. సన్లైన్ ప్రమోటర్లలో ఒకరైన విపుల్ అమృతలాల్ షా 23.69 లక్షల షేర్లను విక్రయించినప్పుడు షెఫాలీ విపుల్ షా 10.05 లక్షల షేర్లను వదులుకోనున్నారు. ఇష్యూ సమీకరించిన నిధులను దీర్ఘకాలిక మూలధన అవసరాలకు, సాధారణ సాంకేతిక అవసరాలకు నిర్మాణ సంస్థ వినియోగించనుంది. స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ అవ్వడం ద్వారా బ్రాండ్ ఇమేజ్‌ను బలోపేతం చేసుకోవాలని కంపెనీ చూస్తోంది. ఇప్పటివరకు ఈ సంస్థ 10 కమర్షియల్ చిత్రాలను నిర్మించింది. ఇందులో ఆరింటిని వివిధ ప్రముఖ స్టూడియోలతో కలిసి నిర్మించింది. కేరళ స్టోరీ, బసర్ వంటి చిత్రాలు ఇందులో ఉన్నాయి. వీటితోపాటు 2 టీవీ సీరియళ్లు 1 పార్ట్ కమరియల్ బస్తర్ వంటి చిత్రాలు ఉన్నాయి. వీటితోపాటు 2 టివి సిరియళ్లు, షార్ట్‌కమర్షియల్ ఫిలక్కు నిర్మాణ సంస్థగా వ్యవహరించింది. ప్రస్తుతం జియో స్టూడియోస్తో కలిసి 2 కమర్షియల్ చిత్రాలను నిర్మిస్తోంది. దీనితోపాటు ప్రసార భారతి కోసం 1 వెబ్ సిరీస్ నిర్మిస్తోంది. మరో 8చిత్రాలు, 2 వెబ్ సిరీస్‌లు త్వరలో పట్టాలెక్కనుంది. ఇందులో గుడ్మార్నింగ్ రియా, గవర్నర్, కేరళ స్టోరీ 2, బుల్డోజర్ వంటి చిత్రాలు ఉన్నాయి. 2025 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ భాగంలో రూ.45.64 కోట్ల నికర లాభాన్ని ఆర్జించగా 2024 పూర్తి ఆర్థిక సంవత్సరంలో రూ.52.45 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది.




## సెటిల్‌మెంట్‌కు ఆపిల్ సై

**ముంబై, జనవరి 3:** ఆపిల్ సంస్థకు షాక్ తగిలింది. ఐఫోన్ నిర్వహణపై నిఘా వేసినందుకు భారీగా పరిహారం చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. హే సిరి యాక్టివేట్ ఐదేళ్ల క్రితం దాఖలైన వ్యాజ్యాన్ని సెటిల్ చేసుకొనేందుకు ఆపిల్ ఇప్పుడు 95 మిలియన్ డాలర్లు (సుమారు రూ.814 కోట్లు) చెల్లించేందుకు రెడీఅయ్యింది. ఈ మేరకు ఇటీవల కాలిఫోర్నియాలోని ఒక్లాండ్ కోర్టులో ప్రతిపాదనలను దాఖలు చేసింది. వర్చువల్ అసిస్టెంట్‌ను యాక్టివేట్ చేసే కీలకమైన హే సిరిని గుర్తించిన వినియోగదారులు పలకకపోయినా, అది యాక్టివేట్ అయి మాటలను రికార్డు చేయదని వినియోగదారుడు పిటిషన్ లో పేర్కొన్నారు. వీటిల్లో కొన్ని సంభాషణలను వాణిజ్య ప్రకటనలు జారీ చేసే వారితో షేర్ చేసుకొనేదని పేర్కొన్నారు. దీన్ని వాడుకునే వారు ప్రొడక్ట్‌లు విక్రయించేవారని అందులో ఉంచారు. పిటీషన్ ప్రకారం వినియోగదారుల వ్యక్తిగత గోప్యతను కాపాడతామన్న ఆపిల్ హామీలకు ఇది పూర్తిభిన్నంగా ఉంది. విచారణ ఫిబ్రవరి 14న జరగనుంది. ఈ సెటిల్మెంట్ ఆమోదం పొందితే 2014 సెప్టెంబర్ 17 నుంచి ఆపిల్ ఐఫోన్లు వాడుతున్న లక్షలాది మంది క్లెయిమ్‌లు దాఖలు చేసుకునే ఛాన్స్ కూడా ఉంది.



## మస్క్ రూ.927 కోట్ల షేర్లు విరాళం



**వాషింగ్టన్, జనవరి 3:** అపర కుబేరుడు, టెస్లా, స్పేస్ ఎక్స్ స్థాపన అధినేత ఎలాన్ మస్క్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. 108 మిలియన్ డాలర్లకుపైగా విలువైన షేర్లను కొన్ని ఛారిటీలకు విరాళంగా ఇచ్చారు. కంపెనీ టెస్లాలో ఎలాన్ మస్క్ 12.8 శాతం వాటాలు ఉన్నాయి. ఇందులో నుంచి 2,68,000 షేర్లను ఎలాన్ మస్క్ టెస్లా షేర్లను విరాళంగా ఇచ్చారు. నూతన సంవత్సరానికి ముందు ఆయన ఛారిటీలకు ఇచ్చారు. వీటి విలువ 108.2 మిలియన్ డాలర్లు అని తెలిసింది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.927 కోట్లకు పైమాటే. సంవత్సరం ముగింపు పన్ను ప్రణాళికలో ఈ షేర్లను మస్క్ బదిలీ చేసినట్లు కంపెనీ తమ ఫైలింగ్‌లో ప్రకటించింది. వాటిని విక్రయించే ఉద్దేశం ఆయన లేదన్నారు. అయితే, ఈ విరాళం అందుకున్న చారిటీలు ఏంటంటే ఆయన బయట పెట్టకపోవడం కాగా, మస్క్ ఇలా తన టెస్లా పేర్లను దానం చేయడం ఇదే తొలిసారి కాదు. 2022 నుంచి ఆయన ఈ పద్ధతిని కొనసాగిస్తూ వస్తున్నారు. ఇక, అంతకుముందు 2021లో తన లాభాపేక్షేతర సంస్థ మాస్క్ ఫౌండేషన్‌కు 5.74 బిలియన్ డాలర్లు విరాళమిచ్చారు. ఈ సంస్థకు ఆయనే అధ్యక్షుడిగా వ్యవహరించారు. పలు చారిటీ కార్యక్రమాలతో పాటు మానవాళికి సయోజనం చేకూర్చేలా భద్రమైన కృతిమ మేదను అందుబాటులోకి తీసుకురావడంపై ఇది పని చేస్తోంది. ఇక మస్క్ ప్రస్తుతం 408.3 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన వ్యక్తిగా కొనసాగుతున్నారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, జనవరి 3:** దేశీయస్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ 700 పాయింట్లకుపైగా నష్టపోగా, నిఫ్టీ మాత్రం 24వేల మార్కు ఎగువన ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 900 పాయింట్లు కోల్పోయి 79,109.73 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 720.60 పాయింట్లు నష్టపోయి 79,223.11 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీకూడా 207.25 పాయింట్ల నష్టంతో 23,981.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ మరో 3 పైసలు క్షీణించి రూ.85.78 వద్ద నిలిచింది. జొమాటో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టెక్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, టిసిఎస్ వంటి షేర్లు నష్టపోయాయి. టాటా మోటార్స్, టైటాన్, నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, రిలయన్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్, ఐటి రంగాల స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీల పతనానికి కారణమయ్యాయి. ఆయా రంగాల షేర్లు ఒక శాతం మేర నష్టపోయాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, టిసిఎస్ వంటి ప్రధాన షేర్లలో ప్రాఫిట్ బుకింగ్ సూచీలపై ఒత్తిడి పెంచింది.



## 'అంబానీ'కి కోడలు నీతా ప్రశంసలు

**న్యూఢిల్లీ, జనవరి 3:** రిలయన్స్ వ్యవస్థాపకులు ధీరూభాయ్ అంబానీపై ఆమె కోడలు, రిలయన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నీతా అంబానీ ప్రశంసల వర్షం కురిపించారు. జామ్నగర్ రిఫైనరీ ఏర్పాటులో ఆయన దూరదృష్టి కారణంగా శుక్రవారం అది రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు వెన్నెముకలా మారింది. జామ్నగర్ రిఫైనరీ ఏర్పాటై 25 ఏళ్లు పూర్తి చేసుకోవడంతో పాటు, ధీరూభాయ్ అంబానీ 92వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ మేరకు ఆమె మాట్లాడారు. ముడిచమురు రిఫైనింగ్‌లో జామ్‌నగర్‌లో ఒక బెంచ్‌ను సృష్టించడమే కాకుండా, అతి పెద్ద గ్లోబల్ ప్లేయర్‌గా నిలిచిందని నీతా అన్నారు. అలాంటి జామ్నగర్ ధీరూభాయ్ అంబానీకి కర్మభూమి అన్నారు. ఇందులో కోకిలాబెన్ కూడా ఉందని కొనియాడారు. దీన్ని అతిపెద్ద రిఫైనరీగా తీర్చిదిద్దడం ధీరూభాయ్ కల అయితే, దాన్ని సాకారం చేసిన ముకేశ్ అంబానీది అని పేర్కొన్నారు. సాంకేతికంగా, నిర్వహణపరంగా ఉన్నత శిఖరాలకు చేర్చారని పేర్కొన్నారు. రోజూ మిలియన్ల బ్యారెళ్ల క్రూడాయిల్ ను రిఫైన్ చేయడమే కాకుండా, దేశ ఇంధన అవసరాలను తీరుస్తున్నారు. రిలయన్స్ కుటుంబానికి ఇది కేవలం ఒక ప్రదేశం మాత్రమే కాదని, నమ్మకానికి, వారసత్వానికి ప్రతీక అని సూచిస్తుంది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.